జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528



రంగారెడ్డి | గురువారం 6 నవంబర్ 2025 | సంపుటి : 15 | సంచిక : 263 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI | http://www.prajajyothinews.com | Mail: prajajyothidaily@gmail.com




## ప్రజల ప్రాణాలంటే చంద్రబాబుకు లెక్కలేదా?

- కాశీబుగ్గ ఘటన ప్రభుత్వ బాధ్యతారాహిత్యానికి నిదర్శనమన్న బొత్స
- ప్రభుత్వ వైఫల్యాల నుంచి దృష్టి మరల్చేందుకే డైవర్షన్ పాలిటిక్స్ అని విమర్శ
- నకిలీ మద్యం కేసులో టీడీపీ నేతలపై ఎందుకు చర్యలు లేవని ప్రశ్న

**అమరావతి**

వైసీపీ ఎమ్మెల్సీ, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ ఏపీలోని కూటమి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రైతుల సమస్యలు, కాశీబుగ్గ తొక్కిసలాట ఘటన వంటి పలు అంశాల్లో ప్రభుత్వ వైఫల్యాలను ఆయన ఎండగట్టారు. ప్రకృతి విపత్తులతో రైతులు తీవ్రంగా నష్టపోతే ప్రభుత్వం నుంచి కనీస భరోసా కరవైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం మీడియాతో మాట్లాడిన బొత్స, తుపాను కారణంగా - మిగతా3లో

## జిల్లాల పునర్ వ్యవస్థీకరణపై

# స్పెషల్ ఫోకస్

- గత జగన్ ప్రభుత్వ హయాంలో అశాస్త్రీయంగా జరిగిన జిల్లాల విభజనను సరిదిద్దడంపై మంత్రులు మాట్లాడుతున్నారు.
- జిల్లాల విభజన వల్ల ఉన్న ఇబ్బందులను తీరుస్తాం
- చంద్రబాబు, పవన్ కల్యాణ్ ఇచ్చిన హామీ మేరకు జీవోఎం (గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్) ఏర్పాటు చేసి కార్యాచరణ
- ఇప్పటికే జీఎంవో ప్రాథమికంగా ఇచ్చిన నివేదికపై కొన్ని మార్గదర్శకాలు సీఎం చంద్రబాబు ఇచ్చిన విషయం తెలిసిందే.



**అమరావతి**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం జిల్లాల పునర్ వ్యవస్థీకరణపై స్పెషల్ ఫోకస్ పెట్టింది. ఇందులో భాగంగానే ఏపీ మంత్రి అనగాని సత్యప్రసాద్ నేతృత్వంలో అమరావతి సచివాలయంలో జిల్లాల పునర్ వ్యవస్థీకరణపై మంత్రుల బృందం (గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్) బుధవారం సమావేశమైంది. ఈ భేటీకి మంత్రులు అనగాని సత్యప్రసాద్, నాదెండ్ల మనోహర్, నిమ్మల రామానాయుడు, బీసీ జనార్దన్ రెడ్డి, వంగలపూడి అనిత పాల్గొన్నారు. వర్చువల్‌గా మంత్రి నారాయణ, సత్య కుమార్ యాదవ్ ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై మంత్రులు చర్చిస్తున్నారు. ఈ నేపథ్యంలో గత జగన్ ప్రభుత్వ హయాంలో అశాస్త్రీయంగా జరిగిన జిల్లాల విభజనను సరిదిద్దడంపై మంత్రులు మాట్లాడుతున్నారు. జిల్లాల విభజన వల్ల ఉన్న ఇబ్బందులను తీరుస్తామని ఎన్నికల సందర్భంగా చంద్రబాబు, పవన్ కల్యాణ్ ఇచ్చిన హామీ మేరకు జీవోఎం (గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్) ఏర్పాటు చేసి కార్యాచరణ చేపట్టారు. ఇప్పటికే జీఎంవో ప్రాథమికంగా ఇచ్చిన నివేదికపై కొన్ని మార్గదర్శకాలు సీఎం చంద్రబాబు - మిగతా3లో



## ప్రతి 8 మంది ఓటర్లలో ఒకరు నకిలీ

- ఇది రాష్ట్ర స్థాయిలో, జాతీయ స్థాయిలో జరుగుతోందని అనుమానిస్తున్నాం.
- హర్యానాలోని మా అభ్యర్థులు.. ఏదో తప్పు జరిగిందంటూ ఫిర్యాదులు విరివిగా చేశారు.
- కాంగ్రెస్ విజయాన్ని బీజేపీ విజయంగా మార్చేందుకు ఒక ప్రణాళికను అమలు చేశారు
- హర్యానాలో 25 లక్షల ఓట్లు చోరీ అయ్యాయి



## ఓట్ల చోరీతో ప్రభుత్వ ఏర్పాటుకు ఎన్డీయే కుటిల యత్నం

- కాంగ్రెస్ అగ్ర నాయకురాలు, వాయనాడ్ ఎంపీ ప్రియాంకాగాంధీ
- బీహార్‌లో మహిళలు సహా 65 లక్షల మంది ఓట్లను ఓటర్ల జాబితా నుంచి తొలగించారు
- దేశంలో ప్రస్తుత ఎన్డీయే పాలన బ్రిటిష్ పాలనను తలపిస్తోంది

# కూటమి ప్రభుత్వంలో అనవసర అరెస్టులుండవు




- కల్తీ మద్యం కేసు సీబీఐ విచారణ కోరడం హాస్యాస్పదం
- వివేకానందరెడ్డి హత్య కేసు సీబీఐ విచారణకు ఎందుకు కోరరు?
- ఆధునిక పరికరాలు ఇచ్చి బీసీలను ఆదుకుంటాం
- బీసీ సంక్షేమశాఖ మంత్రి ఎస్.సవిత

**అమరావతి**

వైకాపా ప్రభుత్వ హయాంలో మాదిరి కూటమి ప్రభుత్వంలో అనవసరంగా ఎవరినీ అరెస్టు చేయరని బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత పేర్కొన్నారు. కల్తీ మద్యం కేసులో అరెస్టైన జోగి రమేశ్ అరెస్టును వైకాపా నేతలు రాజకీయం చేస్తున్నారని ధ్వజమెత్తారు. కల్తీ మద్యం కేసును సీబీఐకి అప్పగించాలని జోగి రమేశ్ కోరడం హాస్యాస్పదమన్నారు. బాబాయి గొడ్డలి పోటు కేసును సీబీఐకి అప్పగించాలని వైకాపా ఎందుకు కోరడం లేదని ప్రశ్నించారు. బీసీలు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు ఆదరణ 3.0 ద్వారా ఆధునిక - మిగతా3లో



## భారత్ అణు పరీక్షలు? పాక్‌కు దబిడి దిబిడే!

- అణు పరీక్షలపై అమెరికా నిర్ణయం దరిమిలా..
- భూగర్భంలో అణు పేలుళ్లకు సన్నాహాలు
- 1998లో పోఖ్రాన్‌లో ఐదు అణు పేలుళ్లు
- అణు శక్తి కలిగిన దేశాల జాబితాలో భారత్
- సామర్థ్యాన్ని పెంచనున్న థర్మో న్యూక్లియర్ బాంబులు



## జనవరిలో గగన్‌యాన్ పరీక్ష.. 2035 నాటికి స్పేస్ ల్యాబ్

- జనవరిలో గగన్‌యాన్ ప్రాజెక్టు సంబంధించిన పరీక్ష
- అంతరిక్షంలోకి మానవులను పంపాలని ఇస్రో ప్రయత్నాలు చేస్తున్న విషయం తెలిసిందే.
- ఈ ప్రయోగాన్ని 2027లో చేపట్టాలన్న సంకల్పంతో ఉన్నాం

## హై లెవెల్ వంతెనతో దీవుల్లోని

# గ్రామాలు అనుసంధానం



- కేంద్ర, రాష్ట్ర నిధులతో అవుట్ ఫాల్ స్లూయిజ్‌ల పునరుద్ధరణ
- గత ప్రభుత్వం నిర్లక్ష్యం ఖరీదు రూ.50 కోట్లు
- తుపాను నష్టం, అవనిగడ్డ నియోజకవర్గం అభివృద్ధిపై సమీక్షలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్
- ఈ వంతెన నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వ సహకారంతోపాటు సాస్కీ పథకం నుంచి నిధులు సమకూరుస్తాం

**నూజివీడు**

కృష్ణా జిల్లా అవనిగడ్డ నియోజకవర్గంలోని ఎదురుమొండి దీవుల వాసుల చిరకాల కల ఏటిమొగ, ఎదురుమొండి హై లెవల్ వంతెన నిర్మాణాన్ని సాకారం చేసేందుకు కషి చేస్తామని రాష్ట్ర ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ గారు స్పష్టం చేశారు. ఈ వంతెన నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వ సహకారంతోపాటు సాస్కీ పథకం నుంచి నిధులు సమకూరుస్తామన్నారు. అవనిగడ్డ నియోజకవర్గం పరిధిలో అవుట్ ఫాల్ స్లూయిజ్ ల పునరుద్ధరణకు తక్షణం చర్యలు తీసుకోనున్నట్టు తెలిపారు. బుధవారం మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో కష్ణా జిల్లా, అవనిగడ్డ నియోజకవర్గ పరిధిలోని తుపాను - మిగతా3లో



## మరికాసేపట్లో బీహార్ పోలింగ్

- తొలి దశ పోలింగ్‌కు సర్వం సిద్ధం
- 18 జిల్లాల పరిధిలోని 121 నియోజకవర్గాల్లో ఓటింగ్
- ఈ దశలో మొత్తం 1,314 మంది అభ్యర్థులు బరిలో ఉండగా, పలువురు ప్రముఖ నేతల భవితవ్యం తేలనుంది.
- ముఖ్యంగా హోరాహోరీ పోరు నెలకొన్న కీలక నియోజకవర్గాలపై సర్వత్రా ఆసక్తి

## మైనారిటీల వికాసానికి

# మౌలిక వసతులు

### అభివృద్ధి పనుల కోసం రూ. రూ.203.69 కోట్లు

### మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడి



**నూజివీడు**

రాష్ట్రంలో ప్రధానమంత్రి జన్ వికాస కార్య క్రమం (పీఎంజేవీకే) ద్వారా మైనారిటీల సంక్షేమ, అభివద్ధి కార్యక్రమాల పనుల కోసం రూ.203.69 కోట్లు మొత్తాన్ని కూటమి ప్రభుత్వం విడుదల చేసిందని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ బుధవారం అమరావతిలో విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు. రాష్ట్ర బడ్జెట్ 2025-2026 ఆర్థిక సంవత్సరా నికి సంబంధించి మైనారిటీ సంక్షేమం కోసం కేటాయించిన బడ్జెట్ లో పీఎంజేవీకే కింద రూపొందించిన పనులు, అభివద్ధి ప్రణాళిక, ఆర్థిక తోడ్పాటు, తదితర వాటి పూర్తికి రూ. 203.69 కోట్లు మొత్తాన్ని ప్రభుత్వం విడుదల చేస్తూ ఉత్తర్వులు కూడా జారీ చేసిందని మంత్రి పేర్కొన్నారు. మైనారిటీలు ఎక్కువగా ఉండే ప్రాంతాల అభివద్ధి, - మిగతా3లో

# హై లెవెల్ వంతెనతో దీవుల్లోని గ్రామాలు అనుసంధానం

-మొదటిపేజీ తరువాయి

ప్రభావిత ప్రాంతాల్లో పంట నష్టం అంచనాలు, నియోజకవర్గ అభివద్ధి తదితర అంశాలపై మచిలీపట్నం పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలశౌరి గారు, శాసన సభ్యులు మండలి బుద్ధప్రసాద్, వివిధ శాఖల ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్, ఇంజినీరింగ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో అవనిగడ్డ ప్రాంతంలో ఉన్న అవుట్ ఫాల్ స్లూయిజ్ ల సమస్యకు పరిష్కారం చూపుతానని చెప్పారు. అటవీ శాఖ అనుమతుల కోసం నిలిచిపోయిన అభివద్ధి పనులను ముందుకు తీసుకువెళ్లే అంశంపైనా ఈ సమావేశంలో సంబంధిత శాఖ అధికారులకు దిశానిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "మొంథా తుపాను కారణంగా రాష్ట్రవ్యాప్తంగా తీర ప్రాంత గ్రామాల్లో పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. గత వారం అవనిగడ్డ నియోజకవర్గం పరిధిలో పర్యటించి దెబ్బతిన్న పంటలను పరిశీలించిన సమయంలో నష్టపోయిన వారిలో కౌలు రైతులు కూడా ఉన్న విషయం నా దష్టికి వచ్చింది. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పంట నష్టం అంచనాలు త్వరితగతిన పూర్తి చేయడంతోపాటు కౌలు రైతులకు కూడా న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలి. ఒక్క కష్ణా జిల్లాలోనే 60 వేల మందికి పైగా సీసీఆర్సీ కార్డులు కలిగిన కౌలు రైతులు ఉన్నట్టు అధికారులు చెబుతున్నారు. నమోదు చేసుకోని కౌలు రైతుల సంఖ్య కూడా ఉంటుంది. నష్టపోయిన ప్రతి కౌలు రైతుని గుర్తించి వారికి ఇబ్బందులు కలగకుండా యంత్రాంగం చర్యలు తీసుకోవాలి. అవనిగడ్డ నియోజకవర్గం పరిధిలోని తీర ప్రాంతంలో కాలువలను సముద్రానికి అనుసంధానిస్తూ నిర్మించిన అవుట్ ఫాల్ స్లూయిజ్ లు పని చేయకపోవడం కారణంగా నాగాయలంక, కోడూరు మండలాల పరిధిలో సుమారు 5 వేల ఎకరాలు ముంపుకు గురవుతున్న విషయం మా దష్టికి వచ్చింది. గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ఇవి పూర్తిగా పని చేయకుండాపోయాయి. గ్రీజ్ పెట్టడం వంటి కనీస నిర్వహణ పనులకు కూడా నోచుకోలేదు. ఫలితంగా అవుట్ ఫాల్ స్లూయిజ్ లు మొరాయించడం వల్ల సముద్రం



పోటెత్తిన ప్రతిసారి ఉప్పు నీరు తమ పొలాలను ముంచెత్తుతుందని తమ సమస్యకు పరిష్కారం చూపమని దివిసీమ రైతులు కోరుతున్నారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల నేడు అవుట్ ఫాల్ స్లూయిజ్ లను పునరుద్ధరించేందుకు రూ.50 కోట్లు ఖర్చు చేయాల్సి వస్తోంది. అవనిగడ్డ నియోజకవర్గం పరిధిలో మొత్తం ఏడు అవుట్ ఫాల్ స్లూయిజ్ లు పునర్నిర్మాణం చేపట్టాల్సి ఉంది. జాతీయ విపత్తుల నిర్వహణ నిధుల నుంచి వీటికి కేటాయింపులు చేసి నిర్మాణాన్ని పూర్తి చేస్తాం. అవుట్ ఫాల్ స్లూయిజ్ ల సమస్య పరిష్కారానికి అవసరం అయితే ఢిల్లీ వెళ్లి కేంద్ర పెద్దలతో మాట్లాడుతా. నూతనంగా నిర్మించబోయే అవుట్ ఫాల్ స్లూయిజ్ లు దీర్ఘకాలం రైతులకు ఉపయోగపడే విధంగా డిజైన్లు పక్కాగా రూపొందించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలి. ఎదురుమొండి దీవుల్లో నివాసం ఉంటున్న 20 వేల మంది ప్రజల చిరకాల వాంఛ ఏటిమొగ %-% ఎదురుమొండి బ్రిడ్జి నిర్మాణానికి పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందిస్తాం. కష్ణా నదిపై నిర్మించతలపెట్టిన ఈ హైలెవల్ బ్రిడ్జ్ కోసం ఇప్పటికే రూ.109 కోట్ల నాబార్డు నిధులు మంజూరయ్యాయి. అలైన్మెంట్ లో మార్పుల కారణంగా నిర్మాణ వ్యయం పెరిగిన విషయాన్ని స్థానిక శాసన సభ్యులు తెలియచేశారు. రూ.60 కోట్లు వరకూ నిర్మాణ వ్యయం పెరిగే అవకాశం ఉందని అంచనా వేశారు. రాష్ట్ర ప్రభుత్వ నిధులతోపాటు సాస్కీ పథకంతో నుంచీ తగిన నిధులు సమకూరుస్తాము. నిర్ణీత కాల వ్యవధిలో ఏటిమొగ %-% ఎదురుమొండి హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేస్తాం. ఎదురుమొండి దీవుల పరిధిలో ఎదురుమొండి %-% గొల్లమంద మధ్య రహదారి నిర్మాణానికి పంచాయతీరాజ్ శాఖ నుంచి రూ.13.88 కోట్లు కేటాయించాము. ఈ సమావేశంలో రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కష్ణబాబు, పంచాయతీరాజ్, గ్రామీణాభివద్ధి శాఖ కమిషనర్ కష్ణతేజ, కష్ణా జిల్లా కలెక్టర్ డి.కె.బాలాజీ, నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజినీర్, జిల్లా అటవీశాఖ అధికారులు, వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# కూటమి నేతలతో సఖ్యతగా ఉండాలి

**పార్టీ లైన్ దాటి వ్యవహరిస్తే చర్యలు తప్పవు**

**నియోజకవర్గాల్లో ప్రతి వారం గ్రీవెన్స్ నిర్వహించాలి**

**టెలీ కాన్ఫరెన్స్‌లో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ టీడీపీ నేతలకు ఆదేశం**

**అమరావతి :** నియోజకవర్గాల్లో సరిగ్గా గ్రీవెన్స్ నిర్వహించడం లేదని, నాయకులు ప్రజల సమస్యలు సరైన రీతిలో పరిష్కరించివుంటే మంత్రి లోకేష్ గారి ప్రజాదర్బార్ కు 4వేల మంది ఎందుకు వస్తారు అని నాయకులతో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ రావు మండిపడ్డారు. బుధవారం తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో పర్యటించిన ఆయన పార్టీ ముఖ్య నేతలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలతో ఆయన మాట్లాడుతూ.. జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆదేశాల మేరకు ఇకపై ప్రతి శుక్రవారం ప్రతి నియోజకవర్గంలో గ్రీవెన్స్ నిర్వహించాలి అని ఆదేశించారు. ఇక అదే రోజు స్థానిక నాయకులతో సమావేశం నిర్వహించి నియోజకవర్గంలో ఎటువంటి సమస్యలు లేకుండా చూసుకోవాలని కోరారు. నవంబర్ 15వ తేది లోపు నియోజకవర్గ కమిటీల నుంచి గ్రామ స్థాయి కమిటీల వరకు



పార్టీ నియామకాలు పూర్తి చేయాలని డెడ్ లైన్ విధించారు. 15వ తేది లోపు పూర్తి చేయలేకపోతే జాతీయ అధ్యక్షులు ఎదుట హాజరుకావాల్సి ఉంటుందని హెచ్చరించారు. తెలుగుదేశం పార్టీ అంటే ఒక సంస్కతి. క్రమశిక్షణకు మారు పేరు తెలుగుదేశం పార్టీ. కొందరి నాయకుల వలన పార్టీకి చెడ్డపేరు వస్తుందని, పార్టీ లైన్ దాటి వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అటువంటి నాయకులు వారి ప్రవర్తన మార్చుకోవాలని, మరలా పునరావతం అయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్ళడంలో పార్టీ నాయకులు సఫలం కావాలి, దానికి తగ్గట్టు నియోజకవర్గాల్లో కార్యక్రమాల్లో నిర్వహిస్తూ.. క్యాడర్ ను కలుపుకుంటూ.. క్షేత్రస్థాయిలో పర్యటనలు చేయా లని సూచించారు. కూటమి నేతల మధ్య విభేదాలు సష్టించేందుకు వైసీపీ ప్రయత్నిస్తుంది.. అందరూ సఖ్యతతో పనిచేయా లి.. సంయమనం పాటించండి.. సోషల్ మీడియాలో వైసీపీ చేస్తున్న దుష్ప్రచారాలను తిప్పికొట్టండంతో పాటు వైసీపీ దుష్ప్రచారాలకు ప్రజలు ప్రభావితం కాకుండా వాస్తవాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాల్సిన బాధ్యత మీపై ఉందని గుర్తుచేశారు. ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో పని చేయండని కోరారు. ఈ టెలికాన్ఫరెన్స్ లో టిడిపి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా, జోనల్, పార్లమెంట్, నియోజకవర్గ ఇంచార్జులు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# పాపం... శ్యామలేనా.. మిగిలింది

**విజయవాడ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో పని చేసిన సినీ పరిశ్రమకు చెందిన వ్యక్తులు పార్టీకి దూరమయ్యారు. 2024 ఎన్నికల్లో ఓటమి ఎదురైన తరువాత సినీ నటుడు అలీ తనకు ఏ రాజకీయ పార్టీతో సంబంధం లేదని తేల్చేశారు. ఎన్నికలకు ముందే వైసిపి తో తనకు సంబంధం లేదన్నట్టు స్వచ్ఛందంగా తప్పుకున్నారు మంచు మోహన్ బాబు. అయితే నటుడు, రచయిత పోసాని కృష్ణ మురళి మాత్రం కాస్త యాక్టివ్గానే ఉండేవారు. వైసీపీలో క్రియాశీలకంగా పని చేసేందుకు సిద్ధమయ్యారు. కానీ వైసీపీ హయాంలో ఆయన చేసిన వ్యాఖ్యలు కు సంబంధించి కేసు మెడకు చుట్టుకుంది. చాలా రోజులు పాటు పోసాని జైలులోనే ఉండిపోవాల్సి వచ్చింది. ఆ ప్రభావం ఆయన ఆరోగ్యం పై కూడా చూపింది. దీంతో వైసీపీలో క్రియాశీలకంగా ఉండడాన్ని తగ్గించేశారు పోసాని. అయితే ఇప్పుడు సినీ పరిశ్రమ నుంచి ఉన్నది కేవలం మాజీ మంత్రి రోజా మాత్రమే. అయితే తాజాగా ఆమెకు సినీ యాంకర్ శ్యామల తోడైంది. ప్రస్తుతం ఆమె సైతం పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరగాల్సి వస్తోంది.మొన్న ఆ మధ్యన కర్నూలు బస్సు ఘటన జరిగిన సంగతి తెలిసిందే. దీనిపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఫేక్ ప్రచారానికి దిగింది. హైదరాబాదు నుంచి బెంగళూరు వెళ్తున్న బస్సు అగ్ని ప్రమాదానికి గురైంది. ఓ ద్విచక్ర వాహనదారుడు ఇందుకు కారణం అని తేలింది. అయితే సదరు యువకుడు బెల్ట్ షాపులో నకిలీ మద్యం తాగడం వల్లే ఆ ఘటనకు కారణమయ్యాడని యాంకర్ శ్యామల ఆరోపించారు. అయితే సదరు యువకుడు మద్యం దుకాణంలో మద్యాన్ని కొనుగోలు చేసిన సీసీ ఫుటేజీ బయటకు వచ్చింది. కేవలం ప్రభుత్వం పై విమర్శలు చేసేందుకే శ్యామల ఆతరహా ఆరోపణలు చేసినట్టు తేలింది. దీంతో కర్నూలు పోలీసులు కేసు నమోదు చేశారు. నిన్ననే పోలీస్ స్టేషన్కు వెళ్లారు శ్యామల. వెంట కర్నూలు వైసీపీ నేతలు ఉన్నారు.అయితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో కొనసాగిన సినీ పరిశ్రమకు చెందిన వ్యక్తులు ఆ పార్టీకి క్రమేపి దూరమయ్యారు. కమెడియన్ అలీ లాంటి వ్యక్తులు సినీ పరిశ్రమలో ఇబ్బంది పడినట్టు వార్తలు వచ్చాయి. కానీ ఆయన కంటూ ప్రత్యేక గుర్తింపు సినీ పరిశ్రమలో ఉండడంతో నిలదొక్కుకున్నారు. మోహన్ బాబు సైతం ఏ పార్టీతో కలవకుండా తన పని తాను చేసుకుంటున్నారు. పోసాని కృష్ణ మురళి సెకండ్ ఇన్నింగ్స్ ప్రారంభించేందుకు సిద్ధపడ్డారు. కానీ యాంకర్ శ్యామల మాత్రం తిరిగి బుల్లితెరపై కనిపించడమే మానేశారు. అయితే ఆమె రాజకీయాలు చేసిన తర్వాత వృత్తిపరంగా పెద్దగా అవకాశాలు లేకుండా పోయాయి. అందుకే నెలకు 3 లక్షల రూపాయల వేతనంపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా మారిపోయారు అన్న వార్తలు వచ్చాయి. కానీ బుల్లితెరపై యాంకరింగ్ అవకాశాలు తగ్గుముఖం పట్టాయి. తప్పనిసరి పరిస్థితుల్లో ఆమె వైయస్సార్ కాంగ్రెస్ అధికార ప్రతినిధిగా కొనసాగుతున్నట్లు తెలుస్తోంది.

సేఫ్ జోన్ లో సీనియర్లు...

ఒకవైపు సంక్షేమం, మరోవైపు అభివృద్ధితో దూసుకుపోతోంది. అమరావతి రాజధాని నిర్మాణం చేపడుతోంది. పోలవరం ప్రాజెక్టు పనులు నిరాటంకంగా కొనసాగుతున్నాయి. మరోవైపు విశాఖకు భారీ ఐటి సంస్థలు వస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం సైతం పరిశ్రమలను ఏర్పాటు చేస్తోంది. అయితే ఏ చిన్న లోపం వెలుగు చూసినా దానిని హైలెట్ చేస్తోంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. ప్రజా పోరాటాలకు దూరంగా.. ప్రభుత్వంపై వ్యతిరేక ప్రచారానికి దగ్గరగా ఉంటుంది ఆ పార్టీ. అయితే ఇప్పుడు అంతా సోషల్ మీడియా యుగం. ప్రజలకు ఇట్టే నిజాలు తెలిసిపోతున్నాయి. ఇటువంటి సమయంలో స్ట్రాటజీలు మార్చాలి. కానీ వైసీపీ పాత చింతకాయ వాసన మాదిరిగా.. అదే ధోరణితో ముందుకు సాగుతోంది. అయితే ఇప్పుడు అరెస్టులు అంటూ గగ్గోలు పెడుతోంది. ఒకసారి అరెస్టుల తీరు చూస్తుంటే ఇట్టే అర్థం అవుతుంది. ధర్మాన ప్రసాదరావు జోలికి వెళ్లారా? బొత్స సత్యనారాయణ పై కేసులు నమోదు చేశారా? ఒకసారి కేసుల నమోదు.. అరెస్టులు జరుగుతున్న నేతల ట్రాక్ రికార్డును చూస్తే ఇట్టే అర్థమయిపోతుంది.తాజాగా మాజీ మంత్రి జోగి రమేష్ అరెస్ట్ అయ్యారు. కల్తీ మద్యం కేసులో ఆయనను అరెస్టు చేశారు. వాస్తవానికి జోగి రమేష్ పై నమోదు చేసేందుకు చాలా కేసులు ఉన్నాయి. అరెస్టు చేసేందుకు అవసరమైన ఆధారాలు కూడా ఉన్నాయి. ఉమ్మడి రాష్ట్రం తో పాటు నవ్యాంధ్రప్రదేశ్లో మూడుసార్లు ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టారు చంద్రబాబు. సీనియర్ మోస్ట్ లీడర్ కూడా.ఇంటిపై దాడికి ప్రయత్నించారు జోగి రమేష్. అప్పట్లో అది సంచలనమే. టిడిపి శ్రేణులు రక్తం మరిగింది. అధికార మదంతో నాడు జోగి రమేష్ ఆ ప్రయత్నం చేశారు. దానికి ఏం చేయాలి? అధికారంలోకి వచ్చిన వెంటనే జోగి రమేష్ ను అరెస్టు చేయాలి. ఆ ఛాన్స్ వచ్చింది కూడా.. కానీ ప్రభుత్వం ఆ పని చేయలేదు. అయితే ప్రభుత్వం ఇదే ఉదాసీనతతో ఉంటుందని భావించిన జోగి రమేష్.. కల్తీ మద్యంతో చెడ్డ పేరు తీసుకువచ్చేందుకు ప్రయత్నించారు. అలా ప్రయత్నం చేసే క్రమంలో ప్రధాన నిందితుడే తమను జోగి రమేష్ ప్రోత్సహించాడని బయట పెట్టేశారు. అంటే ఇప్పుడు అరెస్టు జరిగింది కొత్త కేసులో మాత్రమే. పాత కేసులను తిరగ దోడలేదు. కేవలం కొత్త కేసులో మాత్రమే జోగి రమేష్ ను అరెస్టు చేశారు.గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ విషయంలో కూడా అలానే జరిగింది. ఆయన దూకుడు తనం తెలియంది కాదు. పద్ధతి లేకుండా మాట్లాడేవారు. చంద్రబాబు వయసు లెక్క చేయకుండా నూటికి ఎంత వస్తే అంత మాట అనేవారు. సాక్షాత్ అసెంబ్లీలోనే చంద్రబాబు సతీమణి గురించి నీచంగా మాట్లాడారు. అయితే అధికారంలోకి వచ్చిన వెంటనే వల్లభనేని వంశీ మోహన్ జోలికి పోలేదు ప్రభుత్వం. కానీ తన పాత తప్పులు ఎక్కడ బయట పడతాయో.. అని కొత్త తప్పులు చేశారు వల్లభనేని వంశీ మోహన్. ఏకంగా టిడిపి కార్యాలయంలో పనిచేస్తున్న వ్యక్తిని బెదిరించారు. ఏరి కోరి కష్టాలను తెచ్చుకున్నారు. అలా ప్రభుత్వాన్ని కెలికి ఇబ్బందులు తెచ్చుకున్నారు. అంటే ప్రభుత్వం వారి జోలికి వెళ్లలేదు. ప్రభుత్వం జోలికి వారు వచ్చారన్నమాట.వైసీపీ హయాంలో సీనియర్ మంత్రులుగా ఉన్న చాలామంది ఇప్పుడు సేఫ్ జోన్ లో ఉన్నారు. ఎందుకంటే వారు రాజకీయాల్లో తమ కోసం తాము పని చేశారు. కానీ దూకుడు కలిగిన నేతల మనస్తత్వాన్ని గ్రహించారు జగన్. తన రాజకీయం కోసం వారిని పావులుగా వాడుకున్నారు. అయితే ఇప్పుడు వారే మూల్యం చెల్లించుకుంటున్నారు. తమపై వస్తున్న కొత్త కేసులతోనే తాము లోపల కు వెళ్లడం ఖాయమన్న వారు సైలెంట్ అవుతున్నారు. ఈ విషయంలో కొడాలి నాని, పేర్ని నాని, అనిల్ కుమార్ యాదవ్ లాంటి వారు చాలా జాగ్రత్త పడ్డారు. అవసరమైన మాటలను మాత్రమే ఆడుతున్నారు. చర్యలకు దిగడం లేదు కూడా..

## జిల్లాల పునర్ వ్యవస్థీకరణపై స్పెషల్ ఫోకస్

-మొదటిపేజీ తరువాయి

ఇచ్చిన విషయం తెలిసిందే. మండలాలు, పంచాతీయలు విభజన చేయకుండా నియోజకవర్గమంతా ఒకే డివిజన్‌లో ఉండాలని ఇప్పటికే జీఎంవో నిర్ణయించింది. మంత్రుల బృందం సమావేశమై తుది నివేదికను రూపొందించి సీఎం చంద్రబాబుకు మంత్రివర్గ ఉప సంఘం అందజేయనుంది. కేంద్ర ప్రభుత్వం చేయబోయే జనగణనకు ముందే నివేదిక ఇచ్చేందుకు జీవోఎం ప్రయత్నిస్తోంది. ఈ నెల 10వ తేదీన జరిగే కేబినెట్ సమావేశంలో జిల్లాల పునర్వ్యవస్థీకరణపై కీలక చర్చలు జరిపి మంత్రివర్గ ఉప సంఘం సిఫారసులకు ఆమోదం తెలిపే అవకాశాలు ఉన్నాయి.

## మైనారిటీల వికాసానికి మౌలిక వసతులు

-మొదటిపేజీ తరువాయి

సమస్యలను పరిష్కరించడానికి కేంద్రం నేతత్వంలో, రాష్ట్రాల భాగస్వామ్యంతో పీఎంజేవీకే పథకాన్ని అత్యంత పటిష్టంగా, పారదర్శకంగా అమలు చేస్తున్నదని తెలిపారు. రాష్ట్రంలో మైనారిటీల సంక్షేమానికి సీఎం నారా చంద్రబాబు నాయుడు నేతత్వంలోని కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు, కేంద్ర మైనారిటీ పథకాలను కూడా సమర్థవంతంగా వినియోగించుకోవడం ద్వారా మైనారిటీ వర్గాల సంక్షేమానికి కార్యాచరణ బద్ధంగా ముందుకు సాగుతున్నట్లు మంత్రి ఫరూక్ వెల్లడించారు. కేంద్రం నిధులను సమర్థవంతంగా వినియోగించుకునేందుకు సమన్వయంతో ముందుకు సాగడంలో భాగంగానే 2025%-%2026 ఆర్థిక సంవత్సరంలో పీఎంజేవీకే పనుల కోసం నిధులు విడుదల చేయడం తో విస్తత మౌలిక వసతుల కల్పనకు అవకాశం కలుగుతుందని మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు.

## ప్రజల ప్రాణాలంటే చంద్రబాబుకు లెక్కలేదా?

-మొదటిపేజీ తరువాయి

పంట నష్టపోయిన రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. "వైసీపీ హయాంలో రైతులకు గిట్టుబాటు ధర, సబ్సిడీ అందించడంతో పాటు పంటల బీమా ప్రీమియంను కూడా ప్రభుత్వమే చెల్లించింది. కానీ ఈ ప్రభుత్వం ఆ భారాన్ని రైతులపైనే మోపుతోంది. ఇప్పటివరకు పంట నష్టంపై ఎలాంటి ప్రకటన చేయలేదు. సీఎం, మంత్రుల మాటలు తప్ప చేతల్లో ఏమీ కనిపించడం లేదు" అని విమర్శించారు. రైతుల పట్ల కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. కాశీబుగ్గ ఆలయంలో జరిగిన తొక్కిసలాట ఘటనపై బొత్స తీవ్రంగా స్పందించారు. అది ప్రైవేట్ ఆలయమని చెప్పడం ప్రభుత్వ బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని మండిపడ్డారు. "ఎక్కువ మంది భక్తులు వస్తారని అంచనా వేయాల్సిన బాధ్యత ప్రభుత్వానికి లేదా? ప్రజల ప్రాణాలంటే చంద్రబాబుకు లెక్కలేదా?" అని నిలదీశారు. తిరుపతి, సింహాచలం ఘటనల నుంచి ప్రభుత్వం ఎలాంటి గుణపాఠం నేర్చుకోలేదని ఆయన విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాలు బయటపడిన ప్రతిసారీ ఏదో ఒక అంశాన్ని తెరపైకి తెచ్చి ప్రజల దృష్టిని మరల్చడం కూటమి ప్రభుత్వానికి అలవాటుగా మారిందని బొత్స ఆరోపించారు. నకిలీ మద్యం కేసులో టీడీపీ నేత జయచంద్రారెడ్డిపై ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. గతంలో డ్రగ్స్ కేసులోనూ టీడీపీ నేతలను వదిలేశారని గుర్తుచేశారు. ఇదే సమయంలో ఎల్లో మీడియాను చూస్తుంటే నవ్వాలో, ఏడవాలో అర్థం కావడం లేదంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. భోగాపురం విమానాశ్రయం విషయంలో నిర్మాణానికి అవసరమైన అప్రోచ్ రోడ్లు, ఇతర అభివృద్ధిపై దృష్టి పెట్టాలని హితవు పలికారు. రైతులు, వైద్యం, విద్య, భక్తుల భద్రత వంటి ఏ అంశంలోనూ ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని బొత్స విమర్శించారు.

## కూటమి ప్రభుత్వంలో అనవసర అరెస్టులుండవు

-మొదటిపేజీ తరువాయి


పనిముట్లు అందిస్తామని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత అన్నారు. గొల్లపూడిలోని బీసీ సంక్షేమ భవన్ లో రాష్ట్ర వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థ లిమిటెడ్ ఆధ్వర్యంలో బుధవారం బీసీ కార్పొరేషన్ చైర్మన్లు, కుల సంఘాలు, డైరెక్టర్లతో ఆదరణ 3.0 పథకం అమలుపై మూడు రోజుల వర్క్ షాప్ ముగింపు కార్యక్రమానికి మంత్రి ఎస్. సవిత హాజరయ్యారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. బీసీ కార్పొరేషన్ చైర్మన్లు, కుల సంఘాలు, డైరెక్టర్లు అందించిన సలహాలు, సూచనలను పరిగణనలోకి తీసుకుని ఆదరణ 3.0 పథకాన్ని అమలు చేసేలా కషి చేస్తామన్నారు. కూటమి ప్రభుత్వం బీసీలకు పాలనలో పెద్ద పీట వేస్తుందని అందుకే వారికి అనేక కార్పొరేషన్స్ పదవులను అందివ్వడం జరిగిందన్నారు. కుల, చేతివత్తులు వారికి ఆధునిక పరికరాలతో శాశ్వత ఉపాధి కల్పన కల్పించేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. గత రెండు రోజులుగా ఈ వర్క్ షాపులో 17 మంది చైర్మన్లు, డైరెక్టర్లతో సమావేశం కావడం జరిగిందని, వారి నుంచి అనేక విషయాలు తెలుసుకున్నామన్నారు. కార్పొరేషన్ చైర్మన్ల గౌరవానికి భంగం కలగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బీసీలకు రాజకీయ, ఆర్థిక, సామాజిక గుర్తింపు లభించేలా ప్రాధాన్యతనిచ్చారన్నారు. నాడు మాజీ ముఖ్యమంత్రి దివంగత ఎన్.టీ.రామారావు, నేడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో బీసీ కులాల అభ్యున్నతికి ఎన్నో సంక్షేమ, అభివద్ధి పథకాలు అమలు చేస్తున్నారన్నారు. బీసీ బిడ్డలకు ఆరోగ్య భద్రతతో కూడిన నాణ్యమైన విద్య అందిస్తున్న విషయాన్ని మరచిపోకూడదన్నారు. నిరుద్యోగ యువతకు వివిధ పోటీ పరీక్షలకు సంబంధించి ఉచితంగా కోచింగ్ సదుపాయం కల్పిస్తున్నామన్నారు. క్షేత్రస్థాయి నుంచి యూనిట్ల ఏర్పాటుల్లో ఆధునిక పరికరాల అందజేసే అంశంపై వివరాలు సేకరించటం జరిగిందన్నారు. ఏ వత్తిదారుడు ఎటువంటి పరికరాలు ఆశిస్తున్నారనే విషయమై సర్వే రూపంలో ఒక నివేదిక రూపొందించటం జరిగిందని దానిని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు అందిస్తామన్నారు. అంతకుముందు 17 బీసీ కార్పొరేషన్ల చైర్మన్లతో మంత్రి సవిత సమావేశమయ్యారు. ఆదరణ 3.0 అమలుపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. కార్పొరేషన్లకు నిధులు కేటాయించడంతో పాటు చైర్మన్లు, డైరెక్టర్లకు వారి గౌరవాన్ని పెంపొందించేలా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి సవిత తెలిపారు. గత ప్రభుత్వం మాదిరిగా కార్పొరేషన్ల పాలక మండళ్లను ఉత్సవ విగ్రహాల మాదిరిగా కాకుండా వారికి బాధ్యతలు కూడా అప్పజెబుతామన్నారు. 16 నెలల కాలంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత చైర్మన్లపైనా, డైరెక్టర్లపైనా ఉందన్నారు. అనంతరం ఆయా కార్పొరేషన్ల వారీగా మంత్రి ముఖాముఖి సమావేశం నిర్వహించి, వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి ఎస్. సత్యనారాయణ, ఆయా బీసీ కులాల కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు, బీసీ సంక్షేమ శాఖాధికారులు, తదితరలు పాల్గొన్నారు.

## చంద్రబాబు సమిట్ కోసం పరుగులు

**విజయవాడ :** ఏపీ సీఎం చంద్రబాబు కాలికి బలపం కట్టుకొని తిరుగుతున్నారు. ఏడుపదుల వయసులో కూడా.. ఆయన కష్టపడుతున్న తీరు అభినందనీయమే. ప్రస్తుతం ఆయన లండన్ పర్యటనలో ఉన్నారు. ఆయన సతీమణి భువనేశ్వరికి అత్యుత్తమ అవార్డులు వచ్చాయి. ఆ అవార్డుల స్వీకరణకు గాను ఆయన సతీమణితో కలిసి లండన్ వెళ్లారు. అదే సమయాన్ని చంద్రబాబు సద్వినియోగం చేసుకుంటున్నారు. వచ్చే నెలలో విశాఖ వేదికగా జరగనున్న పెట్టుబడుల సదస్సుకు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను స్వాగతిస్తున్నారు. ప్రపంచ దిగ్గజ సంస్థలను ఆహ్వానిస్తున్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే చంద్రబాబు గత కొద్దిరోజులుగా చేస్తున్న పెట్టుబడుల ప్రయత్నాలపై ఏపీవ్యాప్తంగా సంతృప్తి కనిపిస్తోంది. ప్రస్తుతం లండన్ పర్యటన కూడా ప్రతిష్టాత్మకంగా మారింది.ఏపీలో కూటమ అధికారంలోకి వచ్చి 17 నెలలు అవుతోంది. నాలుగో సారి ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా చంద్రబాబు బాధ్యతలు స్వీకరించారు. అది మొదలు ఆయన ఈ రాష్ట్రానికి ఏదో చేయాలన్న తలంపుతోనే ఉన్నారు. అందుకు తగ్గట్టుగా ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. ఇప్పటివరకు పలుమార్లు విదేశీ పర్యటనలకు వెళ్లారు. దావోస్ లో పెట్టుబడుల సదస్సు మొదలు మొన్నటి సింగపూర్ పర్యటన వరకు ప్రతిదీ రాష్ట్రం కోసమే. అయితే లండన్ పర్యటనలో భాగంగా విశాఖపట్నం ఆహ్వానించాలని భావించారు. ఇంతలోనే ఆయన సతీమణి భువనేశ్వరికి ప్రతిష్టాత్మకంగా రెండు అవార్డులు లభించాయి. ఒకవైపు వ్యక్తిగత పర్యటన సాగిస్తూనే రాష్ట్రానికి పెట్టుబడుల అన్వేషణ కోసం చంద్రబాబు ప్రస్తుతం లండన్ లో బిజీగా ఉన్నారు. విశాఖలో ఈనెల 14 నుంచి మూడు రోజులపాటు పెట్టుబడుల సదస్సు జరగనుంది. దాదాపు పదిలక్షల కోట్ల పెట్టుబడులు వస్తాయని అంచనా వేస్తున్నారు. ఇప్పటికే కొన్ని రకాల ఒప్పందాలు జరిగాయి. విశాఖకు గూగుల్ డేటా సెంటర్ వచ్చింది. అమెరికా వెలుపల, ఆసియా ఖండంలో అతిపెద్ద డేటా సెంటర్ ఇది. దానితోపాటు కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు సైతం వచ్చాయి. అయితే పది లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించడం ద్వారా పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయని ప్రచారం జరుగుతోంది.

# కె.వి పల్లి మండలంలో నిర్వహించిన ప్రత్యేక పిజిఆర్ఎస్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్




**కె.వి పల్లి, నవంబర్ 05 ప్రజాజ్యోతి** కె.వి పల్లి మండలంలో రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటుచేసిన ప్రత్యేక పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు రెవెన్యూ సమస్యలను పరిష్కరించేందుకు జిల్లాలోని మూడు రెవెన్యూ డివిజన్లలో ప్రత్యేక శిబిరాలను నిర్వహించడం జరుగుతోందని జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ పేర్కొన్నారు. బుధవారం జిల్లాలోని కె.వి పల్లి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రజల నుంచి వివిధ రకాల అర్జీలను స్వీకరించారు.ప్రజలు సమర్పించిన సమస్యలలో భూమి యాజమాన్య హక్కులు, రికార్డు దిద్దుబాట్లు, వారసత్వ కేసులు, భూ సర్వేలు, హక్కుల పత్రాలు (పాస్ పుస్తకం) వంటి అంశాలు ప్రధానంగా ఉండగా, ఈ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశమని, ప్రతి ఫిర్యాదు న్యాయంగా, నిర్దిష్ట సమయంలో పరిష్కరించబడేలా అన్ని శాఖాధికారులు చురుకుగా వ్యవహరించాలన్నారు. ముఖ్యంగా భూమి సంబంధిత అంశాలలో ప్రజలకు న్యాయం జరిగేలా సమగ్ర చర్యలు తీసుకోవాలని, అంతేకాకుండా సంబంధిత విభాగాధికారులకు ప్రతి ఫిర్యాదు పురోగతిని పిజిఆర్ఎస్ పోర్టల్‌లో సమయానికి అప్‌డేట్ చేయాలని, మరియు ప్రజలకు వారి ఫిర్యాదు పరిష్కార స్థితిపై సమయానుకూల సమాచారం అందించే దిశగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాయచోటి డివిజన్ ఆర్డీవో శ్రీనివాస్, కె.వి పల్లి మండల తహసీల్దార్, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# భారత్ అణు పరీక్షలు? పాక్‌కు దబిడి దిబిడే!

ప్రపంచం మళ్లీ అణు యుగం అంచున నిలబడి ఉంది. మూడు దశాబ్దాల సైలెన్స్ తర్వాత.. అణు పరీక్షల విషయంలో అమెరికా తీసుకున్న నిర్ణయం ప్రపంచాన్ని ఉలిక్కిపడేలా చేసింది. అమెరికా మళ్లీ అణు పరీక్షలు చేయబోతోందని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇప్పటికే ప్రకటించారు. 1992 తర్వాత మొదటిసారి అమెరికా తన భూగర్భంలో అణు పేలుళ్లకు సన్నాహాలు చేస్తోంది. ఈ నిర్ణయం కేవలం ఒక పరీక్ష కాదు.. ఇది వరల్డ్ న్యూక్లియర్ బ్యాలెన్స్‌ను కదిలించే సంకేతం. ఈ ప్రకటనతో ప్రపంచ శక్తుల మధ్య ఒక కొత్త పోటీ మొదలైంది. రష్యా ఇప్పటికే సముద్రం అడుగున అణు శక్తితో నడిచే డ్రోన్‌ను పరీక్షించింది. చైనా తన కొత్త ఆర్బిట్ బాంబుల వ్యవస్థను ప్రదర్శించింది. ఇలా అణు శబ్దం ప్రపంచాన్ని మళ్లీ చుట్టేసిందనే చెప్పాలి. ఇక ఈ పరిణామాల మధ్య ఒక ప్రశ్న మెల్లగా భారత్ వైపు తిరుగుతోంది. పోఖ్రాణ్ ఎడారిలో ఎన్నో ఏళ్ల క్రితం జరిపిన అణు పేలుళ్ల తర్వాత భారత్ స్వచ్ఛందంగా పరీక్షలను ఆపింది. కానీ ఇప్పుడు ప్రపంచం మళ్లీ అణు బీభత్సం దిశగా వెళ్తుంటే, భారత్ కూడా తన పాత శక్తిని మళ్లీ నిరూపించుకోవాలా అనే ఆలోచనలో ఉందని విశ్లేషకులు చెబుతున్నారు.

**పొరుగు దేశాల బాటలో..**

నిజానికి భారత్ సరిహద్దుల్లో రెండు అణు నీడలు ఉన్నాయి. పాకిస్తాన్ కూడా అమెరికా సాయంతో బాంబులను పెంచుకుంటోంది. చైనా భారీ హైడ్రోజన్ బాంబులతో ముందుకు సాగుతోంది. ఇదే సమయంలో ట్రంప్ తీసుకున్న నిర్ణయం భారత్‌కు ఒక అవకాశమా, లేక ప్రమాదమా అనే ప్రశ్న వినిపిస్తోంది. 1998లో పోఖ్రాణ్ ఇసుకల కింద జరిగిన ఆ ఐదు అణు పేలుళ్లు ప్రపంచాన్ని ఒక్కసారిగా షాక్‌కు గురిచేశాయి. ఇక భారత్ అణు శక్తి ఉన్న దేశాల జాబితాలో చేరింది. కానీ ఆ విజయం వెంటనే ఒక వివాదం మొదలైంది. హైడ్రోజన్ బాంబు పరీక్ష పూర్తిగా సక్సెస్ కాలేదని శాస్త్రవేత్త సంతానం ప్రకటించారు. ప్రయోగించిన బాంబు దాదాపు 10 నుంచి 15 కిలోటన్నుల శక్తిని మాత్రమే విడుదల చేసిందని చెప్పారు. కానీ అప్పటి అణు విభాగం చైర్మన్ రాజగోపాల



చిదంబరం మాత్రం ఈ పరీక్షలు సక్సెస్ అయ్యాయని చెప్పడం వివాదానికి కారణమైంది. ఆ తర్వాత ప్రపంచంలోని భూకంప కేంద్రాలు పంపిన సైజ్మిక్ డేటా కూడా అనేక అనుమానాలు రేపింది. అధికారికంగా భారత్ ప్రకటించిన 58 కిలోటన్నుల శక్తి కంటే చాలా తక్కువ శక్తి గుర్తించబడింది. ఈ వాదనలతో పోఖ్రాణ్ పరీక్ష ఒక మిస్టరీగా మిగిలిపోయింది. ఇప్పుడా మిస్టరీ గురించి చర్చ మళ్లీ తెరపైకి వచ్చింది.

**ఇండియా దగ్గర 180 వార్‌హెడ్లు?**

ఇటు ట్రంప్ కొత్త అణు పరీక్ష సందేశాలతో ప్రపంచం మారుతోంది. రష్యా కొత్త అణు శక్తి యంత్రాలను పరీక్షిస్తుండగా.. చైనా అంతరిక్షం నుంచి దాడి చేయగల %ఖీూదీూ% వ్యవస్థను అభివృద్ధి చేస్తోంది. పాకిస్తాన్ తన చిన్న టాక్టికల్ బాంబులను పెంచుకుంటోంది. దీంతో ఇండియా కూడా ఈవైపుగా అడుగులు వెయ్యాలన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఇండియా దగ్గర అణు నిల్వలు దాదాపు 180 వార్‌హెడ్లు ఉన్నట్లు అంచనా. పాకిస్తాన్ దాదాపు 170కి చేరింది. చైనా దగ్గర ఇప్పటికే 600కి పైగా ఉండగా.. 2030 నాటికి ఈ సంఖ్య వెయ్యికి చేరవచ్చని అంచనా. ఈ నంబర్ గేమ్ మధ్య భారత్ తన అణు వ్యూహాన్ని కొత్తగా ఆలోచించాల్సిన అవసరం ఏర్పడింది. ఇటు మళ్లీ అణు పరీక్షలు చేయడం ద్వారా భారత్ తన థర్మో న్యూక్లియర్ బాంబులను పూర్తిగా ధృవీకరించుకోవచ్చు. ఈ పరీక్షలు భారత్ సామర్థ్యాన్ని పెంచుతాయని.. నో ఫస్ట్ యూజ్ విధానాన్ని మరింత బలపరుస్తాయని నిపుణులు అంటున్నారు.

**అంతర్జాతీయంగా ప్రమాదకరం?**

అయితే మరికొందరు శాస్త్రవేత్తల మాట వేరేలా ఉంది. కొత్త పరీక్షలు అవసరం లేవని కొందరు సైంటిస్టులు అంటున్నారు. 1998లో సేకరించిన డేటా, కంప్యూటర్ సిమ్యులేషన్లు చాలని వారు నమ్ముతున్నారు. కొత్త పరీక్షలు భారత్‌కి అంతర్జాతీయంగా ప్రమాదకరమని, అమెరికాతో ఉన్న అణు ఒప్పందం కూడా ప్రశ్నార్థకమవుతుందని హెచ్చరిస్తున్నారు. అమెరికా ఇప్పటికీ %జుదీ% ఒప్పందాన్ని ఆమోదించలేదు. చైనా కూడా ఆ ఒప్పందాన్ని పూర్తిగా అంగీకరించలేదు. భారత్, పాకిస్తాన్ కూడా దానిపై సంతకం చేయలేదు. ఇటు ఒప్పందాన్ని ముందుగా అంగీకరించిన రష్యా తన మద్దతును వెనక్కి తీసుకుంది. ఈ పరిస్థితుల్లో ప్రపంచ అణు నియంత్రణ వ్యవస్థ బలహీనపడుతోంది. ఒకవేళ అమెరికా పరీక్షలు మొదలుపెడితే.. రష్యా, చైనా కూడా అదే పని చేస్తాయి. అప్పుడు భారత్ మౌనం పాటిస్తే, వ్యూహాత్మకంగా వెనుకబడే అవకాశం ఉంది.

**కొత్త యుగానికి ఆరంభం**

ఈ పరిస్థితుల్లో భారత్ ముందు రెండు మార్గాలు ఉన్నాయి. ఒకటి.. తన సైలెన్స్‌ను కొనసాగిస్తూ.. డిప్లమసీ ద్వారా శాంతిని కాపాడటం. ఇంకొకటి, ఈ కొత్త ప్రపంచ అణు పోటీని ఉపయోగించి, తన అణు శక్తిని తిరిగి నిరూపించుకోవడం. ఇందులో భారత్ ఏం చేస్తుందో ఇప్పటికైతే చెప్పలేం కానీ.. ఎడారి రాత్రి నిశ్శబ్దంలో మాత్రం ఎక్కడో గాలి కదిలినట్టు ఉంది. ప్రపంచం మొత్తం ఒక నిర్ణయం కోసం ఎదురు చూస్తోంది. అమెరికా, రష్యా, చైనా తమ సన్నాహాల్లో బిజీగా ఉండగా.. భారత్‌కు తన సొంత లెక్కలున్నాయని అర్థమవుతోంది. ఒకవేళ ఈ సారి పోఖ్రాణ్ మళ్లీ ప్రకంపన రేపితే.. అది కేవలం ఒక పరీక్ష కాదు, అది కొత్త యుగానికి ఆరంభం అవుతుంది. అణు బాంబు శబ్దం మళ్లీ వినిపిస్తే, అది చరిత్రలో మరో సారి ప్రపంచాన్ని మార్చే క్షణం అవుతుంది. ట్రంప్ తీసుకున్న నిర్ణయం.. ఒక సంకేతం...! ఆ సంకేతం భారత్‌కు భవిష్యత్తును నిర్ణయించే పిలుపు కావచ్చు.. కాకపోవచ్చు కూడా.. నిర్ణయమంత కేంద్ర పెద్దల చేతుల్లోనే ఉందండి..!

# ప్రతి 8 మంది ఓటర్లలో ఒకరు నకిలీ

**న్యూఢిల్లీ:** కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ బుధవారం ఢిల్లీలో జరిగిన విలేకరుల సమావేశంలో ఓటు చోరీ ఆరోపణలతో పాటు 'హెచ్' ఫైల్స్‌ను బహిర్గతం చేశారు. హర్యానాలో 25,41,144 లక్షల ఓటు చోరీ కేసులు నమోదయ్యాయని వెల్లడించారు. 'మా దగ్గర 'హెచ్' ఫైల్స్ ఉన్నాయి. రాష్ట్రంలో ఓటు చోరీ ఎలా జరిగిందో దానిలో ఉంది. ఇది రాష్ట్ర స్థాయిలో, జాతీయ స్థాయిలో జరుగుతోందని అనుమానిస్తున్నాం. హర్యానాలోని మా అభ్యర్థులు.. ఏదో తప్పు జరిగిందంటూ ఫిర్యాదులు విరివిగా చేశారని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. హర్యానా ఎన్నికల్లో అక్రమాలు జరిగాయంటూ ఆరోపించిన రాహుల్ .. కాంగ్రెస్ విజయాన్ని బీజేపీ విజయంగా మార్చేందుకు ఒక ప్రణాళికను అమలు చేశారని ఆరోపించారు. హర్యానాలో 25 లక్షల ఓట్లు చోరీ అయ్యాయని, ఇందులో 5.21 లక్షల నకిలీ ఓటర్లు, 93,174 చెల్లని ఓటర్లు, 19.26 లక్షల బల్క్ ఓటర్లు ఉన్నారని రాహుల్ పేర్కొన్నారు. తాను చెబుతున్న దానికి 100 శాతం రుజువు



ఉందని, వారు కాంగ్రెస్ విజయాన్ని ఓటమిగా మార్చడానికి వ్యవస్థాగత తారుమారుకు పాల్పడ్డారని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. హర్యానాలో రెండు కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. వారిలో 25 లక్షల మంది నకిలీ ఓటర్లు అని విలేకరుల సమావేశంలో రాహుల్ తెలిపారు. తన బృందం 5.21 లక్షల నకిలీ ఓటరు నమోదులను బయటపెట్టిందని, హర్యానాలో ప్రతి ఎనిమిది మంది ఓటర్లలో ఒకరు నకిలీవారున్నారు. ఓటరు జాబితాలో వ్యత్యాసాలను చూపించే స్లయిడ్‌లను రాహుల్ ప్రదర్శించారు. ఓటు చోరీ కోసం బ్రెజిలియన్ మోడల్ వాడారని ఆరోపించారు. ప్రజాస్వామ్య ప్రక్రియను అణిచివేసేందుకు బీజేపీ ప్రణాళికాబద్ధమైన ఆపరేషన్‌ను నిర్వహిస్తోందని రాహుల్ ఆరోపించారు. అన్ని ఎగ్జిట్ పోల్స్ హర్యానాలో కాంగ్రెస్ విజయాన్ని సూచించాయని గుర్తుచేశారు. హర్యానా చరిత్రలో తొలిసారిగా, పోస్టల్ బ్యాలెట్లు వాస్తవ ఓట్లతో సరిపోలలేదని, ఇది ఇంతకు ముందు ఎప్పుడూ జరగలేదని, కాంగ్రెస్ అఖండ విజయాన్ని ఓటమిగా మార్చడానికి ఒక ప్రణాళికను అమలు చేశారని రాహుల్ ఆరోపించారు. అయితే ఎన్నికల కమిషన్ వర్గాలు రాహుల్ గాంధీ వాదనలను తోసిపుచ్చాయి. రాష్ట్ర ఓటర్ల జాబితాకు వ్యతిరేకంగా "సున్నా అప్పీళ్లు" దాఖలు అయ్యాయన్నారు.

## కడప రిమ్స్ హాస్పిటల్ అభివృద్ధిపైన డెవలప్మెంట్ సొసైటీ సమావేశం....

సిటీ బస్ సర్వీస్ ప్రారంభించిన ఎమ్మెల్యే మాధవి, శ్రీనివాసరెడ్డి...




**కడప నవంబర్ 5 (ప్రజా జ్యోతి న్యూస్)** కడప రిమ్స్ హాస్పిటల్‌లో శుక్రవారం జరిగిన హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ గారి అధ్యక్షతన రిమ్స్ అభివృద్ధిపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సమావేశంలో టీడీపీ పోలిట్‌బ్యూరో సభ్యులు కడప జిల్లా టీడీపీ అధ్యక్షులు శ్రీ రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి గారు, ప్రభుత్వ విప్ కడప ఎమ్మెల్యే శ్రీమతి రెడ్డెప్పగారి మాధవి గారు పాల్గొన్నారు.సమావేశంలో రోగులకు మెరుగైన వైద్య సౌకర్యాల కల్పన, హాస్పిటల్ మౌలిక వసతుల విస్తరణ, వైద్య సిబ్బందికి అవసరమైన సౌకర్యాల పరిరక్షణ వంటి అంశాలపై సమగ్రంగా చర్చ జరిగింది.

**రిమ్స్ వరకు సిటీ బస్ సర్వీస్ ప్రారంభం**

ఎన్నికల మేనిఫెస్టోలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు, రిమ్స్ హాస్పిటల్‌కు ప్రత్యక్షంగా చేరుకునే సిటీ బస్ సర్వీస్ ప్రారంభమైంది. జిల్లా కలెక్టర్ గారు మరియు హాస్పిటల్ అధికారులు సమక్షంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే మాధవి గారు, టీడీపీ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి గారు ఈ సర్వీస్‌ను ప్రారంభించారు.ప్రయాణ సౌకర్యాలు మెరుగుపడతాయిజి ఈ సిటీ బస్ సర్వీస్ ప్రారంభం ద్వారా రోగులు హాస్పిటల్ సిబ్బంది

**కడప నగర ప్రజలు**

రిమ్స్‌కి సులభంగా చేరుకునే అవకాశం లభించనుంది. ముఖ్యంగా పేద ప్రజలు మరియు దూర ప్రాంతాల నుంచి వచ్చే వారు ఇంత వరకు ఎదుర్కొన్న ప్రయాణ ఇబ్బందులు గణనీయంగా తగ్గనున్నాయి.

## వికలాంగులకు మోటారు మూడు చక్రాల వాహనాల మంజూరు కోసం దరఖాస్తులు ఆహ్వానం

**రాయచోటి, నవంబర్ 5 ప్రజా జ్యోతి** ప్రభుత్వ ఉత్తర్వులు జీవో.యం.ఎస్. నెం.10, తేదీ: 21-03-2021 ప్రకారం జిల్లాలోని శారీరక విభిన్న ప్రతిభావంతుల నియోజకవర్గానికి 10 చొప్పున మోటారు మూడు చక్రాల వాహనాలు మంజూరు చేయబడనున్నాయి. అర్హులైన అభ్యర్థుల నుండి ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరించబడతాయి. అభ్యర్థులు తమ దరఖాస్తులను వెబ్‌సైట్‌లో సమర్పించవలెను. దరఖాస్తుల చివరి తేదీ: 25.11.2025 అర్హతలు: అభ్యర్థుల వయస్సు 25.11.2025 నాటికి 18 నుండి 45 సంవత్సరాల మధ్య ఉండాలి. కాళ్లలో 70% కంటే ఎక్కువ వికలత్వం సదరం ధృవీకరణ పత్రం ద్వారా నిర్ధారించాలి కుటుంబ వార్షిక ఆదాయం రూ.3,00,000/- కంటే ఎక్కువ కాకూడదు. మోటార్ వాహన చట్టం ప్రకారం చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి. అభ్యర్థి ప్రభుత్వం లేదా ప్రైవేట్ ఏజెన్సీ ద్వారా గతంలో మోటరైజ్డ్ వాహనం పొందకపోవాలి. అభ్యర్థి పేరుమీద ఏ మోటరైజ్డ్ వాహనం (2, 3 లేదా 4 చక్రాల) ఉండకూడదు. సహాయక పరికరముల వాడకుండానే నడవగల వ్యక్తులు అనర్హులు. వేతనం పొందుతూ కనీసం ఒక సంవత్సరం అనుభవం ఉన్నవారు సంబంధిత ధృవీకరణ పత్రం జత చేయాలి. హెచ్చరికలు: దరఖాస్తుదారులు దళారులను నమ్మకండి. ఎవరూ మధ్యవర్తుల ద్వారా దరఖాస్తు చేయవద్దు. గతంలో చేసిన దరఖాస్తులు పరిగణలోకి తీసుకోబడవు, కాబట్టి ఈసారి కొత్తగా దరఖాస్తు చేసుకోవాలి. ఈ వివరాలను ఆర్.వి. కృష్ణ కిషోర్, సహాయ సంచాలకులు, విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ, అన్నమయ్య జిల్లా ఒక ప్రకటనలో తెలిపారు.

## ఓట్ చోరీ సంతకాల సేకరణలో కడప జిల్లా ఫస్ట్



**బద్వేల్ నవంబర్ 5 (ప్రజా జ్యోతి న్యూస్)** బుధవారం విజయవాడలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఓట్ చోరి సంతకాల సేకరణలో భాగంగా రాష్ట్రంలో కడప జిల్లా 1,70,000 వేల సంతకాలు సేకరించి రాష్ట్రంలో మొదటి స్థానం వచ్చిందని కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు విజయ జ్యోతి పేర్కొన్నారు. రాష్ట్రంలో ఫస్ట్ రావడంతో కడప జిల్లా అధ్యక్షురాలు ఎన్.డి విజయ జ్యోతినీ అభినందిస్తున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి అభినందించి రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి రాబోతుందని అందువల్ల జిల్లాలో కాంగ్రెస్ పార్టీని మరింత అభివృద్ధి చేయాలని ఆమె తెలిపారు అంతేకాకుండా జిల్లాలో సంతకాల సేకరణలో మొదటి స్థానం లో నిలిచిన ప్రొద్దుటూరు నియోజకవర్గం ఇంచార్జ్ ఇర్ఫాన్ భాష ను రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి మరియు కడప జిల్లా అధ్యక్షురాలు ఎన్.డి విజయ జ్యోతి అభినందించారు.

## మరికాసేపట్లో బీహార్ పోలింగ్


**పాట్నా :** బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో కీలకమైన తొలి దశ పోలింగ్‌కు సర్వం సిద్ధమైంది. గురువారం 18 జిల్లాల పరిధిలోని 121 నియోజకవర్గాల్లో ఓటింగ్ జరగనుంది. ఈ దశలో మొత్తం 1,314 మంది అభ్యర్థులు బరిలో ఉండగా, పలువురు ప్రముఖ నేతల భవితవ్యం తేలనుంది. మంగళవారం సాయంత్రంతో ప్రచారం ముగియడంతో అందరి దృష్టి ఇప్పుడు పోలింగ్‌పైనే కేంద్రీకృతమైంది. ముఖ్యంగా హోరాహోరీ పోరు నెలకొన్న కీలక నియోజకవర్గాలపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ కేబినెట్‌లోని 16 మంది మంత్రులు ఈ దశలో తమ స్థానాలను నిలబెట్టుకునేందుకు పోటీ పడుతున్నారు. వీరిలో 11 మంది బీజేపీ కోటాకు చెందినవారు కాగా, ఐదుగురు జేడీ(యూ) మంత్రులు ఉన్నారు. ఈ ఎన్నికలు నితీశ్ ప్రభుత్వ పాలన, విశ్వసనీయతకు ఒకరకంగా అగ్నిపరీక్షగా మారాయి. మరోవైపు, ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్, ఆయన సోదరుడు, జనశక్తి జనతాదళ్ అధినేత తేజ్ ప్రతాప్ యాదవ్ కూడా తమ స్థానాల్లో గెలుపు కోసం తీవ్రంగా శ్రమించారు.

**అభ్యర్థులు, ఆసక్తికర పోరు**

ఈ ఎన్నికల్లో పలు నియోజకవర్గాలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఉప ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి ముంగేర్ జిల్లాలోని తారాపూర్ నుంచి పోటీ చేస్తున్నారు. ఇక్కడ ఆర్జేడీ అభ్యర్థి అరుణ్ కుమార్ షాతో పాటు, జన్ సురాజ్, జన్ తంత్రిక్ జనతాదళ్ అభ్యర్థులు కూడా బరిలో ఉండటంతో చతుర్ముఖ పోరు నెలకొంది. వైశాలి జిల్లాలోని రాఘోపూర్, తేజస్వి యాదవ్ కుటుంబానికి కంచుకోటగా ఉంది.

# కురవపల్లి నూతన దేవాలయంలో శివపార్వతుల విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న





రాజంపేట పార్లమెంట్ టిడిపి ఇన్చార్జి మరియు రాజంపేట అసెంబ్లీ టిడిపి ఇన్చార్జి
చమర్తి జగన్ మోహన్ రాజు

**సుండుపల్లి నవంబర్ 05 ప్రజాజ్యోతి** సుండుపల్లి మండలం ముడుంపాడు గ్రామపంచాయతీ కురవపల్లి గ్రామస్తుల ఆహ్వాన మేరకు హాజరైన రాజంపేట అసెంబ్లీ టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు గారికి ఆలయ కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం శివ పార్వతుల విగ్రహ ప్రతిష్ట లో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు అభిషేకాలు చేయించడం జరిగినది. ఆయన మాట్లాడుతూ కార్తీక మాసంలో శివపార్వతులను భక్తులు భక్తిశ్రద్ధలతో పూజిస్తారు. కార్తీక పౌర్ణమి రోజున శివపార్వతుల విగ్రహ ప్రతిష్ట లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సుండుపల్లె మండలం టిడిపి అధ్యక్షుడు కల్లేరెడ్డప్ప, మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లెల శ్రీవాణి, తెలుగుదేశం పార్టీ నాయకులు శివరాం నాయుడు, అక్షర స్కూల్ అధినేత దొంతం శివ, కమ్మ సంఘం అధ్యక్షుడు శివ నారాయణ చౌదరి, ప్రసాద్ రాజు, సింగల్ విండో ప్రెసిడెంట్ బెల్లాల రమణయ్య, ఆలయ చైర్మన్ చంద్రమోహన్, వెంకటరామరాజు, జయరాం రెడ్డి, ఏఎంసి డైరెక్టర్ నాగమణి నాయక్, ఆమెని రాజన్న, చిన్న సిద్దయ్య, జనార్దన్ నాయుడు, నాగేశ్వరరావు ఈశ్వరయ్య, జనార్ధన ఆదర్శ రైతు అమృత నాయక్, రామాంజులు, ఓబుల్ నాయుడు, రఘునాథ నాయుడు, లక్ష్మీ నాయుడు, షేక్ ఫాతిమా, షేక్ జక్రియ, షేక్ ఇస్మాయిల్, శ్రీధర్, భాస్కర్ నాయుడు సిద్ధిక్,

# చిన్నారుల సంరక్షణ వసతి గృహాలను నిబద్ధతతో నిర్వహించాలి





జువెనైల్ చట్టం ప్రకారం పిల్లలకు మెరుగైన భద్రత, ఆరోగ్యం, విద్య, ఆహారం అందించాలి.......
నెల్లూరు జిల్లా కలెక్టర్ హిమాన్సు శుక్ల

**నవంబర్ 5 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి)** నెల్లూరు జిల్లాలో చిన్నారుల సంరక్షణ వసతి గృహాలను నిబద్ధతతో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ హిమాన్సు శుక్ల నిర్వాహకులకు సూచించారు. బుధవారం ఉదయం కలెక్టర్ వారి ఛాంబర్లో జిల్లాలోని 30 చైల్డ్ కేర్ హోమ్స్ కు రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జువెనైల్ జస్టిస్ చట్టం 2015 ప్రకారం ప్రతి చైల్డ్ కేర్ హోమ్ ను అన్ని అవసరమైన వసతులతో పిల్లల భద్రత, ఆరోగ్యం, విద్య, ఆహారం, మానసిక అభివృద్ధి తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని నిబద్ధతతో నిర్వహించాలని సూచించారు. పిల్లలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వ నిబంధనల మేరకు వారి భవిష్యత్తుకు భరోసాగా నిలవాలని ఈ సందర్భంగా చైల్డ్ కేర్ హోమ్ నిర్వాహకులకు కలెక్టర్ సూచించారు. అనంతరం "దత్తత మాసం" కార్యక్రమంలో భాగంగా దత్తతపై అవగాహన కల్పించే పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్త్రీ శిశు సంక్షేమ సాధికారత అధికారి హేనాసుజున్, జిల్లా ప్రొబేషన్ అధికారి ఫరూక్ బాషా గారు,జిల్లా బాలల సంరక్షణ అధికారి సురేష్, సుమలత, సమత, మిషన్ వాత్సల్య సిబ్బంది, చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సమస్యలను పరిష్కరించేందు కోసమే ప్రత్యేక శిబిరాల నిర్వహణ

జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

**రాజంపేట, నవంబర్ 05 ప్రజాజ్యోతి** రెవెన్యూ సమస్యలను పరిష్కరించేందుకోసమే జిల్లాలోని మూడు రెవెన్యూ డివిజన్లలో ప్రత్యేక శిబిరాలను నిర్వహించడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం జిల్లాలోని నందలూరు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన రెవెన్యూ సమస్యలను పరిష్కరించేందుకు కోసం ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరగగా, ఇందులో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి వివిధ రకాల అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజా ఫిర్యాదుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా మూడు రెవెన్యూ డివిజన్ల పరిధిలో మూడు ప్రత్యేక శిబిరాలు నిర్వహించడం జరుగుతోందన్నారు. జిల్లాలో ప్రతి సోమవారం పి.జి.ఆర్.ఎస్ కు అందిన ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించడంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, జిల్లా వ్యాప్తంగా రాజంపేట, మదనపల్లి, రాయచోటి మూడు డివిజన్లో ప్రత్యేక శిబిరాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ ప్రత్యేక డ్రైవ్ ద్వారా ప్రజలు సమర్పించిన ఫిర్యాదులు ఏ స్థితిలో ఉన్నాయని, పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదులపై స్పష్టత సాధించడం మరియు ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో ప్రత్యక్షంగా వినడం వంటి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, జిల్లా కలెక్టర్ స్వయంగా ఈ కార్యక్రమంపై దృష్టి సారించి, ప్రతి శాఖ విభాగాధికారికి ఫిర్యాదుల పరిష్కారంలో వేగం, ఖచ్చితత్వం, మరియు పారదర్శకతను పాటించే విధంగా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ప్రజలకు ప్రభుత్వం రెవిన్యూ సేవలను మరింత దగ్గరగా, సమర్థవంతంగా, మరింత త్వరితగతిన, నాణ్యతతో అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఈ ప్రత్యేక శిబిరాలకు సంబంధించి రాజంపేట నియోజకవర్గం పరిధిలో నందలూరు మండల తహసీల్దార్ కార్యాలయంలో, మదనపల్లె రెవెన్యూ డివిజన్ పరిధిలో తంబళ్లపల్లి తహసీల్దార్ కార్యాలయంలో, రాయచోటి నియోజకవర్గం పరిధిలో కే.వి.పల్లి తహసీల్దార్ కార్యాలయంలో ప్రత్యేక శిబిరాలను నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ శిబిరాలలో సంబంధిత మండల తహసీల్దార్లు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, సర్వేయర్లు, మరియు ఇతర రెవిన్యూ విభాగ అధికారులు పాల్గొని ప్రజల ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజలు సమర్పించిన సమస్యలలో భూమి యాజమాన్య హక్కులు, రికార్డు దిద్దుబాట్లు, వారసత్వ కేసులు, భూ సర్వేలు, హక్కుల పత్రాలు (పాస్ పుస్తకం) వంటి అంశాలు ప్రధానంగా ఉండగా, ఈ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశమని, ప్రతి ఫిర్యాదు న్యాయంగా, నిర్దిష్ట సమయంలో పరిష్కరించబడేలా అన్ని శాఖాధికారులు చురుకుగా వ్యవహరించాలన్నారు. ముఖ్యంగా భూమి సంబంధిత అంశాలలో ప్రజలకు న్యాయం జరిగేలా సమగ్ర చర్యలు తీసుకోవాలని, అంతేకాకుండా సంబంధిత విభాగాధికారులకు ప్రతి ఫిర్యాదు పురోగతిని పిజిఆర్ఎస్ పోర్టల్‌లో సమయానికి అప్‌డేట్ చేయాలని, మరియు ప్రజలకు వారి ఫిర్యాదు పరిష్కార స్థితిపై సమయానుకూల సమాచారం అందించే దిశగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాజంపేట సబ్ కలెక్టర్ హెచ్ ఎస్ భావన, నందలూరు తహసీల్దార్, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




## నెల్లూరు జిల్లాకు నారా లోకేష్



**నవంబర్ 05 నవంబర్ ఐదు నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** దగదర్తి రానున్న రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్ శాఖల మంత్రి నారా లోకేష్. రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్ శాఖల మంత్రి నారా లోకేష్ గురువారం దగదర్తికి రానున్నట్లు జిల్లా కలెక్టర్ హిమాన్సు శుక్ల ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం ఉదయం 6 గంటలకు మంత్రి నారా లోకేష్ ఉండవల్లిలోని నివాసం నుంచి బయలుదేరి 9.30 గంటలకు కావలి నియోజకవర్గం దగదర్తికి చేరుకుంటారు. దగదర్తిలో ఏపీ ఆగ్రోస్ ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దివంగత మాలేపాటి సుబ్బానాయుడు నివాసానికి చేరుకుని కుటుంబసభ్యులను పరామర్శిస్తారు. అనంతరం ఉదయం 11 గంటలకు బయలుదేరి మధ్యాహ్నం 2.30 గంటలకు రాష్ట్ర సచివాలయానికి చేరుకుంటారు.

## రాష్ట్ర న్యాయ,చట్టం, మైనార్టీ సంక్షేమశాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ నెల్లూరు రానున్నారని జిల్లా కలెక్టర్ హిమాన్సు శుక్ల తెలిపారు.




**నవంబర్ 5 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )** రాష్ట్ర న్యాయ,చట్టం, మైనార్టీ సంక్షేమశాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ నెల్లూరు, దగదర్తిలో పలు కార్యక్రమాల్లో పాల్గొననున్నట్లు జిల్లా కలెక్టర్ హిమాన్సు శుక్ల ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం సాయంత్రం 3 గంటలకు నంద్యాల నుంచి బయలుదేరి రాత్రి 7 గంటలకు నెల్లూరు ఆర్అండ్‌బి అతిథిగృహానికి మంత్రి ఫరూక్ చేరుకుంటారు. గురువారం ఉదయం 8 గంటలకు మైనార్టీ సంక్షేమశాఖ అధికారులతో సమీక్ష నిర్వహిస్తారు. అనంతరం ఉదయం 8.30 గంటలకు బయలుదేరి 9.30 గంటలకు దగదర్తికి చేరుకుని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్ శాఖల మంత్రి నారా లోకేష్‌తో కలిసి స్థానిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. అనంతరం ఉదయం 11.30 గంటలకు దగదర్తి నుంచి నంద్యాలకు బయలుదేరివెళతారు.

## పోకల వారి పెళ్లి సందడిలో పాల్గొన్న

రాజంపేట అసెంబ్లీ టిడిపి ఇన్చార్జి మరియు రాజంపేట పార్లమెంటు టిడిపి ఇంచార్జ్
చమర్తి జగన్ మోహన్ రాజు



**రాజంపేట నవంబర్ 05 ప్రజాజ్యోతి** రాజంపేట తోట కళ్యాణ మండపం నందు జరిగిన పోకల ప్రభాకర్ వారి కుటుంబ సభ్యుల ఆహ్వానం మేరకు వారి కుమారుడు భరత్ కుమార్ వధువు అంబికా చౌహాన్ నూతన వధూవరులుద్దరిని పసుపుపచ్చని పెళ్లి పందిరిలో పసుపు పచ్చని అక్షింతలు వేసి వారిని ఆశీర్వదించి దీవించిన రాజంపేట అసెంబ్లీ టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు అక్షర స్కూల్ అధినేత దొంతం శివ, వీరబల్లి సింగల్ విండో ప్రెసిడెంట్ అమరేశ్వర రాజు, బిజెపి నాయకులు మహేశ్వర రాజు, పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సర్దార్ 150-పద్యత్రా జాతీయ ఐక్యత దివస్ కార్యక్రమంలో కూటమి నాయకులతో కలిసి పాల్గొన్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి




**రాయచోటి నవంబర్ 05 ప్రజాజ్యోతి** రాయచోటి పట్టణంలోనే జడ్పీ గర్ల్స్ హైస్కూల్లో నిర్వహించిన జాతీయ ఐక్యత దివస్ కార్యక్రమంలో కూటమి నాయకులతో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ 2014లో భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిందని ఈ దినాన్ని మన దేశానికి "లౌహపురుషుడు" గా పేరుపొందిన సర్దార్ వల్లభభాయ్ పటేల్ గారి జయంతి సందర్భంగా జరుపుతారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థులతో పాటు జిల్లా కూటమి నాయకులు పాల్గొని ప్రతిజ్ఞ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందించడం జరిగింది.

## మాజీ ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన చంద్రగిరి రాధా వైసీపీ జిల్లా మహిళా విభాగం వైస్ ప్రెసిడెంట్



**గుత్తి ప్రజా జ్యోతి న్యూస్ నవంబర్ 5** అనంతపురం జిల్లా గుత్తి మండలం సురసింగనపల్లి గ్రామానికి చెందిన వైసీపీ మహిళ నాయకురాలు కు జిల్లా మహిళా విభాగం వైస్ ప్రెసిడెంట్ గా చంద్రగిరి రాధా నా మీద నమ్మకంతో ఈ ఈ అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికి గుంతకల్ మాజీ ఎమ్మెల్యే గారికి తన స్వగృహం నందు కలిసి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ సందర్భంగా జిల్లా మహిళ విభాగం వైస్ ప్రెసిడెంట్ చంద్రగిరి రాధా యాదవ్ మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో వైయస్ జగన్ జిల్లా మహిళా విభాగం వైస్ ప్రెసిడెంట్ గా ఈ పదవి ఇచ్చారన్నారు. మాజీ సీఎం వైయస్ జగన్ కు ఎప్పటికీ రుణపడి ఉంటానన్నారు. గుంతకల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే వై వెంకటరామిరెడ్డి గారికి అనంతపురం జిల్లా మాజీ ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి గారికి రాష్ట్ర మహిళ వైస్ చైర్ పర్సన్ పదవి రావడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నాను అదేవిధంగా నేను రాబోవు కాలంలో 2029 ఎలక్షన్లో వైయస్ జగన్మోహన్ రెడ్డి గారిని మరల సీఎం చేయడానికి నా వంతు కృషి చేస్తానని అదేవిధంగా నాపై నమ్మకంతో ఈ అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు అలాగే అలాగే వైసిపి పార్టీ బలోపేతమే లక్ష్యంగా ముందుకెళ్తానని ప్రతి ఒక వైసీపీ నాయకుల్ని నాయకురాలకు కార్యకర్తలను కలుపుకొని పార్టీ కోసం పని చేస్తానని వారు పేర్కొన్నారు

# కమిషనర్ పై చర్యలు తీసుకోవాలి

**– కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇర్ఫాన్ బాషా**
**ప్రజల సొమ్ము ఎగవేతను సహించబోమని హెచ్చరిక**
**ప్రజా సొమ్ము దోపిడీకి కళ్లెం వేస్తాం**
**అవినీతి అధికారులపై ఉన్నతాధికారులకు కాంగ్రెస్ పార్టీ తరపున ఫిర్యాదు**




**నవంబర్ 5 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** ప్రొద్దుటూరు అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్ మైదానం నందు ఏర్పాటు చేసిన మున్సిపల్ ఎగ్జిబిషన్ నిధుల వసూళ్లలో భారీ అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ ప్రొద్దుటూరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మున్సిపల్ 13 వ వార్డు కౌన్సిలర్ ఎస్ ఇర్ఫాన్ భాష రాష్ట్ర మున్సిపల్ కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కి మున్సిపల్ ఎగ్జిబిషన్ ఏర్పాటు, అలాగే మున్సిపాలిటీకి రావలసిన రుసుము బకాయిల విషయాన్ని పొందుపరుస్తూ బుధవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఇర్ఫాన్ భాష మాట్లాడుతూ, ఎగ్జిబిషన్ టెండర్ మొత్తం రెండు కోట్ల 25 లక్షలు కాగా ఇప్పటివరకు కేవలం ఒక కోటి 46 లక్షల రూపాయలు మాత్రమే ఎగ్జిబిషన్ నిర్వాహకుల వద్ద నుండి వస్తువులు చేయబడ్డాయని మిగిలిన దాదాపు 79 లక్షల రూపాయలు బకాయిలపై మున్సిపల్ అధికారులు ఎటువంటి చర్య తీసుకోకపోవడం అనుచితమని ఆయన అభిప్రాయపడి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల సొమ్మును ఎగవేయడాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ తాను సహించబోనని స్పష్టం చేస్తూ మున్సిపల్ ఖజానాకు రావలసిన డబ్బులు పరుల జేబుల్లోకి వెళ్ళనివ్వనని, ఈ విషయంలో మున్సిపల్ కమిషనర్ వైఖరి పలు అనుమానాలకు తావిస్తోందని నియమాలను తుంగలో తొక్కి ఎగ్జిబిషన్ నిర్వాహకులకు మున్సిపల్ కమిషనర్ అనుకూలంగా వ్యవహరించారని ఆయన తీవ్ర విమర్శలు గుప్పించారు. పై రావలసిన దాదాపు 79 లక్షల రూపాయలతో ప్రొద్దుటూరు నందు పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టవచ్చునని నిధుల దుర్వినియోగం జరుగుతుంటే మున్సిపల్ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించటం సిగ్గుచేటు అన్నారు. ప్రొద్దుటూరు ప్రజల హక్కుల కోసం అవసరమైతే తాను రోడ్డు ఎక్కి అయినా అధికారులను నిలదీస్తానని హెచ్చరించారు. బకాయిలు వసూలు చేయటంలో జాప్యం నిర్లక్ష్యం వహించిన మున్సిపల్ కమిషనర్ పై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఇర్ఫాన్ భాష కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేశారు.

**గతంలోనే కమిషనర్‌ను హెచ్చరించిన ఇర్ఫాన్ బాషా**

గతంలో జరిగిన మునిసిపల్ కౌన్సిల్ సమావేశంలోనే దసరానవరాత్రుల సందర్భంగా జరగబోయే ఎగ్జిబిషన్ అనుమతులపై కాంగ్రెస్ ఇంచార్జ్ ఇర్ఫాన్ బాషా ముందస్తుగానే హెచ్చరించారు. ఎగ్జిబిషన్ నిర్వహణకు అనుమతులు ఇవ్వాలంటే పూర్తి మొత్తాన్ని చెల్లించిన వారికే ఇవ్వాలి. ప్రజా సొమ్ము దుర్వినియోగం జరగకుండా చూడాలి అని స్పష్టంగా కమిషనర్‌కు సూచించారు. అయితే ఆ సూచనలను అధికారులు పట్టించుకోకపోవడంతో, నేటి పరిస్థితికి బాధ్యత మునిసిపల్ కమిషనర్‌పైనే ఉందని ఆయన పేర్కొన్నారు. ఎగ్జిబిషన్ ముగియడానికి 3 రోజులు మాత్రమే మిగిలి ఉండగా, ఇప్పటికే చాలా స్టాళ్లు మూతపడిన పరిస్థితి ఉందని, అయినప్పటికీ ఇంకా డబ్బులు వసూలు చేయకపోవడం అనేది అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని తెలిపారు. ప్రజల సొమ్మును రక్షించడం కాంగ్రెస్ పార్టీ ధర్మం. బడుగు, బలహీన వర్గాలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది. ప్రజాధనం దుర్వినియోగం జరిగితే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించం అని ఇర్ఫాన్ బాషా స్పష్టం చేశారు.

# ప్రొద్దుటూరు నియోజక వర్గ మండల విద్యాశాఖ నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే





**నవంబర్ 5 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** ప్రొద్దుటూరు నియోజకవర్గం నందు గోపవరం పంచాయతీ పరిధిలోని హౌసింగ్ బోర్డు కాలనీ నందు మండల ప్రజాపరిషత్ కార్యాలయ ఆవరణంలో మండల విద్యాశాఖ నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య,మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి,రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల నాగరాజు, ఎంఈఓ లు సావిత్రమ్మ ,శోభారాణి,నాయకులు నంద్యాల ఆనంద్ భార్గవ్ రెడ్డి,వీయస్ ముక్తియార్,నంద్యాల హరినాథ్ రెడ్డి,ఇవి సుధాకర్ రెడ్డి,చల్లా రాజగోపాల్ యాదవ్, బచ్చల ప్రతాప్,మార్తల గురివి రెడ్డి,కౌన్సిలర్ జిలాన్, వెలవలి ప్రతాప్ రెడ్డి,బయ్యపు రెడ్డి నరసింహారెడ్డి,వెలవలి మౌలాలి,కాంట్రాక్టర్ తాటి శ్రీనివాసుల యాదవ్,గంగా సుధాకర్ యాదవ్,మండల విద్యా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# వరి పంటలో సస్యరక్షణ చర్యలు చేపట్టండి

పొలం పిలుస్తుంది కార్యక్రమంలో – ఎఓ అమర్నాథ్ రెడ్డి



**దువ్వూరు, నవంబర్ 05 ( ప్రజా జ్యోతి న్యూస్ )** పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా దువ్వూరు మండల పరిధిలోని సి.బయనపల్లె గ్రామంలో వరి పంటలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని రైతులకు సూచించడం జరిగిదని ఎఓ అమర్నాథ్ రెడ్డి తెలిపారు. ఖరీఫ్ సీజన్లో ప్రధాన పంటగా వరి పంట మండలంలో రైతులు సాగు చేసి ఉన్నారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులు వల్ల వరి పంటకు ఆకు ముడత పురుగు ఆశించి ఉన్నది. ఈ పురుగు నివారణ గాను తొలిదశలో లింగాకర్షణ బుట్టలు ఎకరాకు 6 నుంచి 8 ఏర్పాటు చేసుకొని పురుగును గుర్తించడం ఉధృతిని కనిపెట్టడం చేయవలెను. తర్వాత వరి పంటలో పసుపు జిగురు ఆటలు ఏర్పాటు చేసుకొని వలెను ప్రస్తుతము పైరు పైన పురుగు కనబడుతుంది .ఇమామెక్టింగ్ బెంజిఎట్ 1.6 గ్రాములు ఒక లీటర్ చొప్పున పైరు పైన పిచికారి చేయాలని.ప్రస్తుతం వరి పంట పొట్ట దశ నుంచి వెన్నుదశలో ఉన్నది.కావున రైతులందరూ ఎకరాకు25 కేజీలు చొప్పున పొటాష్ ఎరువు వాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మరియు వ్యవసాయ విస్తరణ అధికారి నగేష్ పాల్గొన్నారు.

# శాశ్వత రేషన్ డీలర్ గా మల్లంపాటి వంశీకృష్ణ .....



**వరికుంటపాడు నవంబర్ 5 (ప్రజా జ్యోతి ప్రతినిధి కె.సంతోష్)** వరికుంటపాడు మండలం తూర్పు రొంపిదొడ్ల గ్రామ రేషన్ డీలర్ గా మల్లంపాటి వంశీకృష్ణ ను ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ చేతుల మీదగా నియామక పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా శాసనసభ్యులు కాకర్ల సురేష్ మాట్లాడుతూ ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి రేషన్ సరుకులు ప్రతి ఒక్కరికి అందించాలని తెలిపారు. ఉన్నత అధికారుల ఆదేశాలకు అనుగుణంగా పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా యువ నాయకులు మారినేని రామకృష్ణ మాట్లాడుతూ శాసనసభ్యులు కాకర్ల సురేష్ సహకారంతో ఎన్నో ఏళ్ల నాటి రేషన్ షాప్ శాశ్వత నియామక పత్రం లబ్ధిదారునికి అందించడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఈ సమస్య పరిష్కారంలో నాకు సహాయ సహకారాలు అందించినటువంటి శాసనసభ్యులు కాకర్ల సురేష్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ముందుగా శాసనసభ్యులు కాకర్ల సురేష్ కు శాలువాతో ఘనంగా సత్కరించారు. భవిష్యత్తులో శాసనసభ్యులు సహకారంతో పశు వైద్యశాల కేంద్రం, బిఎస్ఎన్ఎల్ టవర్, అత్తలాగు చెరువు, ఎస్సీ కాలనీలో డ్రైనేజ్ సమస్య వంటి సమస్యలు పరిష్కరించడానికి ప్రతిపాదనలు ఉన్నత అధికారులకు పంపించడం జరిగిందని త్వరలోనే గ్రామంలో ఉన్న ప్రతి సమస్యలను పరిష్కారం చేస్తానని తెలిపారు. అలాగే నూతన రేషన్ డీలర్ మల్లంపాటి వంశీకృష్ణ మాట్లాడుతూ ప్రజా సమస్యలు తన సమస్యలుగా భావించి కార్యకర్తకు, ప్రజలకు అండగా ఉంటూ సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్న శాసనసభ్యులు కాకర్ల సురేష్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. నాకు ఇంత మంచి అవకాశం ఇచ్చినందుకు గ్రామంలో ఉన్న ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ రేషన్ సరుకులు అందిస్తానని తెలిపారు.

## ఘనంగా ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ఆళ్లగడ్డ నవంబర్ 05 ప్రజా జ్యోతి న్యూస్** ఆళ్లగడ్డ పట్టణంలోని అనంత డిగ్రీ కళాశాల లోని సమావేశపు హాల్లో బుధవారం ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆళ్లగడ్డ ఏపీడబ్ల్యూజేఎఫ్ అధ్యక్ష కార్యవర్గ సభ్యులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆళ్లగడ్డ శాఖ అధ్యక్షులు శ్రీనివాసరావు మాట్లాడుతూ ఏపీడబ్ల్యూజేఎఫ్ జర్నలిస్టు సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేస్తుంది అని అన్నారు. ప్రతి సంవత్సరం మా శాఖ ఆధ్వర్యంలో పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర సభ్యులు ముల్లా నిజాముద్దీన్, ట్రెజరర్ జర్నలిస్టు నాగరాజు, సభ్యులు సీనియర్ జర్నలిస్ట్ ప్రసాద్, సీనియర్ జర్నలిస్టు అక్షింతల శ్రీనివాసులు, మహమ్మద్ హుస్సేన్, దర్శన్ వల్లంకొండు, డిడి భాష సభ్యులు పాల్గొన్నారు.

## ప్రొద్దుటూరులో మాజీ ఎమ్మెల్యే రాచమల్లు దీక్ష ప్రారంభం





**నవంబర్ 5 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** ప్రొద్దుటూరు మునిసిపల్ ఎగ్జిబిషన్‌కు సంబంధించిన రూ.1 కోటి రూపాయల బకాయీ మొత్తాన్ని గుత్తేదారు ఎగవేసిన నేపథ్యంలో, ఆ మొత్తాన్ని మునిసిపల్ ఖజానాకు జమ చేసేంతవరకు నిరాహార దీక్షలను కొనసాగిస్తామని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ప్రకటించారు. ఈ నేపథ్యంలో బుధవారం ఉదయం మునిసిపల్ కార్యాలయం ఎదుట ఆయన రిలే నిరాహార దీక్షలను ప్రారంభించారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కొనసాగిన ఈ దీక్షలో రాచమల్లుతో పాటు వైఎస్సార్‌టీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు ఖాజాపీర్, 9వ వార్డు కౌన్సిలర్ సత్యం కూడా పాల్గొన్నారు. దీక్షా ప్రాంగణానికి నియోజకవర్గ ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరై పూలదండలు, షాలువాలతో రాచమల్లుకి మద్దతు తెలపడం జరిగింది.

## మాలమహానాడు ఆధ్వర్యంలో జమ్మలమడుగు ఆర్డీవోకి వినతి పత్రం



**నవంబర్ 5 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** జమ్మలమడుగు పట్టణంలో రాష్ట్ర మాల మహానాడు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం నుంచి ర్యాలీగా వెళ్లి రెవెన్యూ డివిజనల్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ కు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులపై వెంటనే దళితవాడలలో అవగాహన సదస్సులు నిర్వహించాలని ప్రతి ప్రభుత్వ కార్యాలయం నందు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ సెక్షన్లపై బోర్డులు ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామోజీ ఇమ్మానుయేల్ నేషనల్ ప్రెసిడెంట్, తాళ్లపాక వినోద్ కుమార్, వెంకటరమణ, మురళి ప్రసాద్, సంగటి పుల్లయ్య, సాగర్, యేసు రత్నం, శేఖర్, చక్రవర్తి మరికొందరు సంఘ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## రైల్వే అండర్ బ్రిడ్జి కింద చేరిన నీరు ప్రజల రాకపోకలకు ఇక్కట్లు



**నవంబర్ 5 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి, కడప స్టాఫ్ రిపోర్టర్** కమలాపురం మండలం సి.గోపులా పురం రైల్వే అండర్ బ్రిడ్జ్ కింద ఎక్కువ నీరు చేరడంతో వారం రోజులుగా విద్యార్థులు, ప్రజలకు తప్పని కష్టాలు. బ్రిడ్జిలో ఉన్న నీటిలో నిలబడుకుని నిరసన తెలుపుతున్న గ్రామస్తులు గ్రామ ప్రజలు ఎక్కడకు వెళ్లాలన్నా రెండు రైల్వే ట్రాక్‌లు దాటుకొని వెళ్లాల్సిన దుస్థితి. రైల్వే ట్రాక్‌లు దాటే సమయంలో ఏదైనా జరగరాని ప్రమాదం జరిగితే మా పరిస్థితి ఏంటని గ్రామస్థులు ఆవేదన చెందుతున్నారు. రైల్వే ట్రాక్ కింద ఉన్న నీటిని తొలగించి మాకు దారి సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు కోరుతున్నారు

# కార్తిక పౌర్ణమి సందర్భంగా భక్తాదులతో కిటికీటలాడిన శ్రీ సంకల్ప సిద్ధి శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవస్థానం





ఆలయ వ్యవస్థాపకులు తలారి శకుంతలమ్మ ఆలయ ధర్మకర్త తలారి తేజ అన్న ప్రసాద వితరణ

**గుంతకల్లు నవంబర్ 5 (ప్రజా జ్యోతి):** శ్రీ లక్ష్మీనారాయణ స్వామి నూతన రాతి దేవస్థా నం భక్తులు కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని భక్తులు ఉదయం దీపాలు వెలిగించి స్వామి వారిని దర్శించుకున్నా రు. ఉదయం 10 గంటలకు దేవస్థానం నందు సామూహిక రమా సహిత శ్రీ సత్యనారాయ ణ స్వామి వ్రతం ప్రారంభించా రు. ఈ వ్రతంలో భక్తాదులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంత రం తీర్థ ప్రసాదాలు స్వీకరించా రు. శ్రీ సత్యనారాయణ స్వామి అనుగ్రహానికి పాత్రులైనారు ప్రతినెల శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవస్థానం నందు పౌర్ణమి నందు సత్యనారాయ ణ స్వామి వ్రతం నిర్వహించబ డును భక్తాదులు ఈ వ్రతంలో పాల్గొని శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి అనుగ్రహానికి పాత్రులు కాగలరని మనవి ఆలయ వ్యవస్థాపకులు తెలిపారు. అనంతరం శ్రీ లక్ష్మీనారాయణ స్వామి నిత్య అన్న ప్రసాద వితరణ ఆలయ ధర్మకర్త తలారితేజ మాట్లాడుతూ నిత్య అన్న ప్రసాద వితరణ ఈరోజుకి 1004 వరోజు కార్తీకమాసం సందర్భంగా అన్నదానా ఆశ్రమంలో వంద లాదిమంది భక్తాదులు రుచిక రమైన అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. అన్నం పరబ్రహ్మ స్వరూపం అన్నం లేనిదే ఏ జీవి జీవించలేదు అన్నానికి ఎటు వంటి లోటు లేకుండా ఉండా లంటే ఆ అన్నపూర్ణేశ్వరి అనుగ్రహం తప్పకుండా ఉండాలి అన్నదానం కోటి గోవులతో సమానం భక్తాదు లు తమ వంతు విరాళాలు అందించి లక్ష్మీనారాయణ స్వామి అనుగ్రహానికి పాత్రులు కాగలరని అన్నారు. శ్రీ లక్ష్మీనారాయణ స్వామి నూతన రాతి దేవస్థానం నందు సాయంకాలం దేవస్థానం ప్రాంగ ణం చుట్టూ దీప కాంతులతో అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మీనారాయణ స్వామి సంకల్ప సిద్ధి దేవస్థానము అలంకరించారు. ఈ కార్యక్ర మంలో ఆలయ కమిటీ అన్న దాన సేవకులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వం యొక్క ప్రధాన లక్ష్యం





సొసైటీ అధ్యక్షుడు నామా.కొండబాబు

**తాళ్లపూడి, నవంబర్5,ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండలం తాడిపూడి మరియు తాళ్లపూడి లో రైతు సేవా కేంద్రం నందు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండల వ్యవసాయశాఖ అధికారి రుచిత, టీడీపీ సీనియర్ నాయకులు నామన పరమేశ్వరరావు తో కలిసి ప్రారంభించిన తాడిపూడి సొసైటీ అధ్యక్షులు నామా వెంకట సుబ్బారావు (కొండబాబు) ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ ప్రభుత్వం రైతులు పండించిన ధాన్యానికి మద్దతు ధర అందించడంతో పాటు వారికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకు సౌకర్యాలు కల్పించి కొనుగోలు చేసి 24 గంటల్లో రైతుల ఖాతాల్లో నేరుగా నగదు జమ చేస్తుందన్నారు. రైతులు దళారుల మాట నమ్మి మోసపోవద్దు అన్నారు. రైతులకు ఇష్టం వచ్చిన మిల్లుకు ధాన్యాన్ని తరలించుకోవచ్చునని అన్నారు. రైతులు ధాన్యంలో నిర్ణీత తేమ శాతం ఉండేలా చూసుకుని కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలన్నారు. రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వం యొక్క ప్రధాన లక్ష్యమని అన్నారు. ఏవో రుచిత మాట్లాడుతూ రైస్ మిల్లుల వద్ద రెవిన్యూ శాఖ నుండి ఒక అధికారి రైతులకు సమాచారం నిమిత్తం ఉంటారని, రైస్ మిల్లర్లు రైతులను ఇబ్బంది పెడితే ఆ అధికారిని సంప్రదిం చవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాడిపూడి సొసైటీ సెక్రెటరీ బొర్రా. రామచంద్రం సొసైటీ డైరెక్టర్లునామా. రంగనాయకులు, గొంతి రమేష్,తిరుమలశెట్టి సత్యనారాయణ, చింతపల్లి బుజ్జియ్య, నామా చిన్న రంగయ్య, తిరుమలశెట్టి. అయ్యప్ప, గుర్రాల పోసియ్య,యండపల్లి శేఖర్ ఉడత వీరేంద్ర, వీఆర్వో లీలావతి, (విఎఎ) గెద్దం ఆనంద కుమార్, ఈశ్వర్, గుండుబోగుల ప్రసాద్, మైగాపుల సంపతిరావు, కూన లక్ష్మణ రావు, కరిబండి నాగరాజు, సొసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# చేనేత వరద బాధితులకు ఆర్థిక సహాయం

. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి.

**కోవూరు నవంబర్ 5 ప్రజా జ్యోతి** మండల పరిధిలోని గుమ్మల దిబ్బ గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా చేనేత కార్మికుల ఇళ్లల్లోకి నీరు చేరి మగ్గాలు తడిచిపోయినందు వల్ల విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి చొరవ తీసుకుని ప్రభుత్వం ద్వారా ఈరోజు ప్రతి కుటుంబానికి 50 కేజీల బియ్యం, నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ మొంథ తుఫాన్ కారణంగా నియోజకవర్గ వ్యాప్తంగా ఇబ్బందిపడిన ప్రతి కుటుంబానికి ఆర్థిక సహాయం చేయడం జరిగిందని, వారికి నిత్యావసర సరుకులు గ్రామ నాయకులు అధికారులు అందరితో కలిసి వారికి పంపిణీ చేయడం జరిగిందని, అదేవిధంగా ఈరోజు చేనేత కార్మికులకు జరిగిన సమస్యను తెలుసుకొని ఈ గ్రామంలో వారికి ఆర్థిక సహాయం చేయడం జరిగిందని, పేద ప్రజలకు ఏ సమస్య వచ్చినా కూటమి ప్రభుత్వం ఆదుకుంటుందని, రాబోయే రోజుల్లో పేద ప్రజలకు మరింతగా అభివృద్ధి చేకూర్చే విధంగా నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ముందుకెళ్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా కోవూరు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు కొల్లారెడ్డి సుధాకర్ రెడ్డి, ఎంపీపీ తుమ్మలపెంట పార్వతి, గ్రామ సర్పంచి ఏకశిరి విజయ, స్థానిక నాయకులు అధికారులు పాల్గొన్నారు.



# ఒక ప్రాణం కాపాడి - కుటుంబాన్ని నిలబెట్టిన పోలీసులు

సెకండ్లలో ప్రాణం కాపాడారు - శభాష్ పోలీస్ అంటున్న ప్రజలు

జీవితం విలువైనదని చైతన్యం కల్పించిన - ఎస్సై పెద్ద ఓబన్న

**నవంబర్ 5 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** వల్లూరు మండల పరిధిలోని వల్లూరు గ్రామంలో చోటు చేసుకున్న సంఘటన ఒక ప్రాణాన్ని నిలబెట్టి పోలీసుల మానవతా వైఖరికి చక్కని నిదర్శనమైంది. గ్రామానికి చెందిన షేక్ రసూల్ (వయసు సుమారు 36) కుటుంబ సమస్యలతో మనోవేదనకు గురై, గంగాయపల్లి రైల్వే స్టేషన్ సమీపంలోని రైల్వే ట్రాక్‌పై పడుకుని ఆత్మహత్యకు యత్నించాడు. ఈ సమాచారం స్థానికులకు అందగానే, వెంటనే అది వల్లూరు పోలీస్ స్టేషన్ కు చేరింది, ఎస్సై పెద్ద ఓబన్న ఆదేశాల మేరకు పోలీసులు అంజి ప్రసాద్, సురేంద్ర తక్షణమే స్పందించి ఘటనాస్థలికి పరుగెత్తారు. రైలు రాకకు నిమిషాల వ్యవధిలో రసూల్‌ను ట్రాక్‌పై నుండి పైకి లేపి కాపాడారు. వారి వేగవంతమైన స్పందనతో ఒక మనిషి ప్రాణం నిలిచింది. కుటుంబ సభ్యులు ఫంక్షన్‌కు రాలేమని చెప్పడంతో మనస్థాపానికి గురైన రసూల్ ఈ కఠిన నిర్ణయం తీసుకున్నాడని పోలీసులు తెలిపారు. వెంటనే రసూల్‌ను పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చి కుటుంబ సభ్యులను పిలిపించి మాట్లాడించారు. ఎస్సై పెద్ద ఓబన్న ప్రస్తుతం కార్తీక పౌర్ణమి సందర్భంగా పుష్పగిరిలో బందోబస్తు బాధ్యతల్లో ఉన్నప్పటికీ, చరవాణి ద్వారా రసూల్‌తో మాట్లాడి మానసిక స్థైర్యం కల్పించారు. జీవితం చాలా విలువైనది, సమస్యలు వస్తే చర్చించుకోవాలి, వాటి నుండి తప్పించుకోవడం కాదు అని రసూల్‌కు, అతని కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించారు. అంతేకాక, ఎలాంటి కష్టాలు వచ్చినా వాటిని ఎదుర్కోవడానికి ధైర్యం అవసరమని, పోలీసులు ఎప్పుడూ ప్రజలతో ఉంటారన్నారు. ఆత్మహత్య అనేది ఎప్పటికీ పరిష్కారం కాదని ప్రజలకు సందేశమిచ్చారు. ఈ సంఘటనకు సంబంధించిన సమాచారం వ్యాప్తి చెందగానే, మండల ప్రజలు వల్లూరు పోలీసుల ధైర్యం, చాకచక్యం, మానవతా దృక్పథాన్ని ప్రశంసిస్తూ శభాష్ పోలీసులు అంటూ కొనియాడుతున్నారు. ఒక ప్రాణాన్ని కాపాడడమే కాదు, ఆ కుటుంబానికి కొత్త జీవం ఇచ్చిన వల్లూరు ఎస్సై పెద్ద ఓబన్న, పోలీసులు అంజి ప్రసాద్, సురేంద్ర ల మానవతా చర్యకు కృతజ్ఞతలు అంటున్న మండల ప్రజలు.



## కొత్తవి ఎలాగో ఇవ్వలేదు ఉన్నవి తొలగించే ప్రయత్నం చేస్తున్న కూటమి ప్రభుత్వం

- కడప ఎంపీ



**నవంబర్ 5 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** వైయస్ అవినాష్ రెడ్డి, కడప ఎంపీ పత్రికా సమావేశంలో మాట్లాడుతూ..నెల రోజులుగా మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఆందోళన జరుగుతోంది, ప్రజలు పెద్ద ఎత్తున ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తున్నారు అయినా ఈ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదు, పైగా పులివెందుల మెడికల్ కాలేజ్ లో ఉన్న అత్యాధునిక పరికరాలను తరలించేస్తున్నారు, వైయస్ జగన్ ముఖ్యమంత్రిగా మెడికల్ కాలేజీకి అత్యాధునిక పరికరాలు సమకూర్చారు, కూటమి ప్రభుత్వం మెడికల్ సీట్లు రాకుండా చేసింది..ఇప్పుడు పరికరాలు కూడా తరలించేస్తున్నారు, పులివెందుల ప్రాంతం అంటే ఎందుకింత కక్ష? ఈ ప్రాంత టీడీపీ నాయకులు దీనికి ఏమి సమాధానం చెప్తారు? ఇప్పటికైనా ప్రైవేటీకరణ, పరికరాల తరలింపు ఆపండి.

## కార్తీక పౌర్ణమి సందర్భంగా స్థానిక శివాలయంలో జ్వాలా తోరణం



**నవంబర్ 5 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** కార్తీక పౌర్ణమి మహోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం ప్రొద్దుటూరు శివాలయాలలో ఘనంగా జ్వాలాతోరణం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని అగస్త్యేశ్వరాలయం, రామలింగేశ్వర స్వామి వారి ఆలయం, రాజీవ్ సర్కిల్ లోని పురాతన శివాలయం, బొల్లవరం శివాలయం, అమృతేశ్వరాలయం లో ఆలయ మూల విరాట్టు లైన శివ పార్వతులకు, సుబ్రమణ్య, విఘ్నేశ్వర స్వామి వారికి విశేష గో క్షీర, పంచామృత అభిషేకాలు, పుష్పాలంకరణ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం జ్వాలాతోరణం కార్యక్రమం నిర్వహించారు. పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కాగా మహిళలు విశేషంగా కార్తీక దీపాలు సమర్పించారు.

## ఆనలుగురు సేవా సమితి ఆర్థిక సాయం



**గుంతకల్లు నవంబర్ 5 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని ధర్మవరం గేట్లో నివాసం ఉంటున్నటు వంటి కందూరి అవినాష్ ( బుజ్జి ) (రీల్స్ ఆఫ్ గుంతకల్లు) తల్లి అనారోగ్యం తో హైదరాబాదులో చికిత్స పొంది తిరిగి ఇంటికి వచ్చిన విషయం తెలుసుకొని వారి చికిత్స నిమిత్తం వారి ఖర్చుల కు ఆ నలుగురు సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మంజు ల వెంకటేష్ ఆధ్వర్యంలో ఆ నలుగురు సేవా సమితి తరపు న ఆర్థిక సాయంగా వారి కుటుంబానికి చెక్కును అందజే యడం జరిగింది. ఈ సందర్భం గా మంజుల వెంకటేశ్ మాట్లా డుతూ ఆ నలుగురు సేవా సమితి ఎప్పుడు ఆపదలో ఉన్న వారికి అండగా ఉంటుం దని మనం కూడా మన చుట్టుపక్కల జరుగుతున్నటు వంటి సంఘటనలకు సాటి మానవత్వంతో మన వంతు సహాయంగా నిలిస్తే ఆపదలో ఉన్న కుటుంబానికి ఎంతో ధైర్యంగా ఉంటుందని అవకా శం ఉన్నంత వారు ఇంక ఎవరై నా ముందుకొచ్చి అవినాష్ కుటుంబానికి సహాయం అందించగలరని ఆ కుటుంబానికి మనమందరం అండగా ఉందాం అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మొండ్ల కేశవ,సభ్యులు లింగేశ్వర్,సాయి,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## పత్తికొండలో ఘనంగా ఏపీ డబ్ల్యూ జెఎఫ్ ఆవిర్భావ దినోత్సవం...



**ప్రజా జ్యోతి పత్తికొండ** నియోజవర్గమైన పత్తికొండలో ఏపీ డబ్ల్యూ జే ఎఫ్ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. శారద వృద్ధాశ్రమంలో వృద్ధులకు పళ్ళను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఏపీ డబ్ల్యూ జెఎఫ్ రాష్ట్ర నాయకులు నాగలింగన్న, రామాంజనేయులు యాదవ్ మాట్లాడుతూ ఏపీ డబ్ల్యూ జెఎఫ్ నిరంతరము జర్నలిస్టుల కోసం పనిచేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వము జర్నలిస్టులకు ఇవ్వాల్సిన అక్రిడేషన్ ఇవ్వడంలో కాలయాపన చేస్తుందన్నారు. ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించిన ప్రభుత్వం జర్నలిస్టుల విషయంలో అక్రిడేషన్ ఇవ్వకపోవడం విచారకరమన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి తక్షణమే అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ ఇవ్వాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏపి డబ్ల్యూజేఎఫ్ నియోజకవర్గం అధ్యక్షులు చిన్నారెడ్డి, కార్యదర్శి రాముడు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## 4వ వార్డులో కోటి సంతకాల సేకరణ



**గుంతకల్లు నవంబర్ 5 (ప్రజా జ్యోతి):** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు అదేవిధంగా గుంతకల్లు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి సూచనలు మేరకు 4వార్డ్ ఇన్చార్జి జింకల రామాంజి నేయులు ఆధ్వర్యం లో మేరకు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా 4వ వార్డు ప్రజలతో ఇంటింటి సంతకాల సేకరణ చేయించ డం జరిగింది. ఈ కార్యక్రమంలో 4వ వార్డు కాన్సిలర్ జింకల సుజాతా,పట్టణ ఉపాధ్యక్షుడు నవీన్ వార్డు వైకాపా నాయకులు,కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

# చెన్నూరు పట్టణంలో పోలీసుల మాబ్ ఆపరేషన్- మాక్ డ్రిల్ నిర్వహణ







ప్రజాశాంతికి భంగం కలిగించే అల్లరి మూకలను చెదరగొట్టటానికి, పరిస్థితులు ఏవైనా.. ఎలాంటి సవాళ్లు ఎదురైనా ఎదుర్కొనేందుకు పోలీస్ శాఖ ఉందని తెలియజేయడమే మాబ్ ఆపరేషన్- మాక్ డ్రిల్ యొక్క ముఖ్య ఉద్దేశం.

ప్రజలు శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖకు సహకరించాలి.

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

-జిల్లా అడిషనల్ ఎస్.పి(అడ్మిన్) కె.ప్రకాష్ బాబు

**నవంబర్ ఐదు డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ ఆదేశాల మేరకు జిల్లా అడిషనల్ ఎస్.పి(అడ్మిన్) కె.ప్రకాష్ బాబు అలాగే అడిషనల్ ఎస్.పి బి. రమణయ్య ఆధ్వర్యంలో బుధవారం చెన్నూరు పట్టణంలో పాత బస్టాండ్ వద్ద సివిల్, ఏఆర్ పోలీసులు మాబ్ ఆపరేషన్‌బీ మాక్ డ్రిల్ నిర్వహించారు. విధ్వంసానికి పాల్పడుతున్న సందర్భాల్లో సమయస్ఫూర్తితో వ్యవహరిస్తూ, జన సమూహాలను నియంత్రించి శాంతిభద్రతలను ఎలా నియంత్రించాలన్న వాటిపై "మాబ్ ఆపరేషన్" మాక్ డ్రిల్ యొక్క ముఖ్య ఉద్దేశాన్ని సిబ్బంది వివరించారు. జిల్లాలో ఎక్కడైనా శాంతి భద్రతల సమస్య ఉత్పన్నం అయినప్పుడు, ఏవైనా అవాంఛనీయ సంఘటనలు, హింసాత్మక ఘటనలు చోటు చేసుకున్న సమయంలో అల్లరి మూకలను ఏ విధంగా చెదరగొట్టాలో తెలియజేస్తూ జిల్లా పోలీసులు మాబ్ ఆపరేషన్- మాక్ డ్రిల్ ను విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అడిషనల్ ఎస్.పి(అడ్మిన్)కె.ప్రకాష్ బాబు మాట్లాడుతూ ఎలాంటి పరిస్థితులు, సవాళ్లు ఎదురైనా వాటిని అధిగమించడానికి పోలీసులు సమాయత్తమై ఉన్నారనే సందేశాన్ని ప్రజలకు ఈ మాక్ డ్రిల్ ద్వారా ఇస్తున్నామన్నారు. ఎవరైనా చట్టాన్ని అతిక్రమించి హింసాత్మక చర్యలకు పాల్పడితే అలాంటి వారిపై పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో ప్రజలకు తెలియజేసేందుకు మాక్ డ్రిల్ చేయడం జరిగిందన్నారు. ముందుగా ఓ వైపు ప్లకార్డులు చేతపట్టిన ఆందోళనకారులు, అల్లరి మూకలు మరోవైపు వారిని ఎదుర్కొనేందుకు సిద్ధమైన పోలీసులు జన సమూహాలను కంట్రోల్ చేయుటకు మొదటగా హెచ్చరికలు వినకపోతే పై అధికారుల అనుమతితో భాష్ప వాయువు ప్రయోగించుట, ఆ తర్వాత లాఠీ చార్జ్ చేపట్టుట, ప్లాస్టిక్ పెల్లెట్స్ ఫైరింగ్ చేయుట. అప్పటికి పరిస్థితి అదుపులోకి రాక పోతే ఫైరింగ్ చేయుట వంటివి డెమో ద్వారా ప్రదర్శించారు. ఎవరైనా చట్టాన్ని అతిక్రమిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా అడిషనల్ ఎస్.పి(అడ్మిన్) కె.ప్రకాష్ బాబు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కడప డీఎస్పీ ఎ.వెంకటేశ్వర్లు, చెన్నూరు పి.ఎస్ సి.ఐ కృష్ణారెడ్డి , ఆర్.ఐ లు సోమశేఖర్ నాయక్, టైటాస్, శ్రీశైలరెడ్డి మరియు ఆర్ఎస్ఐలు, స్థానిక పోలీసు సిబ్బంది, స్పెషల్ పార్టీ పోలీసులు పాల్గొన్నారు.

# పొలం పిలుస్తోంది కార్యక్రమంలో రైతులు పంటలపై ఎప్పటికప్పుడు తగు సూచనలు తీసుకోవాలి

**ఎమ్మిగనూరు మరియు సర్దార్ పురం (వెంకటాపురం)** పొలం పిలుస్తోంది కార్యక్రమం వ్యవసాయ అధికారి ఎం శివశంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు భూమాత రక్షణ కమిటీ గురించి వివరించడమైనది ఇందులో ముఖ్యంగా రైతులు విచక్షణారహితంగా ఎరువులు వాడటం, విచక్షణ రహితంగా పురుగుమందులు వాడడం దీనివల్ల భూమి మరియు వాతావరణం కాలుష్యం అవ్వడమే కాకుండా దిగుబడి చాలా వరకు తగ్గిపోతుంది. అలాగే విలేజ్ కమిటీలో ఎవరెవరు సభ్యులు ఉంటారు. వాటి గురించి వివరించి ఇక్కడ గ్రూపులు కూడా ఏర్పాటు చేయడం జరిగింది, ప్రతి గ్రామంలో భూమాత రక్షణ కమిటీని ఏర్పాటు చేయడం జరుగుతుంది మరియు రబీలో వేసి వ్యవసాయ పంటలకు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఇందులో భాగంగా ఖరీఫ్ లో వేసిన ప్రతి పంటకు కేంద్ర ప్రభుత్వం వారు సిసిఐ మద్దతు ధరతో రూ.8100/-కొనుగోలు చేస్తున్నారు కావున రైతులందరూ ముందుగా మీ రైతు సేవ కేంద్రాలలోకి వెళ్లి సీఎం ఆప్ లో రిజిస్ట్రేషన్ చేయించుకున్న తర్వాత కపాస్ యాప్ లో మీరు కావలసిన తేదీని మరియు జిన్నింగ్ మిల్లును సెలెక్ట్ చేసుకుని కంప్లీట్ చేసుకుంటే మీరు సెలెక్ట్ చేసిన తేదీకి స్లాట్ బుకింగ్ అవుతుంది మరియు రైతు మొబైల్ కి మెసేజ్ వస్తుంది, కావున రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఏఈవోలు నరసింహ,వినోద్ గ్రామ సభ్యులు మరియు రైతులు




ఎంపీఈవో వెంకటేష్ పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాలలో స్కిల్ కాంపిటీషన్లు నిర్వహణ..

**రుద్రవరం నవంబర్ 05 ప్రజా జ్యోతి న్యూస్** .. ప్రిన్సిపల్ సంగెపు నాగేశ్వర రావు. రుద్రవరం ఆదర్శ పాఠశాలలో విద్యార్థుల ప్రతిభను వెలికితీసే లక్ష్యంతో స్కూల్ స్థాయి స్కిల్ కాంపిటీషన్లు నవంబర్ 3వ తేదీన నిర్వహించినట్లు ప్రిన్సిపల్ సంగెపు నాగేశ్వరరావు తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ అగ్రికల్చర్ ట్రైనర్ జ్యోతి ప్రియా , ఐటి ట్రైనర్ శ్రీ హరి ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు వ్యవసాయం, ఐటి, హస్తకళలు, ప్రాజెక్టు నమూనాలు వంటి విభాగాలలో పాల్గొని తమ నైపుణ్యాలను అద్భుతంగా ప్రదర్శించారు. అగ్రికల్చర్ విభాగంలో విద్యార్థులు సేంద్రియ వ్యవసాయం, నేల ఆరోగ్యం, నీటి సంరక్షణ, ఆధునిక వ్యవసాయ పద్ధతులు వంటి అంశాలపై ప్రాజెక్టులు రూపొందించారన్నారు. ఎంపికైన ఉత్తమ ప్రాజెక్టులు నవంబర్ 7వ తేదీన జిల్లా స్థాయిలో ప్రదర్శించబడనున్నాయి. ఈ పోటీల ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆవిష్కరణాత్మక ఆలోచన, మరియు ప్రాయోగిక నైపుణ్యాలు పెంపొందించబడినట్లు ఉపాధ్యాయులు అభిప్రాయపడ్డారు. పోటీల విజయవంతమైన నిర్వహణకు సహకరించిన అగ్రికల్చర్ ట్రైనర్, ఐటి ట్రైనర్, రజినీ దేవి, ఉపాధ్యాయ బృందానికి ధన్యవాదాలు తెలిపారు. విజేతలకు బహుమతులు మరియు సర్టిఫికెట్లు ఉపాధ్యాయ బృందం ద్వారా అందజేయడం జరిగింది. ఇలాంటి స్కిల్ కాంపిటీషన్లు విద్యార్థులలో కొత్త ఆలోచనలు, నైపుణ్యాలు పెంపొందించి, భవిష్యత్తులో స్వయం ఆధారితంగా ఎదగడానికి



దోహదపడతాయి. జిల్లా స్థాయిలో కూడా విద్యార్థులు రాణిస్తారని నమ్మకం ఉంది" అని పేర్కొన్నారు.

# తుఫాన్ బాధితులకు 24 గంటల్లో పరిహారం పంపిణీ చేయాలి కలెక్టర్ ఆదేశాలు

**బాపట్ల నవంబర్ 5 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** మొంథా తుపానులో నష్టపోయిన కుటుంబాలకు ప్రభుత్వం ప్రకటించిన సహాయాన్ని 24 గంటల్లో పంపిణీ పూర్తి చేయాలని బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ ఆదేశించారు. కలెక్టరేట్‌లో జిల్లా, డివిజన్, మండల అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు.పునరావాస కేంద్రాలలో ఉన్న 9,956 మంది బాధితులకు నగదు, నిత్యావసర సరుకులు ఇవ్వాలని ఆదేశించారు. ప్రభుత్వం ప్రకటించినట్లుగా 13,074 మంది మత్స్యకారులు, 8,260 మంది చేనేత కార్మికులకు కూడా పరిహారం జమ చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. రైస్ కార్డుల పంపిణీని కూడా త్వరితగతిన పూర్తిచేయాలని తెలియజేశారు.జిల్లాలో 18,486 మందికి చెందిన పొలాలపై సర్వే జరిగి, 36,818 ఎకరాల్లో పంట నష్టం గుర్తించగా, 12,888 ఎకరాల నష్టం అధికారికంగా ధృవీకరించారని కలెక్టర్ తెలిపారు. పొగాకు పంటలు నీటిలో మునిగిన విషయాన్ని ప్రత్యేకంగా నమోదు చేయాలని సూచించారు.సమావేశంలో జేసీ భావన విశిష్ట, ఏడి వ్యవసాయం అన్నపూర్ణ, డీఎస్ఓ జమీర్ బాషా, మార్కెటింగ్ అధికారి రమేష్ బాబు, మర్క్‌ఫెడ్ జీఎం కరుణశ్రీ, తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ కామాక్షి సమేత రామలింగేశ్వర స్వామి కార్తీక పౌర్ణమి ప్రత్యేక పూజలు...



**విడవలూరు నవంబర్ 5( ప్రజా జ్యోతి ప్రతినిధి,రవి)** మండలం లోని రామతీర్థం గ్రామంలో వెలసి ఉన్న శ్రీ కామాక్షి సమేత రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు అన్నదానం ఉభయ కర్తలుగా కోసూరు శ్రీహరి, కార్తయిని, విష్ణువర్ధన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ అత్తిరాల సురేష్ కృష్ణ మాట్లాడుతూ శ్రీ కామాక్షి సమేత రామలింగేశ్వర స్వామి దేవస్థానం ఆలయం దేవస్థానంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సూచనల మేరకు ప్రత్యేక పూజలు అభిషేకాలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా పాలకమండలి సదుపాయాలు చూస్తున్నామని బీచ్ దగ్గర పోలీస్ సిబ్బంది ఎటువంటి ప్రమాదాలు జరగకుండా చూసుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు అర్చకులు శ్రీకాంత్ శర్మ, పో న్నాడి చంద్రశేఖర్, సుబ్రహ్మణ్యం, శేఖర్, సుకుమార్, వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

## ఇంటింటా స్వదేశీ ఉద్యమ కార్యక్రమం



**ఆళ్లగడ్డ నవంబర్ 05 ప్రజా జ్యోతి న్యూస్** ఆళ్లగడ్డ పట్టణంలో బీజేపీ పార్టీ నేతలు బుధవారం ఇంటింటా స్వదేశీ ఉద్యమం కార్యక్రమాన్ని చేపట్టారు. ఆళ్లగడ్డ పట్టణంలో తాలూకా బీజేపీ కోఆర్డినేటర్ బోరెడ్డి లక్ష్మిరెడ్డి ఆధ్వర్యంలో స్థానిక టీబీ రోడ్డులోని హోల్ సేల్ దుకాణ దారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదేశాల మేరకు ప్రతి ఇంటా స్వదేశీ ఇంటింటా స్వదేశీ అనే కార్యక్రమం చేపట్టడం జరిగింది ఆపరేషన్ సింధు భారత సైన్యం సరిహద్దులను దాటి స్వదేశీ పరిజ్ఞానంతో దేశాన్ని కాపాడడమే కాకుండా శత్రువులను కోలుకోవాలని విధంగా దెబ్బతీసింది ఇప్పుడు సరిహద్దుల లోపల మనందరం కలిసి స్వదేశీ మంత్రంతో భారత ఆర్థిక వ్యవస్థని పటిష్ట పరిచి దేశాన్ని బలమైన ఆర్థిక శక్తిగా నిర్మాణం చేయాలని కావున భారత ప్రజలందరూ స్వదేశీ వస్తువులను ప్రోత్సహించాలని కోరారు కార్యక్రమంలో ఆళ్లగడ్డ పట్టణ బిజెపి నాయకులు లాయర్ మధు,రుద్రయ్య ,విశ్వేశ్వర్ రెడ్డి ,ఓబులేసు ,నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## తుమ్మగుంట అయ్యప్ప గుడి లో కార్తీక పౌర్ణమి సందర్భంగా పడిపూజ



**విడవలూరు నవంబర్ 5 ప్రజా జ్యోతి** మండలంలోని తుమ్మగుంట గ్రామం అయ్యప్ప స్వామి గుడి దేవస్థానంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు,ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు వందలాదిమంది భక్తులు పాల్గొన్నారు. భజన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో వివో మోహన్ కుమార్, అర్చకులు మాట్లాడుతూ అయ్యప్ప గుడి దేవస్థానంలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఎంపీ వేంరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే ప్రత్యేక పూజలు నిర్వహించి, పడిపూజ, అలాగే భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూసుకుంటామని అన్నారు. భక్తులందరూ స్వామిని దర్శించుకుని అందరికీ కృపా కటాక్షాలు కలగాలని కోరారు.

## బొడ్డు రామసుధ ఉత్తర క్రియలలో పాల్గొన్న ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్..



**నెల్లూరు అక్టోబర్ 5(ప్రజా జ్యోతి న్యూస్)** నెల్లూరు నగరంలోని 4వ మైలు సెంటర్ ప్రాంతంలో మొదటి వీధిలో జరిగిన దుత్తలూరు మాజీ ఎంపీపీ శ్రీకుర్తి రవీంద్ర గారి అక్క, బొడ్డు రామసుధ గారి ఉత్తర క్రియల కార్యక్రమంలో ఉదయగిరి శాసనసభ్యులు శ్రీ కాకర్ల సురేష్ గారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన బొడ్డు రామసుధ గారి చిత్ర పటమునకు పుష్పాంజలి ఘటించి, ఆమెకు నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి దుఃఖాన్ని పంచుకున్నారు. కుటుంబానికి ధైర్యం చెబుతూ, ఈ కష్టసమయంలో దేవుడు వారికి శక్తిని, ఆత్మస్థైర్యాన్ని ప్రసాదించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించి, ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు.

## ఆటో డ్రైవర్ల కి రోడ్డు ప్రమాదాల పైన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించిన

జొన్నగిరి ఎస్సై ఎన్, సి మల్లికార్జున



**ప్రజా జ్యోతి తుగ్గలి** తుగ్గలి మండలం జొన్నగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ఆటో డ్రైవర్లకు ఎస్సై ఎన్ ,సీ ,మల్లికార్జున రోడ్డు నియమాలపై బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు మితిమీరిన వేగంతో పరిమితికి మించి ప్రయాణికులతో వాహనాలు నడపొద్దని సూచించారు ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడితే ఎంతటి వారినైనా విడిచి పెట్టేది లేదని హెచ్చరించారు. మద్యం తాగి వాహనాలు నడపరాదని సరైన పత్రాలు కలిగి ఉండాలని డిఫెన్సివ్ డ్రైవింగ్ పైన అవగాహన కలిగి ఉండాలని స్కూల్ పిల్లలను మరియు కూలీలను ఎక్కువ మందిని ఎక్కించుకోరాదని స్పీడు తక్కువగా వెళ్లాలని జొన్నగిరి ఎస్సై ఎన్ ,సి ,మల్లికార్జున హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లతోపాటు జొన్నగిరి పోలీసులు రంగస్వామి,జయన్న, మరియు గ్రామ ఆటో యూనియన్ ప్రెసిడెంట్ జయ రామ్, హోటల్ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు,

# ప్రొద్దుటూరు పట్టణం లో క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న 6 మంది సభ్యుల ముఠా అరెస్ట్

రూ. 6,28,000-00 నగదు, 8 సెల్ ఫోన్ లు, 4 బ్యాంక్ పాస్ బుక్కులు స్వాధీనం

ఆన్లైన్ వెబ్సైట్ ద్వారా నిర్వహిస్తున్న బెట్టింగ్ ముఠా గుట్టు రట్టు



**నవంబర్ 5 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** పదుల సంఖ్యలో కరెంట్ బ్యాంక్ అకౌంట్లు ఓపెన్ చేయిస్తూ బెట్టింగ్ వెబ్సైట్ కు లింక్ చేసి, క్రికెట్ బెట్టింగ్ ద్వారా వ్యవస్థీకృత ఆర్థిక నేరాలకు పాల్పడుతున్న ముఠా. అందరి పైనా నాన్ బెయిలబుల్ కేసులు. ఒక సారి వ్యవస్థీకృత నేరము నమోదైతే యువకుల బంగారు భవిష్యత్తు అంధకారమే. అసాంఘీక కార్యకలాపాలకు సంబంధించిన ప్రతి వెబ్సైట్ , ఆన్లైన్ గేమింగ్ అప్లికేషన్స్ పై గట్టి నిఘా. క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న వెబ్ సైట్లను బ్లాక్ చేయించుటకు రాష్ట్ర డీజీపీ కి ప్రతిపాదనలు. బెట్టింగ్ నిర్వాహకులు ఎంతటి వారైనా మా నిఘా నుండి తప్పించుకోలేరు జిల్లా ఎస్పీ షెల్కె నచికేత్ విశ్వనాథ్, ఐ.పీ.ఎస్. ప్రొద్దుటూరు పట్టణం యందు క్రికెట్ బెట్టింగ్ ముఠా కార్యకలాపాల గురించి డి.ఎస్.పి పి భావన అలాగే ఇన్స్పెక్టర్ ల ఆధ్వర్యం లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడమైనది. ఈ క్రమములో 3-11-2025 వ తేదీన చాపాడు మండలం చిన్న గురవలూరు గ్రామానికి చెందిన పెదమల్ల జగన్ అనునతను, తన ద్వారా బెంగుళూరు కేంద్రముగా క్రికెట్ బెట్టింగ్నిర్వహిస్తున్న ముఠా వాళ్ళు ఆన్లైన్ ట్రేడింగ్ కొరకు తమకు కరెంట్ అకౌంట్లు కావాలని చెప్పి తన ద్వారా వివిధ బ్యాంక్ లలో కరెంట్ అకౌంట్లు ఓపెన్ చేయించి తద్వారా బెట్టింగ్ నిర్వహిస్తూ వుండి, అవి ఫ్రీజ్ కాగా మరిన్ని అకౌంట్లు కావాలని అడుగగా అందుకు ఫిర్యాది సహకరించనందున అతని పై దాడి చేసి అతని ఎ టి ఎం కార్డు లాక్కొనగా ప్రొద్దుటూర్ 2 టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసి విచారణ చేపట్టడమైనది. విచారణలో బెంగుళూరులో పి.జి. నడుపుతున్న, ప్రొద్దుటూర్ మండలం లింగాపురం గ్రామానికి చెందిన వీర శంకర్, చంద్ర అనువారు రాయల్బుక్365.కో.ఇన్ అను వెబ్ సైట్ ద్వారా క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తూ, సదరు వెబ్ సైట్ ద్వారా బెట్టింగ్ లావా దేవీలకొరకు బ్యాంక్ అకౌంట్లు అవసరం అయినందున, పై వీర శంకర్, చంద్ర అనువారు తాము నిర్వహిస్తున్న అక్రమ బెట్టింగ్ వ్యవహారాన్ని తమకు తెలిసిన, ఇపుడు పట్టుపడిన చెన్న కృష్ణ, నరేంద్ర, మేరువ హరి, సుధీర్ కుమార్ రెడ్డి, కృష్ణా రెడ్డి, రవి తేజ అనువారి ద్వారా బ్యాంక్ అకౌంట్లు ఓపెన్ చేయించుకొని వారికి కమిషన్లు ఇస్తూ వారి ద్వారా విస్తృతముగా ఆన్లైన్ బెట్టింగ్ నిర్వహిస్తున్నట్లు తెలినది. ఈ క్రమములోన పై వ్యక్తులు మొత్తం 16 బ్యాంక్ అకౌంట్ల ద్వారా పై క్రికెట్ బెట్టింగ్ కు చెందిన అక్రమ లావాదేవీలు చేసినట్లు తేలినది, సదరు అన్ని బ్యాంకిలకు అకౌంట్లు లావాదేవీలు పొందుపరచమని సంబంధిత బ్యాంక్ వారిని కోరడమైనది. ప్రస్తుతానికి బ్యాంక్ల ద్వారా తెలిసిన సమాచారం మేరకు పై బెట్టింగ్ కు సంబంధించిన రూ. 8.7 లక్షల రూపాయలు ఫ్రీజ్ అయివున్నాయి. ఇలా అనుమానాస్పద లావా దేవిలు జరిపిన అన్నీ అకౌంట్లను ఫ్రీజ్ చేయమని ఆయా బ్యాంకులను కోరడమైనది. పై ముఠా గురించి కచ్చితమైన సమాచారం రాగా ఈ దినం అనగా 5-11-2025 ఉదయం పై కేసులోని 6 మంది ముద్దాయిలను ప్రొద్దుటూరు లో అరెస్టు చేసి వారి వద్ద నుండి 8 సెల్ ఫోన్లు అక్రమ లావా దేవిలకు వాడిన 4 బ్యాంక్ పాస్ బుక్కులు, ఇటీవల జరిగిన ఇండియా-ఆస్ట్రేలియా, మహిళల ప్రపంచకప్ ఫైనల్ మ్యాచ్ ల సంధార్భముగా నిర్వహించిన బెట్టింగ్ కు సంబంధించిన రూ 6.28లక్షల రూపాయల నగదు స్వాధీనము చేసుకొనడమైనది. పై క్రికెట్ బెట్టింగ్ ముఠాల కార్యకలాపాలను గుర్తించి వారిని పట్టుకొని చట్టం ముందు నిలబెట్టుటలో ప్రతిభ కనపర్చిన ప్రొద్దుటూర్ డి.ఎస్.పి పి భావన, 2టౌన్ సీఐ సదా శివయ్య, ప్రొద్దుటూర్ రూరల్ ఇన్స్పెక్టర్ ఎమ్ నాగ భూషణ్, ఎస్. ఐ లు, జె ధనుంజయుడు, కె. రాఘవేంద్ర రెడ్డి అలాగే వారికి సహకరించిన వారి సిబ్బందిని ప్రత్యేకముగా అభినందించి వారికి తగు రివార్డుల కొరకు సిఫార్సు చేయడం జరుగుతుంది. అరెస్టు కాబడిన వ్యక్తుల వివరాలు. 1. ఆర్ల చెన్న కృష్ణ లింగా పురం గ్రామము, ప్రొద్దుటూర్ మండలం 2. దగదారి నరేంద్ర, వై.ఎమ్.ఆర్ కాలనీ ప్రొద్దుటూర్ 3. మేరువ హరి, ఈశ్వర్ రెడ్డి నగర్, ప్రొద్దుటూర్ 4. ఇల్లూరి సుధీర్ కుమార్ రెడ్డి, నెహ్రూ రోడ్ ప్రొద్దుటూర్ 5. పళ్లపోతుల కృష్ణా రెడ్డి, మోడమ్ పల్లె, ప్రొద్దుటూర్ 6. సత్నా రవితేజ, దొరసానిపల్లి, ప్రొద్దుటూర్ మండలం. ముఖ్య నిర్వాహకులైన పరారీలో వున్న వీర శంకర్, చంద్ర లను అరెస్టు చేయుటకు ప్రత్యేక బృందం ఏర్పాటు చేయడమైనది.

## ఘనంగా 1200 వ సంవత్సరానికి సంబంధించిన కొత్తపేట రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక పౌర్ణమి పూజలు...



**దుత్తలూరు నవంబరు 05 (ప్రజా జ్యోతి న్యూస్)** నెల్లూరు జిల్లా దుత్తలూరు మండలం కొత్తపేట గ్రామంలో 1200 వ సంవత్సరానికి చెందిన రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక పౌర్ణమి వేడుకలను ప్రజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకు న్నారు. రోజు ఉదయం, సాయంత్రం వేళల్లో దీపారాధనలతో ఆలయాల్లో పూజలు నిర్వహిస్తు వస్తున్నారు. భక్తులు వేకువజామునే కార్తీక స్నానాలు ఆచరించి అక్కడికి వెళ్లి కాగడ హారతి, దీపారాధన పూజల్లో పాల్గొంటుండడంతో ఆలయాల్లో కార్తీక శోభ సంతరించుకుంది. కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని స్థానిక కొత్తపేట శివాలయంల్లో కార్తీక మాస పూజలతో దీపారాధన ఉత్సవాలు కొనసాగాయి. అదేవిధంగా, సంధ్య రాత్రివేళల్లో మహిళలు భక్తిశ్రద్ధలతో చేపట్టారు. దీపారాధన వెలిగించి తమ ఇంటి దేవతకు పూజలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో నోములు నిర్వహించు కున్నారు. అదేవిధంగా, పలు ఆలయాలు, మండలంలోని ఆయా గ్రామాల్లో కార్తీక దీపోత్సవం. కార్యక్రమని మహిళలు, యువకులు, నాయకులు పాల్గొన్నారు. దుత్తలూరు మండలంలోని పలు దేవాలయాల వద్ద భక్తులు కార్తీక జ్యోతులను వెలిగించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ దేవస్థానం చాలా మహిమలు కలిగిన దేవస్థానం అని తెలియజేశారు ఈ దేవస్థానాన్ని ప్రభుత్వం గుర్తించి అభివృద్ధి చేస్తే బాగుంటుందని తెలియజేశారు.

# ఉల్లెడ ఉమామహేశ్వర స్వామి ఆలయంలో కార్తీక పౌర్ణమి వేడుకలు.



**రుద్రవరం నవంబర్ 05 ప్రజ్ఞ జ్యోతి న్యూస్** నల్లమల అటవీ ప్రాంతంలో వెలసిన ఉల్లెడ మల్లేశ్వర స్వామి ఆలయంలో కార్తీక పౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. గురువారం చుట్టూ ఏపుగా దట్టమైన చెట్లతో ప్రకృతి అందాల మధ్య స్వయంభుగా వెలసిన శ్రీ ఉల్లెడ ఉమామహేశ్వర స్వామి క్షేత్రంలో కార్తీక పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూజారి శ్రీరంగాపురం శంకర్ మాట్లాడుతూకార్తీక మాసం ప్రారంభం నుండి కార్తీక మాసం ముగిసే వరకు ఉల్లడ మహేశ్వర స్వామి క్షేత్రంలో మండలంలోని 40 గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు క్షేత్రానికి వచ్చి విశేష పూజలు నిర్వహిస్తారని క్షేత్రం అంతా శివనామస్మరణతో భక్తులు పూజలు చేశారన్నారు. భక్తుల కోరికలు తీర్చే దేవుడని వర్షానికి సైతం లెక్కచేయకుండా వచ్చి స్వయంభుగా ఉల్లడక్షేత్రంలో వెలసినటువంటి శివలింగం, నాగపడికలు, లక్ష్మీనరసింహస్వామి, కనకదుర్గమ్మ తల్లి, మరియు విష్ణు అవతారాలు కొలువైన క్షేత్రాన్ని దర్శించుకోవడానికి భక్తులు తండోపతండాలుగా వచ్చి మ్రొక్కులు మొక్కి మొక్కుబడిగా తమ తలనీలాలను సమర్పించుకుంటారని ఆయన అన్నారు. ముఖ్యంగా ఉల్లెడ ఉమామహేశ్వర స్వామి క్షేత్రంలో కార్తీక పౌర్ణమి రోజు అత్యంత విశేషమైన రోజుగా భక్తులు దీపోత్సవం నిర్వహిస్తారు. వచ్చిన భక్తుల సౌకర్యార్థం ఆలయ కమిటీ వారు అన్ని సౌకర్యాలతో పాటు అన్న ప్రసాదాల వితరణ కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

## శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో వైభవంగా జ్వాలాతోరణం........

అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు...........






**చాగలమర్రి , నవంబర్ 05( ప్రజా జ్యోతి న్యూస్ )** నంద్యాల జిల్లా చాగలమర్రి గ్రామంలో శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా జ్వాల తోరణం అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శ్రీ అభినవ శంకరానంద స్వామి , ఆలయ చైర్మన్ వీరం రెడ్డి విజయ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యములో జ్వాలాతోరణం వెలిగించారు.శివ పార్వతుల పల్లకి సేవ కార్యక్రమం నిర్వహించారు.ప్రతి రోజు నిత్యం ప్రదోషకాల సమయములో మంత్రపుష్పం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శ్రీ అభినవ శంకరానంద స్వామి , ఆలయ చైర్మన్ వీరంరెడ్డి విజయ భాస్కర్ రెడ్డి , వీరంరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి , కమిటీ సభ్యులు , భక్తులు , తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వాసాపురం దేవస్థానంలో వైభవంగా కార్తీకమాస వనభోజనం మరియు పౌర్ణమి మహోత్సవం వేడుకలు.



**రుద్రవరం నవంబర్ 05 ప్రజా జ్యోతి న్యూస్** శ్రీ గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి మరియు మహా రుద్ర సుందరి సమేత మానస లింగేశ్వర స్వామి దేవస్థానంలో బుధవారం కార్తీకమాస వనభోజనం మరియు పౌర్ణమి మహోత్సవ కార్యక్రమాలు అత్యంత భక్తి శ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు. ఉదయం 5:00 గంటల నుండి పవిత్ర ఆరాధన, అర్చనలు జరగగా, ఉదయం 7:00 నుండి గోపూజ, సుమంగళి అలంకార పూజలు జరిగాయి. ఉదయం 8:00 గంటలకు శ్రీ లక్ష్మీ గణపతి, రుద్ర, నవగ్రహ, సుబ్రహ్మణ్య, మరియు చండీ హోమాలు వంటి వివిధ హోమ కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించబడ్డాయి. మధ్యాహ్నం 3:00 గంటలకు శ్రీ మానస లింగేశ్వర స్వామికి మహా రుద్రుని నీటితో అభిషేకాలు నిర్వహించిన అనంతరం, భక్తులందరూ కలిసి ఆలయ ప్రాంగణంలో కార్తీక వనభోజనం కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం, సాయంత్రం బ్రాహ్మణ శ్రీ అరుణా లక్ష్మి - శివకుమార్ శర్మ వారిచే "శివ పురాణం" ప్రవచన కార్యక్రమం జరిగింది. ఈ మహోత్సవంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు.

## అక్రమ మద్యం, నలుగురు వ్యక్తులను రిమాండ్ తరలింపు



**నందవరం నవంబర్ 05 (ప్రజా జ్యోతి) :** మండలం పరిధిలోని కనకవీడు గ్రామంలో ఎస్ఐ తిమ్మారెడ్డి మరియు సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు.ఉదయం 6 గంటల సమయంలో ఆటో స్టాండ్ దగ్గర,గ్రామానికి చెందిన బోయ భీమన్న,మద్దిలేటి,ఈడిగ దేవేంద్ర గౌడ్,తాయన్న లు అక్రమ మద్యం అమ్ముతుండగా వారి నుండి మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు.బీమన్న నుండి 30 ఓల్డ్ అడ్మిరల్ (180 ఎంఎల్ ),దేవేంద్ర నుండి 30 ఆఫీసర్ ఛాయిస్ (180 ఎంఎల్) మద్యం సీసాలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి వారిని 14 రోజుల రిమాండ్ కు తరలించడమైనదని ఎస్ఐ తెలిపారు.

## ఇల్లు నిర్మాణమును నిలుపుదల చేసి ఉన్న లబ్ధిదారులు వెంటనే ఇల్లు నిర్మాణము పూర్తి చేసుకోవాలని

మండల పరిషత్ అభివృద్ధి అధికారి విశ్వమోహన్

హౌసింగ్ అసిస్టెంట్ ఇంజనీర్ మధుసూదన్



**ప్రజా జ్యోతి తుగ్గలి** 2019 నుండి 2023 సంవత్సరం వరకు తుగ్గలి మండలంలో హౌసింగ్ డిపార్ట్మెంట్ ద్వారా ఇల్లు మంజూరైన లబ్ధిదారులు ఇప్పటికీ 254 మంది ఇల్లు నిర్మాణము పూర్తి చేయలేదు. నిర్మాణాలను వివిధ స్టేజీలలో నిలుపుదల చేసి ఉన్నారు. ప్రస్తుతము ఇల్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు బిల్లులు వేగవంతంగా మంజూరై వారి వారి అకౌంట్లో ప్రభుత్వం వారు వేస్తున్నారు. కావున పై తెలిపిన సంవత్సరాలలో ఇల్లు మంజూరై వివిధ స్టేజీలలో ఇల్లు నిర్మాణమును నిలుపుదల చేసి ఉన్న లబ్ధిదారులు వెంటనే ఇల్లు నిర్మాణము పూర్తి చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాము. వారందరికీ బిల్లులు త్వరితగతిన వారి వారి అకౌంట్లో తప్పనిసరిగా జమ చేయగలము. ఈ అవకాశం 2026 సంవత్సరం మార్చి నెల లోపల మాత్రమే ఉంటుంది. తరువాత ఈ అవకాశం ఉండదు. కాబట్టి హౌసింగ్ లబ్ధిదారులందరూ గమనించి త్వరగా ఇల్లు నిర్మాణము కోవాలని తుగ్గలి మండల పరిషత్ అభివృద్ధి అధికారి విశ్వమోహన్ మరియు హౌసింగ్ అసిస్టెంట్ ఇంజనీర్ మధుసూదన్ అన్నారు,

## పార్టీలకు అతీతంగా యూరియా పంపిణీ.....

వరిణి కో-ఆపరేటివ్ సొసైటీ చైర్పర్సన్ కోడిమెర్ల వెంకటేశ్వర్లు...



**విడవలూరు నవంబర్ 5 (ప్రజా జ్యోతి న్యూస్)** మండలంలోని వరిని కోపరేటివ్ సొసైటీ ద్వారా రైతులకు పారదర్శకంగా, రాజకీయాలకు అతీతంగా రైతులకు యూరియాని అందజేస్తున్నామని సొసైటీ చైర్పర్సన్ కోడిమేర్ల వెంకటేశ్వర్లు తెలిపారు. వరిని సొసైటీలో బుధవారం ఆయన రైతులకు ఎరువులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోవూరు శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆదేశాల మేరకు చిన్న కారు సన్న కారు సీలింగ్ భూములు పట్టా భూములు ఉన్న రైతులకు యూరియాని అందజేస్తున్నామన్నారు. రబీ సీజన్లో రైతులకు యూరియా అందుబాటులో ఉండదన్న అపోహలు వద్దని సొసైటీలో ప్రస్తుతానికి 18 టన్నులు యూరియా రైతులకు అందుబాటులో ఉందన్నారు. రానున్న రోజుల్లో సొసైటీ ద్వారా తక్కువ ధరలకు పురుగుమందులను అందజేయడానికి కృషి చేస్తున్నామన్నారు. ప్రభుత్వం నుంచి అనుమతులు వచ్చిన వెంటనే పురుగు మందులను కూడా సొసైటీ ద్వారా రైతులు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈఓ సుధీర్, టిడిపి నాయకులు వేల్లంపల్లి దిలీప్, తంగేళ్ల కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కార్తీక పౌర్ణమి వేడుకతో కళకళలాడిన కంచి కామాక్షి ఆలయం








- వివిధ ద్రవ్యాలతో అమ్మవారికి అభిషేకం
- వేద మంత్రోర్చనలతో ప్రత్యేక పూజలు
- వైభవంగా జ్వాలా తోరణం ,దీపారాధన కార్యక్రమం
- భక్తులతో కిటకిటలాడిన ఆలయ ప్రాంగణం
- శివనామ స్మరణతో మారుమ్రోగిన ఆలయం

**పొందూరు , జ్యోతి న్యూస్ :** హిందూ సాంస్కృతిక సాంప్రదాయంలో అన్ని మాసాలలో కెల్ల కార్తీక మాసానికి ఎంతో విశిష్ఠత ఉంది . ఆధ్యాత్మికతకు పేరొందిన కార్తీక మాసంలో ఎంతో మహిమగల కార్తీక మాసాన్ని పురస్కరించుకుని పొందూరు మండల కేంద్రంలో అగ్రహారం వీధిలో వెలసియున్న శ్రీ కంచి కామాక్షి ఆలయంలో కార్తీక పౌర్ణమి వేడుకలు కంచి కామాక్షి విశ్వ బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు గన్నవరపు నాగు వేద మంత్రోర్చనలతో అమ్మవారికి ,పరమశివునికి ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించారు. వివిధ ద్రవ్యాలతో వేకువ జామున కంచి కామాక్షమ్మ కు అభిషేకము ,మంగళ హారతులు ఏర్పాటు చేశారు. కంచి కామాక్షి ఆలయ కమిటీ చైర్మెన్ సింహాద్రి ధనంజయ రావు , అధ్యక్షులు కొండపల్లి సూర్యనారాయణ , టిడిపి మండల మహిళా అధ్యక్షురాలు, మాజీ సర్పంచ్ అనకాపల్లి విజయలక్ష్మి ఈ పూజా కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామి , అమ్మవార్ల దర్శనం చేసుకున్నారు. అనంతరం సంధ్యా సమయాన ఆలయ ప్రాంగణం వద్ద అంగరంగ వైభవంగా జ్వాలా తోరణం , దీపారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళలు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దీపాలను వెలిగించారు. దీపకాంతులతో ,భక్తుల తాకిడితో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. ఈ పవిత్ర జోలా తోరణం క్రింద పల్లకిలో శివపార్వతులను దాటించారు. ఆ తరువాత శివ పార్వతుల పల్లకితో కలిసి భక్తులు జ్వాలా తోరణం క్రింద ఓం నమః శివాయ అంటూ నడుస్తూ స్వామివారిని వేడుకున్నారు. ఇటీవల కాశీబుగ్గ లో జరిగిన ఘటన ను దృష్టిలో పెట్టుకుని స్థానిక ఎస్. ఐ సత్యన్నారాయణ ప్రత్యేకంగా పర్యవేక్షించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలిరావడంతో ఎటువంటి తోపులాట జరగకుండా ప్రశాంతంగా దర్శనం జరిగేలా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఎస్. ఐ సత్యన్నారాయణను శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ సింహాద్రి ధనుంజయ రావు, అధ్యక్షులు కొండపల్లి సూర్యనారాయణ మాట్లాడుతూ ప్రతీ ఏటా కంచి కామాక్షి ఆలయంలో కార్తీక పౌర్ణమి వేడుకలను ఎంతో వైభవంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. వేకువజామున స్వామి ,అమ్మవార్లకు అభిషేకాలు , సంధ్యా సమయాన దీపారాధన ,జ్వాలా తోరణం కార్యక్రమాలు ప్రత్యేకంగా జరగడం విశేషమని తెలిపారు. ఈ రోజున అమ్మవారికి , పరమశివునికి చేసే అభిషేకాలు , నోములు , వ్రతాలు ఎంతో పుణ్య ఫలాలను అందజేస్తాయని పేర్కొన్నారు. జ్వాలా తోరణం క్రింద నడవడం ద్వారా సకల దోషాలు తొలగుతాయని ,ఆరోగ్యం చేకూరుతుందని తెలిపారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ అనకాపల్లి విజయలక్ష్మి మాట్లాడుతూ కార్తీక పౌర్ణమి కార్తీకమాసం తో సమానమైన మాసం ఏదీ లేదని , శివ పార్వతులకు అత్యంత ప్రీతికరమైన మాసం కార్తీకమాసమని పేర్కొన్నారు. ప్రతీ ఏటా కంచి కామాక్షి విశ్వ బ్రాహ్మణ సేవా సంఘ సభ్యులు , ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో కంచి కామాక్షి ఆలయంలో కార్తీక మాసంలో విశేషంగా పూజలు నిర్వహించడమే కాకుండా ,కార్తీక పౌర్ణమి రోజున ప్రత్యేక అభిషేకాలు , జ్వాలా తోరణం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తూ మరింత ఆధ్యాత్మికతను పెంపొందిస్తున్నారని తెలిపారు. ఆ పరమేశ్వరుని ,అమ్మవార్ల ఆశీర్వాదం ప్రజలందరిపైన ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు కాకినాడ సత్తిబాబు , తరుణి ఉమామహేశ్వర రావు , కోశాది కారి చిత్తూరి చంద్ర రావు , సంఘ ప్రతినిధులు సింహాద్రి చంటి , గిడిజాల రమేష్ , గిడిజాల మోహన్ , వి వెంకటేష్ , ముండూరు కోటేశ్వర రావు , గిడిజాల భాస్కర రావు ,గురుభవానీ కాపల ప్రసాద్ , సంఘ సభ్యులు , భక్తులు పాల్గొన్నారు.

# దానధర్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో కోటపాడులో వెలిగిన 502 దీప కాంతులు:




**శిరివెళ్ల నవంబర్ 05 ప్రజా జ్యోతి న్యూస్** కార్తీక పౌర్ణమి వేడుకలు అంబరాన్ని తాకాయి జ్యోతి స్వరూపుడైన పరమేశ్వరుడికి అత్యంత ప్రీతిపాత్రమైన కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని, సిరివెళ్ల మండల పరిధిలోని కోటపాడు గ్రామంలోని ఎస్సీ కాలనీలో గల చెన్నకేశవ స్వామి ఆలయం నందు ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల ప్రధాన ఆకర్షణగా దానాధర్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 502 దీపాలంకరణ కార్యక్రమం జరిగింది. దానాధర్మ చారిటబుల్ ట్రస్ట్ నంద్యాల జిల్లా అధ్యక్షుడు నాగమల్లేశ్వర్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ, దీపారాధన యొక్క ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను వివరించారు. "ఈ కార్తీకమాసంలో భక్తి శ్రద్ధలతో దీపాలు వెలిగించడం వల్ల సకల పాపాలు తొలగిపోతాయి మరియు ఎటువంటి దుష్టశక్తులు దరిచేరవు" అని ఆయన తెలిపారు. నిజానికి, దీపం అజ్ఞానమనే చీకటిని తొలగించి, జ్ఞానమనే వెలుగును ప్రసాదిస్తుందని, అందుకే దీపానికి ఇంతటి విశిష్టత ఉందని భక్తులు విశ్వసిస్తారు. దానధర్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో మొత్తం 502 దీపాలను వెలిగించి ఆలయాన్ని దివ్య కాంతులతో అలంకరించారు. ఉదయం రాష్ట్ర అర్చక సంఘం అధ్యక్షుడు కోటపాటి శ్రీనివాసులు స్వామి ఆధ్వర్యంలో పవిత్రమైన హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించబడింది. మధ్యాహ్నం భక్తులందరికీ అన్నదాన కార్యక్రమాన్ని కూడా ఏర్పాటు చేశారు. ఈ పవిత్ర కార్యక్రమంలో సమరసత సేవ ఫౌండేషన్ మండల కన్వీనర్ మల్లీశ్వరి, మాజీ సర్పంచ్ శకుంతలమ్మ, రామ సుబ్బారెడ్డి, కుళాయి రెడ్డి, రామ గోవిందు స్వామి, చిన్న సర్వయ్య, గోవిందస్వామి, సుబ్బరాయుడు స్వామి, మహేష్, నరసింహస్వామి తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని, దీప కాంతుల వెలుగులో స్వామివారి కృపకు పాత్రులయ్యారు.


# కలెక్టరేట్‌లో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని కలెక్టర్

**బాపట్ల నవంబర్ 5 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** కలెక్టరేట్‌ను సుందరంగా తీర్చి దిద్దాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ తెలిపారు. కలెక్టరేట్‌లో జరుగుతున్న మరమ్మతు పనులను జిల్లా కలెక్టర్ బుధవారం పరిశీలించారు. కలెక్టర్ కార్యాలయం ప్రాంగణమంతా ఆయన పర్యటించారు. కలెక్టరేట్ ప్రాంగణంలోని ప్రతి విద్యుత్ స్తంభానికి ఒక విద్యుత్ దీపం ఏర్పాటు చేయాలని మునిసిపల్ డి.ఈ.కి కలెక్టర్ ఆదేశించారు. డి.ఎం.ఎఫ్ నిధులతో చేపట్టిన కలెక్టర్ కార్యాలయ భవనం మరమ్మతు పనులను ఆయన పరిశీలించారు. వర్షాకాలంలో భవనం ఉరుస్తున్నందున స్లాబ్ పైభాగంలో కాంక్రీట్ ప్లాస్టింగ్ చేయాలని సూచించారు. దస్త్రాలను నిల్వ చేయడానికి ప్రత్యేక గది లేకపోవడం వల్ల ఎదురుకంటున్న ఇబ్బందులను కలెక్టరేట్ ఏవో మల్లికార్జునరావు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన కలెక్టర్, భవనంపై భాగంలో రికార్డుల రూమ్ నిర్మించాలని ఆర్ అండ్ బి డి.ఈ.లకు తెలిపారు. కార్యాలయం పరిసరాల్లో రాత్రివేళ చీకటి లేకుండా అవసరమైన చోట్ల విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మిగిలిపోయిన రహదారి నిర్మాణం, మరమ్మతు పనులు నాణ్యతతో చేయాలని సూచించారు. చేపడుతున్న పనులను ప్రణాళికాబద్ధంగా ప్రజా ప్రయోజనం దృష్టిలో ఉంచుకొని త్వరితంగా పూర్తి చేయాలని సూచించారు. కలెక్టర్ కార్యాలయానికి వెళ్లే ఫ్లైఓవర్ రహదారికి ఇరు వైపులా విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి



అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ జి.గంగాధర్ గౌడ్, మున్సిపల్ డి.ఈ. కృష్ణారెడ్డి ఆర్ అండ్ బి ఇంజినీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గుత్తి కోట లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో కార్తీక పౌర్ణమి పూజలు



**గుత్తి నవంబర్ 5 ప్రజా జ్యోతి న్యూస్ :-** అనంతపురం జిల్లా గుత్తి మండలం గుత్తి మున్సిపాలిటీ పరిధిలో గల గుత్తి కోటలో వెలసిన లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఈరోజు భక్తులు భక్తిశ్రద్ధలతో కార్తీక పౌర్ణమి ప్రత్యేక పూజలు నిర్వహించారు మొదట స్వామివారి పూజలు చేసి కార్తీకమాసంలో దేవుని ధ్వజ స్తంభం ముందు దీపాలు వెలిగించి తమ భక్తిని చాటుకున్నారు గుత్తి పట్టణంలోనే వందల సంఖ్యలో స్త్రీలు పురుషులు స్వామివారిని దర్శించుకున్నారు అనంతరం వచ్చిన భక్తాదులకు 12 గంటల నుండి నాలుగు గంటల వరకు అన్నదాన కార్యక్రమం చేశారు ఈ కార్తీక పౌర్ణమి పూజలు లో దేవుని ప్రత్యేకంగా అలంకరించి తీర్థ ప్రసాదాలు భక్తులకు అందజేశారు

## శ్రీ అమృత లింగేశ్వర స్వామిని దర్శించుకున్న భూమా జగత్



**ఆళ్లగడ్డ నవంబర్ 05 ప్రజా జ్యోతి న్యూస్** ఆళ్లగడ్డ పట్టణంలోని శ్రీ అమృత లింగేశ్వరస్వామి వారి ఆలయాన్ని బుధవారం రాత్రి కార్తీక పౌర్ణమి సందర్భంగా టీడీపీ యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థానం ప్రధాన అర్చకులు వెల్లాల రాజేష్ భగవాన్ శర్మ ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం కార్తీక పౌర్ణమి సందర్భంగా నిర్వహించిన జ్వాలాతోరణం పూజలలో భూమా పాల్గొన్నారు.

## గ్రామాల్లో ఇంటి పన్నులు ఆన్‌లైన్ ద్వారానే వసూలు చేయాలి:

డిడివో విజయలక్ష్మి



**బాపట్ల నవంబర్ 5 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** గ్రామ పంచాయతీల్లో ఇంటి పన్నుల వసూళ్లలో పారదర్శకత, ప్రజలకు సౌకర్యం కల్పించేందుకు 2025-26 ఆర్థిక సంవత్సరం నుండి పన్నులను పూర్తిగా ఆన్‌లైన్ ద్వారానే స్వీకరించాలని బాపట్ల డివిజనల్ అభివృద్ధి అధికారి విజయలక్ష్మి తెలిపారు. బుధవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో జరిగిన సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడారు. ఎంపిడిఓ బాబు రావు అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో డిడివో విజయలక్ష్మి మాట్లాడుతూ,ఇంటి పన్నులు ఇకపై స్వర్ణ పంచాయతీ యాప్ ద్వారా మాత్రమే చెల్లించాలన్నారు. మాన్యువల్ వసూళ్లను పూర్తిగా నిలిపివేయాలని సూచించారు. గ్రామస్థులకు ఆన్‌లైన్ చెల్లింపు ప్రక్రియపై అవగాహన కల్పించాలని పంచాయతీ కార్యదర్శుల్ని ఆదేశించారు. అలాగే స్వమిత్వా సర్వే, వర్క్ ఫ్రం హెూం, సిటిజన్ ఈ కేవైసీ, విద్యార్థుల ఆధార్ అప్‌డేషన్ వంటి కార్యక్రమాలను వేగవంతం చేసి త్వరగ పూర్తి చేయాలని సూచించారు.

## వైభవంగా పోలేరమ్మ విగ్రహ ప్రతిష్ఠ



**ప్రజా జ్యోతి మద్దికేర** మద్దికేర మండల పరిధిలోని లోని కొత్తపల్లి గ్రామంలో పోలేరమ్మ విగ్రహ ప్రతిష్ఠ మహెూత్సవం వైభవంగా నిర్వహించారు. వేదపండితులు సకల దేవత ఆవాహిత పూజ, హెూమాలు, రత్నాన్యాసం, ?ధాతున్యాసం, గత్తన్యాసం, యంత్రప్రతిష్ఠ, అమ్మవారి, పోతురాజు, కలశ ప్రతిష్ఠ కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం గోదర్శనం, మహాకుంభాభిషేకం, ప్రాణప్రతిష్ఠ, మహాపూర్ణాహుతి కార్యక్రమాలను దంపతులతో నిర్వహించారు. దేవస్థానంలో పోలేరమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ లో పాల్గొని పూజలు చేసినటువంటి మద్దికేర డీఎస్ మాజీ ఎంపీటీసీ వైయస్సార్సీపి పత్తికొండ తాలూకా ఇంటలెక్చువల్ కమిటీ అధ్యక్షుడు మరియు మద్దికేర గ్రామ ఉపసర్పంచ్ కృష్ణ యాదవ్ మద్దికేర మండల ఏపీ యాదవ సంఘం అధ్యక్షుడు గోపాల్ యాదవ్, మరియు కొత్తపల్లి గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు,

## పామిడి భోగేశ్వర స్వామికి విశేష పూజలు...



**ప్రజా జ్యోతి రిపోర్టర్ మధు పామిడి..** కార్తీక పౌర్ణమి సందర్భంగా బుధవారం పామిడిలోని పురాతన భోగేశ్వర స్వామి వారికి విశేష పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు స్వామివారికి మహాన్యాస పూర్వక ఏకాదశ వార రుద్రాభిషేకం చేశారు. ఇందులో భాగంగా సర్వాభిషేకాలు, నూతన వస్త్ర ధారణ, నాగాభరణం, పుష్ప హారాల అలంకరణ గావించారు. అనంతరం దూప, దీప, నైవేద్యాలు సమర్పించి, భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు.

# పనిస్థలాల్లో శ్రామిక మహిళా భద్రతా పర్యవేక్షణ కమిటీలు ఏర్పాటు చేయాలి

- శ్రామిక మహిళా కార్మికులకు హింస,వేదింపుల నుంచి రక్షణ చర్యలు చేపట్టాలి
- ఇంటి పనిమనిషల సమస్యలు పరిష్కారం చేయాలి
- ఏఐటీయూసీ శ్రామిక మహిళా పోరం నూతన కమిటీ ఎన్నిక
- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ





**అన్నమయ్య జిల్లా నవంబర్ 05 ప్రజాజ్యోతి** అన్నమయ్య జిల్లాలో మహిళా శ్రామికులు వివిధ రంగాలలో (భవణ నిర్మాణం,కూల పని,ఇంటి పనిమనిషి, వ్యవసాయ కూలీ, కర్మాగారాలలో) పనిచేస్తున్న శ్రామిక మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,వారికి సరైన వేతనాలు,మాతృత్వ సెలవులు, భద్రతా సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారని కూటమి ప్రభుత్వం శ్రామిక మహిళా కార్మికులకు సంక్షేమం కోసం కృషి చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ తెలిపారు.బుధవారం స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో ఏఐటీయూసీ అనుబంధంగా శ్రామిక మహిళా పోరం సమావేశం లక్ష్మి దేవి అధ్యక్షతన జరిగింది.అనంతరం మదనపల్లి పట్టణ నూతన కమిటీని ఎన్నుకున్నారు ఈ సందర్భంగా సాంబశివ మాట్లాడుతూ మహిళా కూలీలకు తక్కువ వేతనాలు ఇస్తున్నారని, ఇండ్లలో పని చేస్తున్న ఇంటి పనిమనిషులకు ఎలాంటి భద్రత సౌకర్యాలు లేవని కొన్ని ప్రాంతాల్లో ఇంటి యజమానుల నుంచి వేదింపులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.మహిళా శ్రామికులకు ప్రత్యేక వసతులు చైల్డ్ కేర్ సెంటర్లు, ఆరోగ్య పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరారు మహిళా శ్రామికులకోసం అవగాహన కార్యక్రమాలు నిర్వహించారని కోరారు.పని స్థలాల్లో మహిళా భద్రతా పర్యవేక్షణ కమిటీలు ఏర్పాటు చేయాలని కోరారు అనంతరం శ్రామిక మహిళా పోరం ఏఐటీయూసీ అనుబంధం మదనపల్లి పట్టణ కమిటీ ఎన్నుకున్నారుఅధ్యక్షురాలు. టి.నాగవేణి ఉపాధ్యక్షురాలు. రామలక్ష్మి ప్రధాన కార్యదర్శి. లక్ష్మి దేవి సహాయ కార్యదర్శి యం.పద్మావతి కోశాధికారి నాగలక్ష్మి ని ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మదనపల్లి పట్టణ కార్యదర్శి తిరుమల,చిన్నప్ప, లక్ష్మి దేవి,మస్తానమ్మ, పద్మావతి, రేవతి,వెంకటమ్మ,రాధ తదితరులు పాల్గొన్నారు.

# జి కొత్తపల్లి లో పది అడుగుల కొండచిలువ..కలకలం...



అమ్మో కొండ సిలువ..... ఓ కుటుంబానికి తప్పిన ప్రమాదం....
అధికారులు నిర్లక్ష్యమా.....?
ప్రాణ నష్టం జరిగితే గాని స్పందించని అధికారులా...







**వరికుంటపాడు నవంబర్ 5(ప్రజా జ్యోతి న్యూస్)** నెల్లూరు జిల్లా వరికుంటపాడు మండలం జి కొత్తపల్లి గ్రామం ఎస్సీ కాలనీలో గత కొన్ని నెలలుగా వీధి దీపాలు వెలుగక.... కారు చీకట్లో నివసిస్తున్న గ్రామం.... ఈమధ్య కురిసిన వర్షాల ప్రభావం వల్ల వీధి దీపాలు వెలగకపోవటంతో పూర్తిగా ఆ గ్రామమంతా పూర్తిగా చీకటిమమైంది.. మంగళవారం రోజు రాత్రి 11 గంటల సమయంలో ఇంటిలోకి భారీకొండ సిలువ రావడంతో గ్రామస్తులు ఒకసారిగా.....భయోందలనకు గురి అయ్యారు. ఎన్నో విష పురుగులు...భయంకరమైన పాములు... మా గ్రామంలో దర్శనమిస్తున్నాయి. ఎన్ని సా ఎందుకో ఏంటో మాకు అర్థం కాకర్లు అధికారులకు చెప్పిన.. అధికారులు పట్టి పట్టనట్టు వ్యవహరిస్తున్న తీరు ఎందుకో ఏంటో మాకు అర్థం కాక అయోమయంలో ఉన్నామంటూ గ్రామస్తులు తమ గోడును వెల్లబుస్తున్నారు అయ్యా మేము కటిక చీకట్లో బ్రతుకుతున్నాం ....కటిక చీకటిలో బ్రతుకుతున్న మమ్మల్ని పట్టించుకోకపోవడంతో మా మీద ఎందుకు దయ కలగడం లేదో అధికారులకు చెప్పిన ఎందుకు పట్టించుకోవడం లేదు అని అయోమయంలో ఉన్నట మా మీద ఎందుకు దయ కలగడం లేదో అధికారులకు చెప్పిన ఎందుకు పట్టించుకోవడం లేదు అని అయోమయంలో ఉన్న గ్రామవాసులు ..... ఏ క్షణంలో ఏం జరుగుతుందో అనే భయంతో.... ఎప్పుడు ఏం జరుగుతుందో అని జి కొత్తపల్లి ఎస్సీ కాలనీ గ్రామ వాసులు బిక్కు బిక్కు అంటూ.... బ్రతుకుతున్న..... కాలనీవాసులు.... అయ్యా సారు అంటూ ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి...... మాకు న్యాయం చేయాలని కోరారు. ప్రాణం నష్టం జరిగితే గాని స్పందించేలా లేరు... ? అధికారులు అని గ్రామవాసులు వాపోతున్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చీకటిలో బ్రతుకుతున్న... మా మీద దయ ఉంచి విష పురుగుల బారి నుండి మమ్మల్ని కాపాడండి మహాప్రభువు అంటూ వీధిలైట్లు వెలిగేలా చూడాలని... మా గోడు మీకు పట్టదా ....అని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# శిరివెళ్లలో ఘనంగా ఏపీడబ్లుజేఫ్ ఆవిర్భావ దినోత్సవం



**శిరివెళ్ల నవంబర్ 05 ప్రజా జ్యోతి న్యూస్** ఆళ్లగడ్డ నియోజకవర్గంలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆళ్లగడ్డ తాలూకా యూనియన్ ప్రధాన కార్యదర్శి సల్లేపల్లి మల్లికార్జున రెడ్డి ప్రముఖ టిడిపి నేత నీటి సంఘం అధ్యక్షులు సూర రామ మరియు శిరివెళ్ల సొసైటీ చైర్మన్ కొండమడుగుల శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా జర్నలిస్టులు యూనియన్ నాయకులు ప్రముఖులు ప్రజల సమక్షంలో భారీ కేక్ కట్ చేశారు. మండల కేంద్రంలోని ఫైబర్ ఇంటర్ నెట్ కార్యాలయంలో ఏపీడబ్ల్యుజేఎఫ్ ఆధ్వర్యంలో జర్నలిస్టుల సమావేశం సల్లెపల్లి మల్లికార్జున రెడ్డి అధ్యక్షతన బుధవారం ఏర్పాటు చేశారు. యూనియన్ అభివృద్ధి పురస్కరించుకొని భారీ కేక్ కట్ చేసి తేనీటి విందును ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలపై రాజీలేని పోరాటం నిర్వహిస్తున్న యూనియన్ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరుపుకోవడం జర్నలిస్టుల ఐక్యతకు నిదర్శనం అన్నారు. శిరివెళ్ల మెట్ట కాశిరెడ్డి నాయన ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఫెడరేషన్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. కలం కార్మికులు అయినటువంటి జర్నలిస్టుల హక్కుల సాధన కోసం ఆత్మగౌరవ పెంపు కోసం ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రజా చైతన్యమే ధ్యేయంగా సమాచార స్రవంతిలో భాగంగా విధులు నిర్వహిస్తున్న జర్నలిస్టుల హక్కుల పరిరక్షణకు నిరంతరం యూనియన్ అండగా ఉంటుందని కార్యవర్గ సభ్యులకు జర్నలిస్టులకు మల్లికార్జున రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి ప్రముఖ నేత సుధా రామ సొసైటీ చైర్మన్ కొండమడుగుల శ్రీనివాసరెడ్డి హరినాథ్ సహచర జర్నలిస్టులు ప్రముఖులు పాల్గొన్నారు.

# చర్చిద్దాం చర్చకు రండి బహిరంగ సభలో మాజీ ఎమ్మెల్యేకి వైసీపీ నాయకులకు సవాల్ విసిరిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి.




**లక్కిరెడ్డిపల్లి నవంబర్ 05 ప్రజాజ్యోతి** అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లి మండలం దేవళంపల్లెలో టిడిపి కార్యకర్తల సమావేశం హాజరైన రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మంత్రి రాంప్రసాద్ రెడ్డికి ఘన స్వాగతం పలికిన టిడిపి కార్యకర్తలు,నాయకులు సమావేశానికి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన టిడిపి నాయకులు,కార్యకర్తలు వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి పై మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి హాట్ కామెంట్స్... జగన్మోహన్ రెడ్డి హయాంలో రాయచోటి నియోజకవర్గానికి ఏం చేశారో చెప్పాలి. ఏ విధమైన అభివృద్ధి రాయచోటి నియోజకవర్గంలో జరిగిందో చెప్పాలి. నేనున్నా నువ్వున్నా ఇంకొకడు ఉన్నా కొన్ని అభివృద్ధి కార్యక్రమాలు అనేటివి మనం ఇంట్లో పడుకున్నా జరుగుతూ ఉంటాయి కొన్ని అభివృద్ధి కార్యక్రమాలు అనేది మనం ఇంట్లో పడుకున్నా కొన్ని జరుగుతూ ఉంటాయి నువ్వు లేకపోయినా.. ఇంకొకడు లేకపోయినా ఐదేళ్లలో పనులు జరిగి ఉంటాయి అప్పా అవన్నీ లెక్కలు వేసుకుంటే మేము ఒప్పుకోము.కలెక్టరేట్ భూములను కూడా నీ చెంచా గాళ్ళకు రిజిస్ట్రేషన్ చేయించలేదా?పేదలకు చెందిన వందల ఎకరాల భూములను ఫ్రీ ఓల్డ్ చేయించి పీలేరులో ఒక లీడర్, మదనపల్లి ఒక లీడర్, తంబళ్లపల్లి ఒక లీడర్, రాయచోటి లో నువ్వు నీ అనుచరులకు రాయించలేదా ?పెద్దిరెడ్డి వాళ్లతో కలిసి నువ్వు పేదల భూములు లాక్కోలేదా? ఓడిపోయిన నువ్వు 16 నెలలు కనిపించకుండా పోయావు16 నెలల తర్వాత నువ్వు కోటి సంతకాల పేరుతో గ్రామాలలోకి వెళ్లి కోడి ఏడుపులు ఏడుస్తున్నావ్ మేము ఎక్కడ కూడా వైసీపీ కార్యకర్తల జోలికి వెళ్లలేదు.మేము తలుపులు తెరిస్తే రాయచోటిలో వైసీపీ ఖాళీ అవుతుంది.

## రోడ్డు పరిధి దాటి దుకాణాలు ఏర్పాటు చేయరాదు

- షాపులకు సంబంధించిన సామాన్లు ,బోర్డులు , వస్తువులు రోడ్లపై ఉంచరాదు
- కొనుగోలుదారులు వాహనాలను ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా పార్కింగ్ చేసుకోవాలి
- ఎస్. ఐ సత్యన్నారాయణ



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** ట్రాఫిక్ క్రమబద్ధీకరణ లో భాగంగా షాపుల తాలూకా నిర్వాహకులు ,యజమానులు వారి దుకాణాలను రోడ్డు పరిధి దాటి ముందుకు ఏర్పాటు చేయరాదని స్థానిక ఎస్. ఐ సత్యన్నారాయణ హెచ్చరించారు. ఈ మేరకు పొందూరు మండల కేంద్రంలో పంచాయతీ ఈ.ఓ కింతలి మోహన్ బాబు ఆధ్వర్యంలో మహారాజా మార్కెట్ ,ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణంలో దుకాణదారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. దుకాణదారులు షాపులకు సంబంధించిన సామాన్లులను , బోర్డులను , బస్తాలను ,తదితర వస్తువులను రోడ్లపైన ఉంచరాదని ఎస్. ఐ తెలిపారు. షాపుల వద్దకు వచ్చే కొనుగోలుదారులు కూడా వారి వాహనాలను ట్రాఫిక్ కు ఎటువంటి ఇబ్బంది లేకుండా పార్కింగ్ చేసుకోవాలని సూచించారు. అలా కాకుండా ఎవరైనా నియమ నిబంధనలను అతిక్రమిస్తే వారి పైన కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## శాంతిలింగేశ్వర ఆలయములో శివ పార్వతుల కళ్యాణం

రమణీయం.......కమనీయం...చాగలమర్రి ,



**నవంబర్ 05( ప్రజా జ్యోతి న్యూస్ )** నంద్యాల జిల్లా చాగలమర్రి మండలం మూడురాళ్లపల్లె గ్రామంలో కార్తిక పౌర్ణమి సందర్భంగా వైభవంగా నిర్వహించిన శ్రీ శాంతిలింగేశ్వర స్వామి దేవస్థానంలో అర్చకులు వెల్లాల సంపత్ కుమార్ శర్మ ఆధ్వర్యములో శివ పార్వతుల కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పులి చిన్న ఓబుల్ రెడ్డి ( ఇంజనీరు ) వీరి సతీమణి పద్మావతి గార్ల మనవరాలు పులివందన రెడ్డి కుటుంబసభ్యుల ఆధ్వర్యములో శివ పార్వతుల కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు.మేళతాళాలతో పార్వతి అమ్మవారికి చీర సారెలతో వడిబియ్యం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు , గ్రామ భక్తులు , తదితరులు పాల్గొన్నారు.


## పుత్రిక వర్ధంతి సందర్భంగా విద్యార్థులకు ,పిల్లలకు దుస్తులు పంపిణీ



**ఆమదాలవలస , ప్రజా జ్యోతి న్యూస్:** సువ్వారి నేతాజీ , నారాయణమ్మ దంపతులు పుత్రిక కీర్తిశేషులు పద్మిని 46వ వర్ధంతి సందర్భంగా బుధవారం నాడు కొర్లకోట గ్రామ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థిని లకు , అంగనవాడి పిల్లలకు బట్టలు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ ఒక్క విద్యార్థి శ్రద్ధ గా చదువుకుని ,తల్లితండ్రులు మాట వినాలన్నారు. క్రమశిక్షణ తో మెలగాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం బలగ శ్రీనివాసరావు మాస్టారు, కంచరపు రాజేశ్వరరావు మాస్టారు , గ్రామ పెద్దలు సువ్వారి. ఢిల్లేశ్వరరావు, చిగురుపల్లి రవి, గురువుబెల్లి ధర్మారావు, సువ్వారి జగన్నాధ రావు, సువ్వారి శ్రీరామ్ మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర రవాణా మరియు క్రీడా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసిన

ఐటీడీపీ నియోజకవర్గ అధ్యక్షుడు వంగిమల్ల నాగభూషణ్ రెడ్డి మరియు ఐటీడీపీ నాయకులు



**చిన్నమండెం నవంబర్ 05 ప్రజా జ్యోతి** మంత్రి రాంప్రసాద్ రెడ్డి గారిని వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి, ఐటీడీపీ నియోజకవర్గ అధ్యక్షుడుగా నాగభూషణ్ రెడ్డినీ నియమించినందుకు మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి గారినీ శాలువాతో సన్మానించిన ఐటిడిపి రాయచోటి నియోజకవర్గం అధ్యక్షుడు నాగభూషణ్ రెడ్డి గారు మరియు ఐటీడీపీ నాయకులు కశినేని మహేంద్ర నాయుడు, బోనాల ధన, మద్దకాల గణేష్ గారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడుగారికి మంత్రి నారా లోకేష్ గారికి, రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకులు మండిపల్లి లక్ష్మి ప్రసాద్ రెడ్డి టిడిపి యువ నాయకులు మౌర్య రెడ్డి గారికి నాగభూషణ్ రెడ్డి గారు మరియు ఐటీడీపీ నాయకులు అభినందనలు తెలియజేశారు.

## ప్రభుత్వమెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా రాయచోటిలోఈనెల11న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శాంతియుత నిరసన ర్యాలీ ఆర్ డి ఓ కు వినతిపత్రం సమర్పణ




ప్రజలు, వైఎస్ఆర్ సిపి కార్యకర్తలు, నాయకులు పెద్దఎత్తున పాల్గొని ర్యాలీని జయప్రదం చేయాలని కోరిన వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి

**రాయచోటి నవంబర్ 05 ప్రజాజ్యోతి** ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటు రంగం చేతుల్లోకి అప్పగించాలనే కూటమి ప్రభుత్వ నిర్ణయాన్ని ఖండిస్తూ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు ఈ నెల 11న రాయచోటిలో శాంతియుత నిరసన ర్యాలీ చేపట్టనున్నట్లు పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. 11 వ తేదీ మంగళవారం ఉదయం 9 గంటలకు రాయచోటి పట్టణం- చెన్నముక్కపల్లె రింగ్ రోడ్డు నుంచి ఆర్ డి ఓ కార్యాలయం వరకు శాంతియుత ర్యాలీ చేపట్టి, తదనంతరం ఆర్డీఓకు వినతిపత్రం సమర్పించడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో అన్ని వర్గాలు ప్రజలు, వైఎస్ఆర్ సీపీ కార్యకర్తలు, నాయకులు, అనుబంధ విభాగాలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని శ్రీకాంత్ రెడ్డి కోరారు.

# మంత్రి రాంప్రసాద్ రెడ్డి గారి సమక్షంలో మాజీ డిసిసి బ్యాంక్ డైరెక్టర్ పోల్ రెడ్డి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ నుంచి 250 కుటుంబాలు టిడిపిలో చేరిక.





కస్తూరిరాజుగారిపల్లి,పందెళ్లపల్లి, కుర్నూతల గ్రామల నుండి పెద్ద ఎత్తున వైసిపి నాయకులు కార్యకర్తలు టిడిపిలోకి చేరిక

**లక్కిరెడ్డిపల్లి నవంబర్ 05 ప్రజాజ్యోతి** అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లి మండలంలోని దేవలంపల్లి నందు పోలిరెడ్డి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో మూడు గ్రామాల వైసిపి నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించి రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి ఆధ్వర్యంలో టిడిపిలోకి చేరారు.. చేరిన వారందరికీ టీడీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ టిడిపి బలోపేతం కోసం ప్రతి ఒక్క కార్యకర్త సమిష్టిగా పనిచేయాలని కోరారు. కొత్త గా టీడీపీ లో చేరేవారిని కలుపుకుపోవాలని మండల టిడిపి నాయకులకు కార్యకర్తలకు మంత్రి సూచన ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి నాయకులు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి గారు, మౌర్యా రెడ్డి,ఫారెస్ట్ డైరెక్టర్ రెడ్డయ్య యాదవ్,ఏపీఐఐసీ డైరెక్టర్ కొండా భాస్కర్ రెడ్డి మరియు టీడీపీ సీనియర్ నాయకులు గాజుల ఖాదర భాష, మదన్మోహన్, సుబ్బారెడ్డి,సిద్ధక వెంకట్రామిరెడ్డి, జనార్ధన్ రెడ్డి, సుధీర్,మాజీ డిసిసిబి డైరెక్టర్ పోల్రెడ్డి సుబ్బారెడ్డి,సింగిల్ విండో ప్రెసిడెంట్ దేవేంద్ర రెడ్డి, డీలర్ సుబ్బయ్య, కృష్ణ,ఏఎంసీ చైర్మన్ షఫీ నాయక్, మల్లికార్జున, పాపయ్య,మాజీ ఎంపీపీ ఉమాపతి రెడ్డి,ఎంపీటీసీ రాజేంద్ర నాథ్ రెడ్డి,శివారెడ్డి, జయరాం,బడుగు వాసు, దండే శ్రీను, సుధాకర్ యాదవ్,మధు, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల మరియు కళాశాలల బస్సుల భద్రత ప్రమాణాలపై అవగాహన సదస్సు



**ఆళ్లగడ్డ నవంబర్ 05 ప్రజా జ్యోతి న్యూస్** రవాణా కమిషనర్, విజయవాడ ఆదేశాల మేరకు పాఠశాలలు కళాశాలలు బస్సులలో వెళ్లే విద్యార్థుల భద్రతా చర్యలపై అవగాహన కల్పించేందుకు నేడు ఆళ్లగడ్డ టౌన్ లోని ప్రజ్ఞ డిగ్రీ కళాశాలలో అసిస్టెంట్ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ పి నాగేంద్ర గారు ఆళ్లగడ్డ నియోజకవర్గం లోని స్కూల్స్ మరియు కళాశాలల బస్సులు ఉన్న ఇన్చార్జీలు మరియు కరస్పాండెంట్స్ తో సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ పి నాగేంద్ర గారు మాట్లాడుతూ ప్రతి వాహనానికి అత్యవసర ద్వారము, 60 కిలోమీటర్ల కు మించకుండా స్పీడ్ లాక్, ఫైర్ డిటెక్షన్ , అలారం సిస్టం, అగ్నిమాప పరికరాలు ఉండాలని సూచిస్తూ హ్యాండ్ బ్రేక్, సాధారణ బ్రేకుల్లో ఒక చిన్న లోపు ఉన్న సరి చేసుకోవాలని సూచిస్తూ చెక్ లిస్టు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం అధ్యక్షులు టి అమీర్ బాషా, కరస్పాండెంట్స్ శ్రీనాథ్ రెడ్డి, శివ, రాజా, సాయి ప్రభాకర్, చంద్రశేఖర్, శివరాం రెడ్డి, సురేంద్ర నాథ్ రెడ్డి, మహబూబ్ బాషా, మల్లికార్జున, జెడి గిరి, బాలకృష్ణ, పాల్ రాజారావు పాల్గొన్నారు.

## పత్తి రైతులకు అన్యాయం చేయవద్దు:ఏపీ రైతు సంఘం డిమాండ్.



**ఏమ్మిగనూరు నవంబర్ 06 (ప్రజా జ్యోతి):** పత్తి రైతులకు అన్యాయం చేయవద్దని, ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర తక్కువ లేకుండా ఇవ్వాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎమ్మిగనూరు మార్కెట్ యార్డ్ సెక్రటరీ చంద్రమౌళికి వినతిపత్రం అందించారు. నియోజకవర్గంలో అత్యధికంగా పత్తి పంట సాగు చేసినట్లు తెలిపారు. పత్తి పంట దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తంచేశారు. వారికి ప్రభుత్వం న్యాయం చేయాలని తెలిపారు.

## పాఠశాలల్లో డ్రగ్స్, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలు:


బాపట్ల ఎస్పీ



**బాపట్ల నవంబర్ 5 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు బుధవారం జిల్లా వ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. పోక్సో చట్టాలు, సైబర్ నేరాలు, ముఖ్యంగా మాదకద్రవ్యాల వలన యువత ఎదుర్కొనే ప్రమాదాలపై పోలీసులు విద్యార్థులకు వివరించారు.విద్యార్థి దశ నుండే చట్టాలపై అవగాహన ఉండాలి, డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి అని ఎస్పీ సూచించారు. మాదకద్రవ్యాలు యువత భవిష్యత్తును అంధకారంలోకి నెట్టేస్తాయని హెచ్చరించారు. డ్రగ్స్ వాడకం వ్యక్తిగత నష్టం మాత్రమే కాదని, కుటుంబం, సమాజం మొత్తం నష్టపోతుందని అన్నారు.సైబర్ నేరాలు రోజురోజుకి పెరుగుతున్న నేపథ్యంలో, డిజిటల్ అరెస్ట్ సహా వివిధ రకాల ఆన్‌లైన్ మోసాలకు యువత మోసపోవద్దని సూచించారు. ఎవరైనా సైబర్ నేరానికి గురైతే వెంటనే 1930కు కాల్ చేయాలని లేదా దగ్గర్లోని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. గోల్డెన్ అవర్‌లో ఫిర్యాదు చేస్తే డబ్బును తిరిగి పొందే అవకాశం ఎక్కువ అని తెలిపారు.జిల్లా ప్రజలు మరియు యువత రక్షణ కోసం ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని ఎస్పీ తెలిపారు.

## త్రాగునీటి సమస్యకు పరిష్కారం కల్పించండి

**– ఎంపిడిఓ కు వినతి పత్రం అందజేసిన సోషల్ సర్వీస్ వర్కర్ రెడ్డి కృష్ణారావు**



**పొందూరు ,ప్రజాజ్యోతి న్యూస్:** పొందూరు మండలం రెడ్డిపేట గ్రామంలో అమ్మవారి గుడి దగ్గర మంచినీరు హ్యాండ్ బోరు మరమ్మత్తుకు గురి కావడంతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో త్రాగునీరు సదుపాయం లేక గ్రామస్తులు అవస్థలు పడుతున్నారని , ఈ సమస్యకు పరిష్కారం కల్పించాలని కోరుతూ సోషల్ సర్వీస్ వర్కర్ రెడ్డి కృష్ణారావు ఎంపిడిఓ ఎస్ వాసుదేవ రావు కు వినతిపత్రం అందజేశారు. సంబంధిత అధికారులతో మాట్లాడి మరమ్మత్తు పనులు చేపట్టేలా ఆదేశాలు జారీ చేసి త్రాగునీటి సమస్యకు పరిష్కారం కల్పించాలని కోరారు.

## ప్రత్యేక పూజల అనంతరం ఆలయ మర్యాదలతో సత్కరించిన ఆలయ అర్చకులు, నిర్వాహకులు

**కార్తీక పౌర్ణమి సందర్భంగా వెంకటాచలం మండలం కాకుటూరు సమీపంలోని శ్రీ దుర్గాభవాని సమేత అభయలింగేశ్వరస్వామి దేవస్థానం(అడవిలో శివాలయం)ను సందర్శించిన సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి**

**కలశాల ఊరేగింపులో పాల్గొని అభయలింగేశ్వరుడికి స్వహస్తాలతో అభిషేకం చేసిన సోమిరెడ్డి**



**నవంబర్ 5 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )** పౌర్ణమి పర్వదినం సందర్భంగా భారీగా తరలివచ్చిన భక్తులతో కలిసి శివయ్యను దర్శించుకునే భాగ్యం కలిగింది. శ్రీ అభయలింగేశ్వర స్వామి దేవస్థానాన్ని అభివృద్ధి చేసేందుకు నా వంతు సహకారం ఎప్పుడూ ఉంటుంది. శివాలయం ఉన్న అటవీ భూమి 2.50 ఎకరాలకు ప్రత్యామ్నాయంగా రెండింతల విస్తీర్ణం భూమిని ఇచ్చేందుకు ప్రతిపాదనలు పంపారు. అటవీ శాఖ అనుమతులు మంజూరైతే దాతల సహకారంతో అద్భుతంగా ఆలయం నిర్మించుకునే అవకాశం ఏర్పడుతుంది. ఈ ప్రాంతంలోనే నగరవనాన్ని ఒక మోడల్ గా తీర్చిదిద్దే ప్రయత్నంలో ఉన్నాం.ఓ వైపు అడవిలో శివాలయం, మరోవైపు నగరవనంతో ఈ ప్రాంతం ప్రముఖ క్షేత్రంగా విరాజిల్లడం ఖాయం

## మతిస్థిమితం లేని వృద్ధుడికి ఆహారం,



**ప్రజా జ్యోతి రిపోర్టర్ పామిడి..** నీరు అందజేసిన. కొండాపురం .బాలాజ్. పామిడి పట్టణంలోని ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఒక గుర్తుతెలియని వృద్ధుడు మతిస్థిమితం లేని స్థితిలో కనిపించాడు. తీవ్ర బలహీనతతో ఉన్న ఆయనను గమనించిన స్థానికులు ముందుకు వచ్చి ప్రాథమిక చికిత్స అందించారు. అనంతరం వృద్ధునికి నీరు, ఆహారం అందజేసి మానవతా మనసును ప్రదర్శించారు.వృద్ధుడి ఆరోగ్య పరిస్థితిని గమనించిన వైద్య సిబ్బంది మరింత చికిత్స కోసం తగిన చర్యలు కోరారు. ఈ సందర్భంలో పామిడి ప్రజల సేవాభావానికి స్థానికులు అభినందనలు తెలిపారు

## ప్రతి ఒక్కరూ కూలీలకు ఈ కేవైసీ పూర్తి చేయాలి

**– ఎంపీడీఓ సుబ్బారెడ్డి**



**దువ్వూరు,నవంబర్ 05 ( ప్రజా జ్యోతి న్యూస్ )** దువ్వూరు ఎంపీడీఓ కార్యలయం సభా భవనంలో టెక్నీకల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్ల సమావేశంలో ఎంపీడీఓ సుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కూలీలకు ఈ కెవైసి పూర్తి చేయాలి.2026- 27 సంవత్సరం సంబంధించి పనుల గుర్తింపు చేయాలనీ.పండ్ల తోటలు పెంపకం కోసం లబ్ధి దారుల గుర్తింపు కొరకు ఇంటింటి సర్వే సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎపిఓ లక్ష్మీ నారాయణ,ఈసీ ఇందిరా ప్రియంక మరియు టెక్నీకల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## డిసెంబర్ 6 7 కడపలో జరిగే రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కరపత్రాలు పంపిణీ

**సిపిఐ ఎంఎల్ లిబరేషన్ అన్నమయ్య జిల్లా కార్యదర్శి మావులూరి విశ్వనాథ్**



**చిన్నమండెం నవంబర్ 05 ప్రజాజ్యోతి** డిసెంబర్ 6 7 కడపలో జరిగే సిపిఐ ఎం ఎల్ లిబరేషన్ పార్టీ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ మండల పరిధిలోని రామాపురం లో స్థానిక పార్టీ సభ్యులు రాఘవ ఆధ్వర్యంలో కరపత్రాలు పంపిణీ ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ లిబరేషన్ అన్నమయ్య జిల్లా కార్యదర్శి మావులూరి విశ్వనాథ్ స్థానికులు పాల్గొన్నారు.

## మండల స్థాయి స్టాక్ గోడౌన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్



**కలకడ, నవంబర్ 05 ప్రజాజ్యోతి** బుధవారం ఉదయం కలకడ లోని మండల స్థాయి స్టాకు గోడౌన్ ను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్, స్టాక్ గోడౌన్ కు సంబంధించిన రిజిస్టర్ లను పరిశీలించారు. అనంతరం గోడౌన్ లోని నిత్యావసర వస్తువుల నాణ్యతను పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ తనిఖీ లో మండల తాసిల్దార్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధి కొరకు గ్రామసభ

**– పలు పనుల గురించి తీర్మానాలు**

**– టిడిపి మండల తెలుగు యువత అధ్యక్షులు కండాపు శ్రీనివాసరావు**



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:** పొందూరు మండలం రాపాక గ్రామ సచివాలయం ఆవరణలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర భాస్కర రావు,టిడిపి మండల తెలుగు యువత అధ్యక్షులు కండాపు శ్రీనివాస రావు బుధవారం నాడు గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా చెరువులు , కాలువలు ,తదితర పనులను గుర్తించి తీర్మానాలు చేశారు. అనంతరం బలగ శంకర భాస్కర రావు,కండాపు శ్రీనివాస రావు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కొరకు గ్రామసభ లు నిర్వహించడం జరుగుతుందన్నారు. వివిధ పనులను గుర్తించి పనులను చేపట్టడం ద్వారా గ్రామాల అభివృద్ధి సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు , కార్యకర్తలు, వార్డు మెంబర్లు , ఎన్.ఆర్. జి.ఈ.ఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఈ నెల 7న విద్యుత్ సరఫరాకు అంతరాయం

**– వినియోగదారులు గమనించి సహకరించాలి**

**– మండల విద్యుత్ శాఖ ఏ.ఈ సుధీర్**



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :**లైన్ కు అడ్డుగా ఉన్న చెట్టు కొమ్మలు తొలగిచుటకు ,ఇతర మరమత్తులు కారణంగా పొందూరు మండలం లోలుగు సబ్ స్టేషన్ ,తాడివలస సబ్ స్టేషన్ పరిదిలో ఈ నెల 7 వ తేదీన విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని మండల విద్యుత్ శాఖ ఏ.ఈ సుధీర్ తెలిపారు. ఈ మేరకు లోలుగు ఇండస్ట్రియల్ ఫీడర్ గల లోలుగు , హెడ్క్వార్టర్స్ సంబంధించి ఇండస్ట్రియల్స్ కు , నందివాడ ఫీడర్ లో గల బురిడీ కంచరాం, నందివాడ, నరసాపురం అగ్రహారం, భగవాన్ దాస్ పేట, కేశవదాసు పురం ,గోరింట ఫీడర్ గల గోరింట, లైదాం, తుంగపేట, లొద్దలపేట, యాగాటిపేట, లుట్టపేట,తదితర గ్రామాలకు శుక్రవారం నాడు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని పేర్కొన్నారు.ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నము 2 గంటల వరకూ విద్యుత్ సరఫరా నిలిపి వేయబడునని,ప్రజలు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

# అనగనగా ఒక రాజు కోసం సింగర్‌గా.. నవీన్ పొలిశెట్టి

మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి సినిమా తర్వాత జాతి రత్నాలు ఫేం నవీన్ పొలిశెట్టి నటిస్తోన్న చిత్రం అనగనగా ఒక రాజు ఈ మూవీ నుంచి ఇప్పటికే లాంచ్ చేసిన ప్రీ వెడ్డింగ్ వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. ఈ సినిమాను 2026 జనవరి 14న సంక్రాంతి కానుకగా విడుదల చేయనున్నారు. మ్యాడ్ ఫేం కళ్యాణ్ శంకర్ ఈ చిత్రాన్ని డైరెక్ట్ చేయాల్సి ఉండగా.. మారి చేతుల్లోకి వెళ్లింది. కాగా ఈ సినిమా కోసం నవీన్ పొలిశెట్టి సింగర్‌గా మారిపోయాడన్న వార్త మూవీ లవర్స్‌లో క్యూరియాసిటీ పెంచేస్తుంది. తాజా సమాచారం ప్రకారం నవీన్ పొలిశెట్టి పాడిన ఈ పాట నవంబర్ మూడో వారంలో లాంచ్ కానుంది. ఇప్పటిదాకా విడుదల చేసిన ప్రమోషనల్ కంటెంట్ కామిక్ టచ్‌తో సాగుతూ సినిమాపై అంచనాలు పెంచేస్తుంది. ఇప్పటికే లాంచ్ చేసిన పోస్టర్‌లో నవీన్ పొలిశెట్టి లుంగీ, బనియన్ వేసుకుని, మెడలో రుమాలు వేసుకొని రాయల్ ఎన్‌ఫీల్డ్ బైకుపై వెళ్తూ క్యూరియాసిటీ పెంచుతున్నాడు. సితార ఎంటర్‌టైన్ మెంట్స్ నిర్మిస్తున్న ఈ మూవీలో ఈ చిత్రంలో మీనాక్షిచౌదరి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో వస్తోన్న ఈ చిత్రాన్ని ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ కో ప్రొడ్యూస్ చేస్తుంది. ఈ చిత్రానికి మిక్కీ జే మేయర్ మ్యూజిక్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నాడు.



**ప్రీ వెడ్డింగ్ వీడియో..**

రాజుగారి పెళ్లి విందులో చమ్మక్ చంద్ర అరేయ్ ఇది రాజుగారి పెళ్లి.. గెస్టులందరికీ గోల్డ్ ప్లేట్స్ మాత్రమే పెట్టండి.. అంటూ చెప్పే డైలాగ్స్‌తో మొదలైంది ప్రీ వెడ్డింగ్ వీడియో. అతిథుల్లో ఓ వ్యక్తి ఏంటండి వీళ్లు ప్లేటు గోల్డ్.. స్వీటు గోల్డ్ అంటున్నారు.. ఇదేమైనా మలబార్ గోల్డ్ వాళ్ల పెళ్లా అని అడుగుతుంటే.. మరో వ్యక్తి ఏవండి ఇది మా రాజుగారి పెళ్లండి అని అంటున్నారు. నవీన్ పొలిశెట్టి ముఖేశ్ అంబానీ కుమారుడు అనంత్ అంబానీ వెడ్డింగ్ క్యాసెట్ చూస్తూ.. ముఖేశ్ అంబానీకి ఫోన్ చేసి.. ముఖేశ్ మామయ్యా ఈవెంట్‌కు వచ్చిన సెలబ్రిటీల ఫోన్ నంబర్లు పెట్టు చెబుతా.. ఈ ఇయర్ అంతా అంబానీ పెళ్లి.. వచ్చే ఏడాదంతా రాజుగారి పెళ్లి అంటున్నాడు. జాతి రత్నాలు హీరో స్టైల్ ఆఫ్ హ్యూమర్ టచ్‌తో సాగుతున్న వీడియో సినిమాపై హైప్ క్రియేట్ చేస్తోంది.




## సుధీర్ బాబు 'జటాధర' నుంచి కొత్త ట్రైలర్

నటుడు సుధీర్ బాబు ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'జటాధర' ఈ సినిమాకు వెంకట్ కళ్యాణ్ %ఆ% అభిషేక్ జైస్వాల్ సంయుక్తంగా దర్శకత్వం వహిస్తుండగా.. వెంకట్ కళ్యాణ్ కథనందిస్తున్నాడు. తెలుగు, హిందీ బైలింగ్యువల్ ప్రాజెక్ట్‌గా ఈ సినిమా రాబోతుంది. ఈ సినిమాలో బాలీవుడ్ బ్యూటీ సోనాక్షి సిన్హా కీలక పాత్రలో నటించబోతుంది. నవంబర్ 07న ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఈ చిత్రం విడుదలకు సంబంధించిన అన్ని పనులను పూర్తి చేసుకుంటుంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి టీజర్‌తో పాటు ట్రైలర్‌లను విడుదల చేసిన చిత్రయూనిట్ తాజాగా కొత్తగా రిలీజ్ ట్రైలర్‌ను వదిలింది. మైథాలాజికల్, సూపర్ న్యాచురల్ థ్రిల్లర్‌గా రాబోతున్న ఈ ట్రైలర్ ప్రస్తుతం ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. రైన్ అంజలి, శిల్పా శిరోద్కర్ కీలక పాత్రల్లో నటిస్తుండగా.. జీ స్టూడియో సమర్పణలో ఉమేశ్ కె.ఆర్.భన్సాల్, ప్రేరణ అరోరా సంయుక్తంగా నిర్మిస్తున్నారు.




## మోహన్‌లాల్ కుమారుడి థ్రిల్లర్ సినిమా

మలయాళ స్టార్ మోహన్ లాల్ కుమారుడు ప్రణవ్ మోహన్‌లాల్ హీరోగా నటిస్తున్న చిత్రం డియస్ ఈరే.. ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ స్రవంతి మూవీస్ ఈ చిత్రాన్ని నవంబర్ 7న తెలుగులో విడుదల చేస్తుంది. ఈ క్రమంలోనే తాజాగా ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. నిజజీవిత సంఘటనల ఆధారంగా ఈ మూవీని తెరకెక్కిస్తున్నట్లు మేకర్స్ తెలిపారు. మోహన్ లాల్ తనయుడు ప్రణవ్ మోహన్ లాల్ మూవీ కావడంతో తెలుగు ఆడియన్స్ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. భూత కాలం', మమ్ముట్టి 'భ్రమ యుగం' చిత్రాలకు దర్శకత్వం వహించిన రాహుల్ సదాశివన్ ఈ మూవీకి దర్శకత్వం వహించారు.

# ఆ విషయంలో టాలీవుడ్‌ను చూసి నేర్చుకోండి



బాలీవుడ్ భామ సోనాక్షి సిన్హా టాలీవుడ్ ఎంట్రీ ఇస్తోంది. సుధీర్ బాబు హీరోగా వస్తోన్న జటాధర మూవీతో తెలుగు ఇండస్ట్రీలో అడుగుపెడుతోంది. ఇప్పటికే ట్రైలర్ రిలీజ్ కాగా.. సోనాక్షి రోల్ అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటోంది. ఈ మూవీ నవంబర్ 7న రిలీజవుతోంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్లతో బిజీగా ఉన్న బాలీవుడ్ నటి సౌత్ ఇండస్ట్రీపై ఆసక్తికర కామెంట్స్ చేసింది. తెలుగు పరిశ్రమలో పనిచేసిన తన అనుభవాన్ని పంచుకుంది. దక్షిణాది సినీ ఇండస్ట్రీని చూసి బాలీవుడ్ కొన్ని విషయాలు నేర్చుకోవాలని సోనాక్షి సిన్హా అభిప్రాయం వ్యక్తం చేసింది. దక్షిణాది సినీ పరిశ్రమలో సమయపాలన పాటిస్తారని తెలిపింది. తొమ్మిది గంటలకు షూటింగ్‌కు వస్తే సాయంత్రం ఆరు వరకే ఉంటుందని.. ఈ విషయంలో వారిని అభినందించాల్సిందేనని అన్నారు. వారిని చూసి బాలీవుడ్ మేకర్స్ నేర్చుకోవాలని హితవు పలికింది. బాలీవుడ్‌లో అర్ధరాత్రి వరకు షూటింగ్స్ జరుగుతుంటాయని విమర్శించింది. సౌత్‌లా చేయాలంటే క్రమశిక్షణ అవసరమని సోనాక్షి వెల్లడించింది. తెలుగు చిత్ర పరిశ్రమను చూసైనా బాలీవుడ్ మారాలని సలహా ఇచ్చింది. తన మొదటి తెలుగు ప్రాజెక్ట్ గురించి మాట్లాడుతూ..' స్క్రిప్ట్ నాకు బాగా నచ్చింది. ప్రాంతీయ భాషల్లో సినిమాలు చేసేందుకు ఉత్సాహంగా ఉన్నా. గతంలో నేను (లింగా) ఒక తమిళ సినిమా చేశా. ఇప్పుడు తెలుగు ఇండస్ట్రీలో చేశా. ఎల్లప్పుడూ ఇలాంటి చిత్రాలు చేసేందుకు సిద్ధంగా ఉన్నా. కానీ అంతకు ముందు నా షెడ్యూల్ కుదరక సినిమాలు ఒప్పుకోలేదు' అని చెప్పింది ఆ తర్వాత వర్క్ లైఫ్ ప్రస్తావిస్తూ..' హిందీ, తెలుగు సినిమా పని సంస్కృతిని పోల్చి చూస్తే.. దక్షిణాది పరిశ్రమలో సమయపాలన గ్రేట్. అక్కడ పని, లైఫ్ బ్యాలెన్స్ చాలా బాగుంది. ఈ విషయాన్ని వారి నుంచి మనం కచ్చితంగా నేర్చుకోవాల్సిందే. సెట్‌లోని క్రమశిక్షణ తనకు ప్రత్యేకంగా అనిపించింది. ఉదయం తొమ్మిది గంటలకు షూటింగ్‌కు వెళ్తే.. ఆరు గంటల తర్వాత అస్సలు షూట్ చేయరు. అది నిజంగా చాలా గ్రేట్. ఇక్కడ తెలుగు సినీ పరిశ్రమలో క్రమశిక్షణను అంగీకరించాల్సిన విషయం' అని తెలిపింది. కాగా.. జటాధర మూవీలో ధన పిశాచి పాత్రలో సోనాక్షి సిన్హా కనిపించనుంది.



# వైరలవుతున్న జూనియర్ ఎన్టీఆర్ కొత్త లుక్

దేవర, వార్ 2 సినిమాలతో సూపర్ హిట్లు అందుకున్నాడు అగ్ర కథానాయకుడు జూనియర్ ఎన్టీఆర్ అయితే తారక్ తన సినిమా సినిమాకి లుక్‌ని మారుస్తూ వస్తున్న విషయం తెలిసిందే. అభిమానుల అభిరుచులకు అనుగుణంగా ప్రతి సినిమాకి మేకోవర్ మార్చుకుంటూ టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తున్నాడు. ఇప్పటికే వార్ 2 కోసం ప్రత్యేక లుక్‌లో కనిపించిన ఉన్న తారక్.. దర్శకుడు ప్రశాంత్ నీల్‌తో రాబోతున్న డ్రాగన్ ప్రాజెక్ట్ కోసం కొత్త లుక్ ట్రై చేస్తున్నాడు. ఈ సినిమాలో తారక్ ఎవరు ఊహించని లుక్‌లో కనిపించ బోతున్నట్లు తెలుస్తుంది. తాజాగా ఎన్టీఆర్ స్టైలిష్ క్రాఫ్, గడ్డం, గాగుల్స్ తో బ్లూ జీన్స్ ట్రౌజర్ వేసుకుని ఎయిర్‌పోర్ట్ నుంచి వెళుతుండగా కెమెరాకు ఫోజులిచ్చాడు తారక్. కాగా ఇందుకు సంబంధించిన లుక్ ప్రస్తుతం వైరల్‌గా మారింది. ప్రశాంత్ నీల్ డ్రాగన్ ప్రాజెక్ట్ కోసమే తారక్ ఇంత కష్టపడుతున్నాడని అభిమానులు కామెంట్లు పెడుతున్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com